306547



PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA- Regd. No. H/HD 221 - Licenced to post Without prepayment - హైదరాబాదు - సోమవారం - 24-9-1984 - సంపుటం 71 - సంచిక 173 - పుటలు: 8 - వెల: 70 పైసలు ★ HYDERABAD EDITION


వరిమార్పిడి యంత్రం
నవీన పద్ధతులతో రూపొందించిన స్వాతి ట్రైనింగ్ 8 మంది కూలీల సహాయంతో గంటకు 8 నుండి 10 ఎకరాల నాట్యము నాటవచ్చును. గడ్డి చిక్కుండి, నాట్యము తక్కువగా వచ్చును. 5 HP మోటార్ పెట్రోల్ లేదా ఇంజన్ పెట్రోల్ నడుపవచ్చును.
తయారు చేయువారు: కర్షక్ ఇండస్ట్రీస్
త్రినాథ్ - లాల్ దర్వాజ, హైదరాబాద్-500253
ఫోన్: 51680 & 56038

★ సింధునాగరకతకు మునుపు వర్ధిల్లిన

జనవాస నిదిలాలు

హర్యానాలోని హిస్సార్ జిల్లా బనవాలి వద్ద సింధులోయ నాగరకతకు ముందటి వర్ధిల్లిన సంస్కృతి పైకి వాన్ని బాటి జనవాస ప్రాంతం ఉటంది. త్రవ్వకాలలో బయటపడిం దని ఇక్కడ డిపార్టుమెంటు కమిషనరుగా ఎస్. సేరి శ్రీ ఎల్. ఎం. పెహాలా తెలిపారు. అప్రాంతంలో కనిపిన ఒక వట్టంగం కనుగొనబడింది దీనిపట్టా బలిమరుబుల కోటగోడ ఎర్రాపై వున్నది పురేవాదికు 16 మీ వాయువ్యంగా త్రవ్వకాలు జరిగాయి హర్యానా పురావస్తు శాఖ వీటిని 1974లో ప్రారంభించి ఆ ఏడవ పురావస్తు సర్వేశాఖకు పప్పు లందించి

ఒక చ. కి.మీ. నాలుగొవంతు భూభాగాన్ని ఈ ప్రాచీన నిర్మాణం ఆక్రమించి వున్నదని అధికారులు తెలియ జేశారు. ఇది ఒక ఎత్తయిన మిట్టపై వున్నది క్రమంగా 10 దశాబ్దాల కాలంలో 10 మీ ఎత్తుకు పెరిగింది దీనికి కారణం క్రొత్త జనావాస ప్రాంతాలు ప్రాచీన కట్టడాల అవ శేషాలపై నిర్మాణం అవడమే 3,500 సం లుగా వేల కోతకు గురవుతూ వచ్చింది. ఫలితంగా ఉపరి తలం మీటలు బారినట్లు కనుపించింది అ తగళ్ళలో మృణ్మయ పాత్రల శిథిలాలు, ఇటుక ముక్కలు మట్టితో చేసిన వస్తువులు కూడుకుపోయాయి

వీటిని ప్రాంత కళాకారులు త్రవ్వకా అనటి ముద్రలు చూడగా కనుపించింది వారి మతవిశ్వాసాలు, జాడ్యం తెలియజేస్తున్నట్లు అర్థమయాయి ఒక రకమైన పాత్రపై పురుషరూపం ఎద్దు బంగారాయి పంచుగోడ్డు మరి కొన్నిటిపై జంతువు బొమ్మలున్నాయి

బోళ్ళు వాడిన కాలం వారికి బాగా తెలుసునట్లు, కంచుపాత్రల శకలాలు చెవుతున్నాయి బంగారునగలు చూడగా వాటి నమూనాలంటి వంటివన్నీ కనుపడుతున్నవని అని కాశీనాథ్ తెలిపాడు

మూలాలు, దేవుడు తదితర అలంకరణ వస్తువులు ఎన్నో కనుగొన బడ్డాయి. కుండలు, వీటిలో అన్నీ ఒక పద్ధతి ప్రకారం నిర్మాణమైనవున్నాయి

★ ఉర్దూ సెకన్లకు

తెలుగు పండితులు

కర్నూలు జిల్లా ఆలూరు తాలూకా హంతి బెళగల్లు హోళగుంద గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ సెకన్లకు తెలుగు పండితులను ఆతు వెలల క్రితం ఆలూరు సమితి వారు నియమించారు. ఉర్దూ భాష నపేమిరావాని తెలుగువండితులను కలయ మించడం అత్యంత ఆశ్చర్యకరంగా తోస్తుంది.

ఉర్దూ నేర్చుకొనే విద్యార్థులు దిక్కు తోచని స్థితిలో నడ్డారు. అసలు ఉర్దూ తెలియని టీచర్లు తికమక పడుతున్నారు. విద్యార్థులు ఏదిలేదా అడగా లారట కూడా వారేం తెలియనంటూ టీచర్లు సమాధానం చెబుతున్నారు ప్రమత్తం ఉదటున్న ఉపాధ్యాయులు ఉర్దూభాషపేర్పిన వారి దగ్గర వెళ్ళి ఉర్దూ భాషను తెలుగులో ప్రాసుకొని ఉర్దూ చెబుతున్నట్టుగా చెబుతున్నారు. రెండు పాఠశాలలో ఇదివరలో గల ఉర్దూ టీచర్లు ఇదిలో కావడం చేత తెలుగు ఉపాధ్యాయులను తాత్కాలికంగా నియమించి నట అలూరు పమితికి ఉద్యోగ స్థిరణాధికారి శ్రీ రెడ్డి తెలిపాడు

ఉర్దూ రాని ఉపాధ్యాయుల వల పొర కాలు వచ్చే విద్యార్థుల సంఖ్య సగానికి పడిపోయింది. హోళగుందలో గల ఉర్దూ పాఠశాల విద్యార్థుల సంఖ్య 60 మంది 40 కి తగ్గింది. అలాగే హంతి బెళగల్లులో ప్రాథమిక పాఠశాల ఉర్దూ సెకన్లలో విద్యార్థుల సంఖ్య 50 మంది 30 కి తగ్గిపోయింది. (కం)

పాకిస్తాన్‌కు ఆఫ్ఘన్ సైనికాధికారుల పలాయనం

ఇస్లామాబాదు, సెప్టెంబరు 23:

ఆఫ్‌గన్ విమానదళం రహస్యంగా ఉమా సంలో పది మంది సైనికాధికారులు పాకిస్తాన్‌కు విన్న పారిపోయి వచ్చారు. తమకు రాజకీయాశ్రయం కల్పించ వల వందిగా పాకిస్తాన్‌ను కోరారు.

పైలట్ లెఫ్‌టెనెంట్ కల్నల్ పకీర్ మహమ్మద్ సిద్దికి. కో-పైలట్ నసీర్ అహ్మద్. నైర్ లెస్ ఆపరేటరు అతికుల్లా ఖాన్ వీరిలో వున్నారు.

రివైజింగ్ వయసుపై నేడే మంత్రివర్గం సమీక్ష

హైదరాబాద్ సెప్టెంబరు 23:

నెలరోజులపాటు అధికారంలో వున్న రావు మంత్రివర్గం తీసుకున్న విధాన నిర్ణయాలు కొన్ని సోమవారం మధ్యాహ్నం జరిగే మంత్రిమండలి సమావేశంలో సమీక్షించబడవచ్చు

భాస్కరరావు హయాంలో తీసుకోబడిన నిర్ణయాలన్నిటిని సమీక్షించగల మని ముఖ్యమంత్రి శ్రీ రామారావు శనివారంనాడు మద్రాసులో ప్రకటించారు

శ్రీ రామారావు ఆదివారం ఇదరం తమ మంత్రిమండలి సహచరులతో యిష్టాగోష్ఠి సంప్రదింపులు జరిపారు.

ఆ తరువాత పాయంత్రం ప్రతిపక్షాలలోని మిత్రపక్షం నేతా నాయకులతో ఆయన సమావేశమైనారు, వీరిలో శ్రీ వెంకయ్యనాయుడు (సి. జె. పి.) శ్రీ ఎన్. రామారెడ్డి (సి. పి. ఎం) శ్రీ జైపాల్ రెడ్డి (జనతా) వున్నారు.

ఇలాంటి సమీక్ష జరిగేముందు కాంగ్రెసేతర మిత్రపక్షాలను సంప్రదించాలని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీ గిరిప్రసాద్ డిమాండ్ చేశారు, రిటైర్మెంటు వయసు 58 గానూ, రిక్రూట్‌మెంటు వయసు 34 గానూ కొనసాగాలని ఆయన కోరారు

ఎన్.టి.ఆర్. ప్రభుత్వం 55కు తగ్గించిన రిటైర్మెంటు వయఃపరిమితిని భాస్కరరావు ప్రభుత్వం 58 కి పెంచింది. అదిలో 55గా వున్న యీ వయఃపరిమితి చెన్నారెడ్డి హయాంలో 58కి పెంచబడింది.

9వ తేదీ సంఘటనలపై న్యాయవిచారణ: ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక విశ్రాంతివిది)

హైదరాబాదు, సెప్టెంబరు 23

హైదరాబాదు నగరంలో కర్ఫ్యూ అమలులో గల ప్రాంతాలలోని పేద వర్గాలకు చెందిన 1 లక్ష 20 వేల కుటుంబాలకు 620 కన్నుల బియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం పప్పు చేస్తోంది

ఆకుపచ్చ కార్డులు గల 1 లక్ష 20 వేల కుటుంబాల వారికి ఒక్కొక్క కుటుంబానికి 6 కిలోల వంతున బియ్యాన్ని పంపిణీ చేసే పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఆదివారం ప్రారంభోత్సవం చేశారు

సుమారు 12 వేల రూపాయల విలువగల 620 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఆకు పచ్చ కార్డులు గల వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుంది,

దిల్కుషా, హుస్సేని ఆలం, పురానాపూల్ ప్రాంతాల వద్ద ఈ బియ్యం పంపిణీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ మూడు ప్రదేశాలలో పేదలకు జనం బియ్యం కోసం సుదీర్ఘమైన క్యూలలో నిలబడ్డారు, ముఖ్యమంత్రి ఆ బిర్యాలోని తన నివాసం నుండి బేగంబజారు, తుర్‌గట్టి, దిల్కుషా, పురానాపూల్ ప్రాంతాలలో పర్యటించారు.

ముఖ్యమంత్రి పర్యటించిన ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపుల వేలకొద్దీ జనం నిలబడి ఆయనకు స్వాగతం చెప్పారు. అనేకచోట్ల ప్రజలు "ఎన్. టి. ఆర్. జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు. కొన్నిచోట్ల ముఖ్యమంత్రిపై పుష్పవర్షం కురిపించారు.

కొన్ని శక్తులు నగరంలో కావాలనే మత కలహాలను సృష్టిస్తున్నాయనీ, అటువంటి శక్తులపై ఎటువంటి దయాదాక్షిణ్యాలు లేకుండా కఠినంగా వ్యవహరించవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఈ కలహాలకు దారితీసిన విషమైన పరిస్థితులను శీఘ్రంగా జరుగుతుందని ఆయన చెప్పారు. మత సంబంధమైన నేరాలకు చెందిన బిల్లు రాష్ట్రపతి ఆమోదం ముద్రకోసం ఢిల్లీలో ఉన్నదని ఒక ప్రశ్నకు ఆయన బదులు చెప్పారు.

మత సంబంధమైన నేరాలను విచారించేందుకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలనే అంశాన్ని గూర్చి

| 6వ పేజీ చూడుడు |

పెత్తనానికి మరో నాయుడు ప్రయత్నం: నాదెండ్ల వర్గం ఎమ్మెల్యేల విమర్శ

(ఆంధ్రపత్రిక విశ్రాంతివిది)

హైదరాబాద్, సెప్టెంబరు 23:

విధానాలు రూపకల్పనలో కాంగ్రెసేతర ప్రతిపక్షాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపేందుకు అసెంబ్లీలో కూడిన సలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలని టి. డి. పి నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు కోరడం పెనకసీటులో కూర్చుని రాష్ట్ర వ్యవహారాలను రహస్యంగా నడిపించేందుకు ఉద్దేశించిందేనని తెలుగుదేశం (నాదెండ్ల పార్టీకి) చెందిన ఐదుమంది శాసన సభ్యులు నేడు విమర్శించారు

శ్రీ చంద్రబాబు నాయుడు తెర వెనుక పరిపాలనలో పాలనాయంత్రాంగం అనేక చేదు అనుభవాలను ఎదుర్కొన్నదని, ఇప్పుడు ఇంకోనాయుడు కూడా రాజ్యాంగేతర అధికారంతో వ్యవహరించవలసిన అవసరం యంత్రాంగానికి ఎంతమాత్రం లేదని వారొక ప్రకటనలో పేర్కొన్నారు.

నుదీర్ఘ చర్చల తర్వాత శ్రీ రామారావుమంత్రివర్గంలో టి.డి.పి. చేరకూడదని కేంద్ర, రాష్ట్రనాయకత్వం నిర్ణయం తీసుకొన్నతర్వాత ఇటువంటి నూతన చేయడం హాస్యాస్పదమని శ్రీయుతులు ఎస్. రామమోహనరెడ్డి. వి. మోహనరెడ్డి. జి. మోహన్ రెడ్డి ప్రకాశ్ జైన్. డాక్టర్ శ్రీనివాసులు ఎల్లం గోయిలు. బి. గోపాల్. కే. దసప్పా. ఎం. కేశవరెడ్డి, కె.కె.పి.ఎస్ రాజు విమర్శించారు.

రాష్ట్ర వ్యవహారాలను ఏదో ఒకరంగా నడిపించాలనే తలంపుతో ఒకరు తర్వాత శ్రీ నాయుడు ఇటువంటి నూతన చేసి ఉంటారని వారు వ్యాఖ్యానించారు.

ఒకవేళ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేస్తే ఎన్నికలకు ముందు ప్రజలకు ప్రకటించిన తెలుగుదేశం ఎన్నికల ప్రణాళికను అమలుచేస్తూ, లేక భవిష్యత్ పథకంలో శ్రీ వెంకయ్యనాయుడు ఎంపిక చేసిన పేరే మేనిఫెస్టోను అమలు చేస్తూ అనే సందేహాన్ని వారు వ్యక్తం చేశారు.

టి. జి. పి. తో శ్రీ ఎన్. టి. రామారావు కుమ్మక్కయ్యారనే తమ ఆరోపణను ఈ సూచన రుజువు చేస్తున్నదని. జాతీయస్థాయి నాయకత్వానికి ఎగరకాలనే ఆశతో టి. జి. పి. తో చేతులు కలిపి, తెలుగుదేశం కాంగ్రెసులకు కట్టుబడిన శాసన సభ్యులను పార్టి మంది, ప్రజా ప్రతినిధులను తప్పించడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పడానికి ఇది విదర్శనమని వారు అన్నారు.

సుబ్రహ్మణ్యంపై విమర్శ

కేంద్ర మాజీ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం శ్రీ నాదెండ్ల భాస్కరరావుపై వ్యాఖ్యలు చేయడం అన్యాయమని తెలుగుదేశం (నాదెండ్ల) పార్టికి చెందిన ఆరుగురు శాసన సభ్యులు పేర్కొన్నారు.

సీనియర్ పార్లమెంటేరియన్ అయిన శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీ భాస్కరరావుపై మాత్రం పమర్శలు చేస్తే, విదేశ పోయిన తర్వాత శ్రీ ఎన్. టి. రామారావుపై ఎం. ఎల్. ఎ. లను కర్ణాటకలో నిర్బంధించిన విషయంపై మాట్లాడకపోవడం ఆశ్చర్యకరమని శ్రీయుతులు భాసనచొదర్. వి. మోహన్‌రెడ్డి ఎస్. ప్రకాశ్ జైన్, ఆర్. లక్ష్మారెడ్డి, కె. కె. పి. ఎస్. రాజు, ఎం కేశవరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు

శ్రీ ఎన్. టి. రామారావు సమక్షంలోనే పేదికలపై శ్రీ వెంకయ్యనాయుడు తదితరులు శ్రీ నాదెండ్ల భాస్కరరావును బలపడుస్తున్న శాసన సభ్యుల భార్యలు, తల్లులు, పిల్లలపై లేనిపోని కుటిల విమర్శలు చేయడం, వారి ఆస్తుల దహనానికి వారిపై దాడులకు ప్రజలను రెచ్చగొట్టడం వంటి పరిపాటనలను అందరు గమనించవలసిన విషయమని వారు పేర్కొన్నారు.

పదివిలో లేనప్పుడు సరే. పదవిలోకి వచ్చిన తర్వాత 20 వ తేదీన విశ్వాస తీర్మానం గెలుపొందేవరకు శ్రీ రామారావు ఎం. ఎల్. ఏలను రామకృష్ణ స్టూడియోకు పంపి వారి కుటుంబాలను బెదిరించారని వంటివారి దృష్టిలో ప్రజాస్వామ్యం పేరిట శ్రీ ఎన్ టి ఆర్. చేసే అన్ని పనులను పవిత్రత ఉంటుందేమోనని వారు అన్నారు.

విశ్వాస తీర్మానం సభలో ప్రవేశపెట్టి నప్పుడు చర్చలేకుండా దానిని ఆమోదించడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఎన్నడూ జరగలేదని. మంత్రిపదవులలో కుమ్మక్కయి ఆ పని చేసిన పనత శ్రీ రామారావు మంత్రివర్గానికి దక్కుతుందని వారు విమర్శించారు.

జాతీయ ప్రతిపక్ష నాయకులని పిలవబడుతున్న కొందరు నాయకుల స్వభావం గురించి మాజీ ముఖ్యమంత్రి డా. పట్టి చెన్నారెడ్డి విన్న చక్కగా విడమరిచి చెప్పినందుకు వారు అభినందించారు.

జాతీయ ప్రతిపక్షాలతో చేతులు కలపాలని యత్నించి శ్రీ రామారావు తెలుగుదేశం పార్టీని ఇప్పటికే వాళ్ళకు చేళారని, మరింత లోతుకు వెళ్ళి వారితో ఇంకా సంబంధాలను నెలకొల్పుకోకముందే భారతరాజకీయాలు, అందులోని మంచిచెడ్డల గురించి సమగ్రంగా తెలిసిన శ్రీ చెన్నారెడ్డి వంటి సీనియర్ నాయకుల సలహా మన్నించాలని శ్రీ రామారావుకు ఇప్పుడైనా తగిన సంయమం అవ్వడం అన్ని విధాల శ్రేయస్కరమని వారు అన్నారు.

వేంకటేశునికి యజ్ఞోపవీతం

మాంగల్యాల బహూకరణ

తిరుపతి, సెప్టెంబర్ 23:

వజ్రాల వైఢూర్యాలు పొదిగిన రెండు బంగారు మంగళ సూత్రాలను, ఒక బంగారు యజ్ఞోపవీతాన్ని ఒక భక్తుడు శ్రీ వేంకటేశ్వర స్వామికి సమర్పించుకున్నాడు. వీటి విలువ రు. 80 వేలు మంగళ సూత్రాలను శ్రీదేవి. భూదేవి ఉత్సవ మూర్తులకు. యజ్ఞోపవీతాన్ని స్వామి వారికి వినియోగించగలమని ఆలయ అధికారి ఒకరు వెల్లడించారు.

రాష్ట్రపతి, ప్రధాని స్థాయివులు, పత్రాలు ఫోర్జరీ చేసిన ప్రబుద్ధుడు

ఖండ్వా, సెప్టెంబరు 23:

రాష్ట్రపతి, ప్రధాని మంత్రికి చెందిన స్టాంపులను, పత్రాలను ఫోర్జరీ చేసి దేశ ఆర్థికవ్యవస్థపై ప్రాణిక నూలు మిల్లు సెక్యూరిటీ అసిస్టెంటు కాన్స్టేబుల్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

ఇతర వద్ద ప్రధాన మంత్రి పేరిటగల దాదాపు 50 స్టాంపులు సర్టిఫికేటు, ఒక "మహావీర్ చక్ర" స్వాధీనం చేసుకోబడ్డాయని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ చతుర్వేది వెల్లడించారు.

మహావీర్ చక్ర గ్రహీతనని చెప్పుకుంటున్న కాప్టెన్ హోషియార్ సింగ్ అనలు పేరు అదికాదనీ అసలతడెవ్వరూ పైన్యంలో పని చేయలేదని తెలుస్తున్నది. విచారణ కొనసాగుతున్నది.

బాంబు ప్రేలుడు: నలుగురికి గాయాలు

వరంగల్, సెప్టెంబర్ 23:

వరంగల్ జిల్లాలోని చెన్నారావు పేట లోని ఒక గృహంలో ఒక పేలుడు సంభవించి నలుగురు వ్యక్తులు గాయపడ్డారు.

ఈ నలుగురూ శ్రీ కొంపల్లి సీతారామయ్య నాయకత్వానగల పీపుల్స్‌వార్ గ్రూప్‌కు చెందినవారు.

పోలీసుల కథనం ప్రకారం ఈ గ్రూపుకు చెందిన 8 మంది శనివారం నాడు ఒక యింటో లేరి తమధ్య వాదులు పంపిణీ చేసుకొంటుండగా ఒక బాంబు ప్రేలింది.

ప్రేలుడులో గాయపడిన నలుగురిలో యిద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది. వారిద్దరినీ సానిక హాస్పిటల్లో చేర్చారు.

బస్సు బోల్తా: 34 మంది మృతి

లక్నో, సెప్టెంబరు 23.

అక్రికోట్ నుంచి వస్తున్న ఒక బస్సు గార్వాల్ జిల్లా మల్‌కేజ గ్రామంవద్ద ఒక కల్వర్టుకు గుద్దుకొని పక్కగోతిలో పడగా 34 మంది మరణించారు. వీరిలో 12 మంది మహిళలు, మరో 11 మంది గాయపడినారు.

బస్సులో 45 మంది వున్నారని, వీరంతా మహారాష్ట్రకు చెందినవారని తెలుస్తున్నది. గాయపడినవారిలో నలుగురి పరిస్థితి విషమంగా వున్నది. సి ఆర్. పి. జవానులు సహాయ కార్యక్రమాలు సాగిస్తున్నారు. జిల్లా అధికారులు ఆ ప్రాంతానికి వెళ్ళారు.

కలైడోస్కోప్

పోలీసును అవ్వాల్సింది- పొరపాటున మాష్టరు అయ్యాడు!

సమన్వయ సంఘంలో బి. జె. పి. వుంటే సి. పి. ఐ. వుండదు: గిరిప్రసాద్ స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 23:

విధానాలగూర్చి చర్చించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెసేతర ప్రతిపక్షాలకు మధ్య ఒక సమన్వయ సంఘం ఏర్పాటు చేయాలన్న నూతన ఆచరణ యోగ్యం కాదని కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎన్. గిరి ప్రసాద్ పేర్కొన్నారు.

ఉదాహరణకు కమ్యూనిస్టు పార్టి. సి. పి. లకు అదర్శాలు, రాజకీయాలు, విధానాలకు సంబంధించి ఉన్న వి భేదాలు యావు మామిడం పొద్దుకాదనీ. అయితే టి. జె. పి. వి ఈ కమిటీలో చేర్చబోతే ఇతర కాంగ్రెసేతర ప్రతిపక్షాలతో పాటు ఈ సంఘంలో చేరేందుకు తమ పార్టీకి అభ్యంతరం లేదని శ్రీ గిరిప్రసాద్ ఆదివారం ఒక పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు.

బస్సు సంఘటనకు మరో పేరుగా ఉండే ఈ సమన్వయ సంఘంలో బి. జె. పి తో పాటు బాగస్వామిగా చేరడానికి సిద్ధాంతపరంగా తమ పార్టీ అంగీకరించదనీ, పైగా ఇటువంటి కమిటీ ఏర్పాటు గూర్చి ఆలోచించడం రాజకీయపరమైన శక్తులను రంజి చేయడానికి చేసే ప్రయత్నం కాబట్టి అయిన ' న్నాడు.

అంటే బి. జె. పి. తో సహా ఇతర పార్టీలతో కలసి కట్టగానైనా లేదా ప్రత్యేక పాత్రధారిగానైనా తెలుగుదేశం పార్టీతో విధాన నిర్ణయాలపై చర్చలు జరపడానికి తమ పార్టికి అభ్యంతరాలు లేవని ఆయన వివరించారు.

కాంగ్రేసేతర ప్రతిపక్షాలన్నీ మూడు నినాదాలు-గవర్నర్ శ్రీ రంజాన్ తొలగింపు, శ్రీ భాస్కరరావు మంత్రివర్గం బర్తరఫ్, శ్రీ ఎన్. టి. రామారావును తిరిగి అహ్వానించడం కోసం పోరాడి అ కోర్కెలను సాధించుకోవడం జరిగిందని కనుక అఖిల పక్ష కార్యాచరణ సమితి రద్దు అయిందని ఆయన తెలిపారు.

శ్రీ భాస్కరిరావు మంత్రివర్గం చేసిన నిర్ణయాలను సమీక్షిస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చేసే సమీక్ష ప్రజల శ్రేయస్సుకు హానికలిగించేదిగా ఉండరాదన్నారు.

ప్రభుత్వోద్యోగుల పదవీవిరమణ వయస్సును 58 నుండి 55 వరకు తగ్గించడాన్ని తమ పార్టీ వ్యతిరేకించిందనీ కనుక, పదవీ విరమణ వయస్సును తగ్గించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రకటించాలని శ్రీ గిరిప్రసాద్ డిమాండ్ చేశారు.

అదేవిధంగా ప్రభుత్వోద్యోగుల నియామక వయస్సును 34వ్వగా కొనసాగించాలని ఆయన కోరారు అలాగే హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు పెంచిన ఫీజుల ఖర్చులను గూడా అలాగే కొనసాగించాలని శ్రీ గిరిప్రసాద్ కోరారు.

ఇతర విషయాలను మంత్రివర్గంలో సమీక్షించి నిర్ణయాలు తీసుకొనేముందు కాంగ్రెసేతర ప్రతిపక్షాలతో చర్చించ వలసిందిగా ఆయన ప్రభుత్వానికి సూచించారు.

పాతబస్తీలో తిరిగి కత్తిపోట్లు: ఒకని మృతి, 7 గురికి గాయాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 22:

పాతబస్తీలో ఆదివారం మళ్లీ కత్తిపోట్లకు గురయిన ఒక వ్యక్తి మరణించగా రాత్రి 9 గంటల ప్రాంతంలో మరో అరుగురు కత్తిపోట్లకు గురి అయ్యారు. వీరిని వెంటనే ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు.

6 గం. ప్రాంతంలో కర్ఫ్యూ తిరిగి విధించడానికి ముందు మంగళ్‌హాట్ ప్రాంతంలో మరో కత్తిపోటు సంఘటన జరిగింది. మిగిలిన 6 కత్తిపోటు సంఘటనలు హుస్సేనీ ఆలం, కామాటిపురాలలో జరిగాయి.

ప్రస్తుత దౌర్జన్యకాండలో మరిణించిన వారి సంఖ్య నేడు 28 కి పెరిగింది

మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ధూల్‌పేట ప్రాంతంలో ఈ ఉదయం 1 గంటల సమయంలో 55 సంవత్సరాల వ్యక్తి కత్తి పోట్లవల్ల చనిపోయినట్లు నగర పోలీసు కమిషనర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు చెప్పారు.

శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత గల్లీ ద్వారా వచ్చి పడ్డిస్తున్న ఒక రిక్షా తొక్కే వ్యక్తి (45) కత్తి పోట్లవల్ల గాయపడ్డాడు. అతన్ని వెంటనే ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు. అతని ప్రాణానికి ప్రమాదం లేదని తెలుస్తోంది

ఈ నెల 11వ తేదీ నుండి దాదాపు కర్ఫ్యూలో ఉన్న పాత బస్తీలో ఈరోజు ఎక్కువసేపు అనగా పగలంతా కర్ఫ్యూను సడలించారు.

ఇదిఇలా ఉండగా ముఖ్యమంత్రి శ్రీఎన్.టి. రామారావు ఈ ఉద్యోగాం పాతబస్తీలో సర్వటించారు

హైదరాబాదులోని 18 పోలీసుస్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 8 నుండి సాయంత్రం 6 గంటలవరకు కర్ఫ్యూను సడలించారు. తిప్పాంతాలతో సాయంత్రం 6 నుండి తిరిగి ఉర్తుగ్రస్తప్రాంతాలకు కర్ఫ్యూ అమలులో ఉంటుందని పోలీసు అధికారి తెలిపారు.

ఈ 18 పోలీసు స్టేషన్లు - చార్మినార్ హుస్సేనీ ఆలం, కామాటిపురా, సంతోష్ నగర్, చత్రినాకా, కాలాపత్థర్, చంద్రాయణగుట్ట, మీర్‌చౌక్, రెయిన్‌బజార్, దబీర్‌పురా, మొఘల్‌పురా, భవానీనగర్, మాదన్నపేట, సైదాబాద్ తప్పాదా బుజ్రా, అసీఫ్‌నగర్, మంగళ్‌హాట్, షాహ్ నాజ్ కాంబ్.

కర్ఫ్యూ పరోగంటకు సడలిస్తామనగా మంగళ్‌హాట్‌లో కత్తిపోటు ఎక్కువగా జరిగింది.

ఒక్క తప్పాతబస్తీ పోలీసు స్టేషన్ పరిధిలోనే ఈ నెల 11వ తేదీ నుండి ఇంత వరకు ఏడి కత్తిపోటు సంఘటనలు జరిగినట్లు తెలిసింది ఆయితే గత 8 రోజులుగా ఈ పాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

హైదరాబాదులోని మరో ఎనిమిది పోలీసు స్టేషన్లు - బహదూర్‌పురా ఇదర్ మాట్, మలక్‌పేట సంతోష్‌నగర్, నాంపల్లి, బేగంబజార్ హబీబ్‌నగర్, అసిఫ్‌నగర్ - పరిధిలో రాత్రి పూట కర్ఫ్యూ (10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు) అమలులో ఉంటోంది.

నగరంలో పంపు విద్రోహ కత్తుల అరెస్టులను పోలీసులు కొనసాగిస్తూనే ఉన్నారు. కాంతి ఒత్తిళ్ల తరతరితతో నగర పోలీసులకు తోడు కేంద్ర రిజర్వ్ పోలీస్, సరిహద్దు భద్రతాదళం కూడా గస్తీ తిరుగుతున్న దు ఈ దళాలకు అవసరమైనప్పుడు సహాయం చేసేందుకు సైన్యం గూడా సంసిద్ధంగా నే ఉంది.

13 మంది పాకిస్తానీ గూఢచారుల అరెస్టు

పూంచ్, సెప్టెంబరు 23:

పూంచ్ జిల్లాలో నూ, మరో రెండు సరిహద్దు జిల్లాలలోనూ పాకిస్తాన్‌పై వికాది కారులు తమ గూఢచారి కార్యకలాపాలను అదికం చేశారని అధికారవర్గాలు వెల్లడించాయి.

ఈ మూడు జిల్లాలలో గత వారం రోజులలో మన భద్రతాదళాలవారు పద మూడు మంది పాకిస్తానీ గూఢచారులను అరెస్టు చేశారు. ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతం నుండి అదిసరేళ దాటి భారత ప్రాంతంలో ఆడుగుపెడుతుండగా వీరిని అరెస్టు చేయడం జరిగింది.

పాకిస్తాన్ గూఢచారి రాలో శాయు సభ్యులమని యీ ఎదుమూడుమందీ తమను ప్రశ్నించిన భారత అధికారులముందు అంగీకరించారు. భారతలో విధ్వంసకర కార్యకలాపాలు నిర్వహించే కమిత్రం ఈ మధ్యలో ఒకేదలే ఏర్పాటుచేయబడిం దని వారు చెప్పారు.

ఆక్రమిత కాశ్మీర్‌లోని దాదాపోజీ పీర్‌లోని అలియాబాద్ ప్రాంతంలో వారికి విధ్వంస కార్యకలాపాలలో శిక్షణ యివ్వబడింది. ఈ పాకిస్తానీగూఢచారులనుండికొన్ని రహస్య పత్రాలను కూడ భారత అధికారులు స్వాధీనపరచుకున్నారు జమ్మూ ప్రాంతంలోని సిక్కు- వీరత్వకారులతో వీరికి సంబంధాలు వున్నట్లు ఈ పత్రాల వల్ల దృఢపడింది.

ఆక్రమిత కాశ్మీర్‌లోని అలియాబాద్ సేనని విడిదిగా ఎన్నిక చెందింది. ఈ ప్రాంతాన్ని యిటీవల పాకిస్తాన్ అధికారులు గెరిల్లా పోరాటంలో ఒక ప్రధాన శిక్షణ కేంద్రంగా వినియోగిస్తున్నారు.

పంజాబ్‌లో ప్రతిష్టంభన తొలగింపుకు రాష్ట్రపతి జైల్‌సింగ్ స్వయంగా జోక్యం

అమృత్‌సర్, సెప్టెంబర్ 23:

స్వర్ణదేవాలయం నుంచి సైన్యం ఉపసంహరించనటోతే అక్టోబర్ 1-వ తేదీన స్వర్ణ దేవాలయానికి మహాయాత్ర జరుపుతామని సిక్కు ప్రధానమతాధ్యక్షులు హెచ్చరించినప్పటికీ ఏర్పడిన సంక్షుణ్ణ పరిస్థితి తొలగింపునకు రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్ స్వయంగా పూనుకున్నారు.

రాష్ట్రపతి పంపిన దూత ఒకడు ఆదివారంనాడు అయిదుగురితో మాట్లాడిన ప్రధాన మతాధ్యక్షులతో, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ నాయకులు కొందరితోనూ చర్చలు జరిపాడు. ఈ దూత తమపేరు వెల్లడించవద్దని పత్రికా విలేకరులను కోరాడు.

జాతీయ భద్రతాచట్టం క్రింద అరెస్టయి గుడుసాసక్ అన్నప్రత్యేషన్న యస్. పి. జి. సి. ఉపాధ్యక్షుడు శ్రీ అజ్నాసింగ్ తోమ. ఇతరులతోను యీ దూత అసు పత్రిలో సుదీర్ఘ చర్చలు జరిపారు.

అంతా సక్రమంగా సాగితే రెండు మూడు రోజుల్లో సమస్యకు పరిష్కారం కుదురుతుందని యీ

ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమీ

కళా భవన్, సైఫాబాద్, హైదరాబాద్ – 500004.

ఏ. పి. సంగీత అకాడమీ వారిచే కాలసిస్ రెసిడెన్షియల్ అసోసియేషన్‌ల కొండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

సాంప్రదాయ సంగీతాన్ని ప్రచారం చేసే వుద్దేశ్యంతో రెసిడెన్షియల్ అసోసియేషన్‌లు మరియు ఏ. పి. సంగీత అకాడమీ వారి ఉమ్మడి సహకారంతో జంట నగరాలలోని కాలనీలయందును మరియు యితర కేంద్రాలయందును సంగీత తరగతులను నిర్వహించడానికి ప్రణాళికలు రచింపబడింది. రెసిడెన్షియల్ అసోసియేషన్లు యీ క్రింది వాటిని ఏర్పాటు చేయవలెను.

1. సంగీత తరగతులు నిర్వహించడానికి వసతి మరియు వాయిద్యములు.
2. ఉపాధ్యాయులకు జీతంలో 50% ను అసోసియేషన్‌లు భరించవలెను. మిగిలిన 50% గిరిజనులకు రు. 150/-లు ఏ. పి. సంగీత అకాడమీ భరిస్తుంది.
3. తరగతులు గాత్రం మరియు వాయిద్యాలలో (శాస్త్రీయ) నిర్వహించబడును.
4. ఆయా విద్యా విషయాలలో కనీసం సర్టిఫికేటు పరీక్షలందు ఉత్తీర్ణతపొంది అర్హులైన వ్యక్తులను మా లోనే ఉపాధ్యాయులుగా నియమించవలెను.
5. ఈ అసోసియేషన్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్టు క్రింద రిజిస్టరైనదిగా వుండవలెను.
6. విద్యార్థుల సంఖ్య 10 కి తక్కువ ఉండకూడదు.

అసోసియేషన్ యొక్క లెటర్ హెడ్‌మీద అన్ని వివరాలతో దరఖాస్తులు కార్యదర్శి. ఏ. పి. సంగీత అకాడమీ, కళా భవన్, హైదరాబాద్ వారికి 30-9-84 నాడు లేదా అంతకుముందుగా చేరవలెను.

ఇ. వి. సుబ్బారావు,
గౌరవ కార్యదర్శి.

DIPR No. 1812/Ad-I/C2/84

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ - బలార్షా రైల్వే
ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టు

టెండరు నోటీసు No. RE/DEN/BZA/25 Dt-6-9-84

ఈ క్రింది వాటికి విడి విడిగా సీలువేసిన టెండర్లు 1 నుండి 3 అయితం లకు 20-10-84 వరకు మరియు 4 నుండి 10 అయితంలకు 1-11-84 నాడు మ. 3 గం.ల వరకు యీ క్రింది సంతకందారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	సుమారు విలువ	ధరావత్తు సొమ్ము డిపాజిట్
1.	లోకో కాలనీ వద్ద 7 యూనిట్ల మల్టీ స్టోరీడ్ స్టాఫ్ క్వార్టర్ల టైపు - I నిర్మాణం.	రూ. 1.65,000	రూ. 4200
2.	తొండల గోపవరం వద్ద టిలే బ్యాటరీ మరియు జనరేటర్ రూమునకు గాను స్టేషన్ భవనమునకు ప్రతిపాదించిన విస్తరణ. (రిడిండెంట్ వర్క్స్)	26,000	650
3.	తెనముద్రం మరియు చింతలపల్లి వద్ద ఎస్ ఎస్ పి మరియు ఇంతెకానివద్ద జనరేటర్ రూము నిర్మాణం.	50,000	1700
4	కొండపల్లి వద్ద సబ్ స్టేషన్‌నకుగాను కంట్రోల్ రూమ్ నిర్మాణం.	1,00 000	2500
5.	దోర్నకల్ వద్ద సబ్ స్టేషన్ కొరకు కంట్రోలు రూమ్ నిర్మాణం.	1,00,000	2500
6.	దోర్నకల్ వద్ద 19 యూనిట్ల స్టాఫ్ క్వార్టర్లు టైప్-I నిర్మాణం,	4,80,000	10,000
7.	దోర్నకల్ వద్ద టైప్ II - 11 యూనిట్లు టైప్ IV - 2 యూనిట్లు స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం.	4,70,000	10,000
8.	వరంగల్ వద్ద టైప్ II-2 యూనిట్ల స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం.	65,000	1700
9.	నెక్కొండ వద్ద హాట్ ఇ మెయింటెనెన్స్ డిపో టైప్ "A"ను ఓవర్ హెడ్ సహా నిర్మించుట.	300000	7500
10.	నెక్కొండ వద్ద సబ్ స్టేషన్ కొరకు కంట్రోలు రూము నిర్మాణం. (పది అయితములు మాత్రమే.)	100000	2500

టెండర్లు డివిజనల్ ఇంజనీర్ / రైల్వే ఎలెక్ట్రిఫికేషన్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారి కార్యాలయము నందు పొందిన నిర్ణీత పారములందే వుండవలెను. వాటికై ఈ క్రింద తెలిపిన విధంగా సీనియర్ కాషియర్ (పే)/ రైల్వే ఎలెక్ట్రిఫికేషన్, విజయవాడ లేదా చీఫ్ కాషియర్, దక్షిణమధ్య రైల్వే, సికింద్రాబాద్ వారికి లేదా డివిజనల్ కాషియర్ (పే). దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాదు లేదా దక్షిణ మధ్య రైల్వేపై గల ఏదేని స్టేషన్ మాస్టర్‌నకు వెల్లించి పొందిన నగదు రసీదును టెండర్ ఫారము సరఫరాకై వంపు అభ్యర్థన పత్రమునకు జతపర్చి, టెండరిదారుని పూర్తి విడినామా తెలియజేస్తూ పైన తెల్పిన కార్యాలయము నందు దాఖలుపర్చి పొందవచ్చును.

టెండరు ఫారం ఖరీదు

క్రమ సంఖ్య	వివరాలు	టెండర్ ఫారం ఖరీదు
1)	డ్రాయింగ్ లేకుండా కాంట్రాక్టర్‌నకు టెండర్ ఫారములు అమ్మినపుడు	రూ. 30/-
2)	డ్రాయింగ్ లేకుండా టెండర్ ఫారములు రిజిస్టర్డు పోస్టుద్వారా కాంట్రాక్టర్‌నకు పంపినపుడు: (రూ. 30+రూ. 10)	రూ. 40/-

టెండరు ఫారములు బదిలీ చేయబడవు మరియు టెండర్ ఫారము ఖరీదు తిరిగి యివ్వబడదు.

	అయితంలు 1 నుండి 3	అయితంలు 4 నుండి 10
టెండరు పారములు పోస్టు ద్వారా వారికిఅందు తేదీ:	15-10-84	27-10-84
టెండరుపారములు స్వయంగా వారికి అందు తేదీ :	19-10-84	31-10-84
దరావత్తు సొమ్ము చెల్లించు ఉకు అందు తేదీ :	20-10-84 మ.2గం.	1-11-84 మ.2గం.
టెండర్లు దాఖలు పర్చుటకు అందు తేదీ:	20-10-84 మ.3గం.	1-11-84 మ.3గం.
టెండర్లు తెరువబడు తేదీ & సమయం :	20-10-84 మ.3.30గం.	1-11-84మ. 3.30గం.

డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు
రైల్వే ఎలెక్ట్రిఫికేషన్,
దక్షిణమధ్యరైల్వే, విజయవాడ-520001

PUB. 369/84-85

నవ వనితాపక్ష పత్రిక

కలువబాల

తప్పక చదవండి

హోమియోపతి

తెలుగులో పోస్టు ద్వారా హోమియోపతి సేవ్వండి. ఉచిత వివరాలకు H. H. ఇన్‌స్టిట్యూట్, శంకరమఠం ఎదురుగా నల్లకుంట హైదరాబాదు-44.

WANTED

Wanted Teachers

Wanted experienced, trained/untrained graduates / Post-graduates (retired also) with good English background to teach English, Mathematics, Science and Social Studies in classes ranging from IV to IX Std. in English Medium. Apply immediately in own handwriting with full bio-data and expected salary with boarding & lodging facilities/without boarding & lodging facilities. Principal,
Viswa Santhi English Medium School,
Vuyyuru. 521 165.
Krishna Dt. A. P.

మెంబర్ కార్యాలయము,
ఆడిట్ బోర్డు & ఎక్స్-అఫీషియో డైరెక్టర్ ఆఫ్ కమర్షియల్ ఆడిట్,
ఏజీస్ ఆఫీసు కాంప్లెక్స్, సైఫాబాదు,
హైదరాబాద్ – 500 463

నెం. MAB/A/20/20/06
తేదీ: 1984 సెప్టెంబరు 1.

నోటిఫికేషన్

మెంబర్ కార్యాలయం, ఆడిట్ బోర్డు & ఎక్స్-అఫీషియో డైరెక్టర్ ఆఫ్ కమర్షియల్ ఆడిట్, హైదరాబాదు నందు చౌకీదారుగా పనిచేస్తున్న శ్రీ ఎస్. పాండు ముందుగా తెలపు మంజూరు లేకుండా తేది 15-11-1983నుండి 19-11-1983 వరకు, 24-11-1983 నాడు, 26-11-1983నాడు, 27-11-1983 నుండి 29-11-1983, 1.12-1983 నుండి 30-12-1983 వరకు 31-12-1983 నుండి 5-1-1984 వరకు, 3-2-1984. 9-2-1984 నుండి 10-2-1984 వరకు, 15-2-1984, 20-2-1984 నుండి 22-2-1984 వరకు, 24-2-1984, 28-2-1984 నుండి 6-3-1984 వరకు, 8-3-1984నుండి 9-3-1984 వరకు, 13-3-1984 నుండి 14-3-1984 వరకు, 17-3-1984, 21-3-1984 నుండి 22-3-1984, 26-3-1984 నుండి 2-4-1984, 11-4-1984 నుండి 15-4-1984, 2-5-1984 నుండి 6-5-1984, మరియు 24-5-1984 నుండి నుండి 9-6-1984 వరకును. మరియు 14-6-1984 నుండి నిరవధికముగా డ్యూటీకి గైడు హాజరై వున్నందుకు, తద్వారా సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (కాండక్ట్) రూల్స్, 1964లోని రూలు 3 (i)(ii) ను ఉల్లంఘిస్తూ విధి నిర్వహణకు శ్రద్ధ చూపనందుకును, మరియు 1984 జూన్ 14 నుండి ముందుగా తగిన విధంగా తెలపు మంజూరు లేకుండా గైడుహాజరైవుంటూ సదరు కాలములో తన నివాస వివరాలు తెలుపకుండా వుండి సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (కాండక్ట్) రూల్సు, 1964 లోని రూలు 3 (i) (ii) ను ఉల్లంఘిస్తూ ప్రభుత్వ ఉద్యోగి ప్రవర్తించవలసిన తీరుకు విస్పష్టంగా ప్రవర్తించివున్నందుకు అతనిపై చార్జి షీటు మోపడం జరిగింది.

శ్రీ ఎస్. పాండు చే దాఖలుపర్చబడి వున్న అతని వివరణ విడినామాకు రిజిస్టర్డ్ పోస్టు విత్ ఎక్నాలెడ్జిమెంటు ద్వారా రెండు పర్యాయములు పంపబడిన చార్జి షీటు "పార్టీ దొరకటంలేదు" అని పోస్టల్ అధికారులచే తెలుపబడుతూ వాపసు చేరినాయి.

కనుక, దిసిప్లినరీ అథారిటీగా యీ క్రింది సంతకందారు సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ & అప్పీల్) రూల్సు, 1965 క్రింద నిర్దేశించిన విధంగా ఎంక్వైరీ జరుపటం వాస్తవంగా సాధ్యం కాదనియును, సదరు శ్రీ ఎస్. పాండు, చౌకీదారు సర్వీసులో వుండదగిన వ్యక్తికాదనియును, అతనిని సర్వీసునుండి తొలగించటానికి నిర్బంధకరంగా నిర్ణయానికొచ్చారు.

శ్రీ ఎస్. పాండు, చౌకీదారు ఈ నోటిఫికేషన్ తెలుపబడిన తేదీ నుండి 30 రోజులలోగా ఈ క్రింది సంతకందారుని ఎదుట హాజరై, పై తెలిపిన జరిమానా ఎందుకు విధించరాదో తెలుపుకోవలెను. లేనిఎడల ఈ క్రింది సంతకందారునిచే అతనిని సర్వీసునుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేయబడి అమలు పరచబడునని యిందుమూలంగా అతనికి తెలియజేయబడుతున్నది.

(సం) సిహెచ్. భాస్కరరావు
డిసిప్లినరీ అథారిటీ.

davp 720(21)/84



శ్రీ ఎన్. టి. రామారావు మళ్ళీ ముఖ్యమంత్రి అయిన సందర్భంగా తాడిపత్రిలో బాండ్‌మేళంతో ఊరేగింపు జరిగింది. 10 వేల మంది జనం పాల్గొన్నారు.

మళ్ళీ గతంలో చేసిన తప్పులు చేయరాదు: ఎన్టీఆర్‌కు అభ్యర్థన

రాజంపేట, సెప్టెంబరు 23:

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాదెండ్ల ముప్పయ్ రోజులలో పలు ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు బిజినీస వర్గాల వారికోసం కొన్ని నిర్ణయాలు, హామీలు ప్రయోజనం కూర్చేవి చేశారు, మెజారిటీ కానన సభ్యుల బలం వున్న శ్రీ రామారావు తిరిగి ముఖ్యమంత్రిగా వచ్చారు, శ్రీ రామారావు నాదెండ్ల చేసిన, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల పనివి విరమణ వయస్సు పెంచడాన్ని రద్దు చేయగలవి. కొనసాగించడం ద్వారా అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు చూరగొనగలరని కడప జిల్లా పొరిచేదిక అధ్యక్షులు శ్రీ ఆర్. మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి రామారావును అభ్యర్థించారు.

శ్రీ రామారావు ప్రభుత్వాన్ని అప్రమంగా. అన్యాయంగా బర్తరఫ్ చేసిన గవర్నర్ తర్కకు విరసనగా మొత్తం రాష్ట్ర ప్రజలు. ఏక ప్రజలు కుల. వర్గ భేదాభిప్రాయాలు లేకుండా ఏక కంఠంతో ఆగ్రహావేశాలు చూపి తిరిగి శ్రీ రామారావును ముఖ్యమంత్రి చేయడం తెలుగు జాతికి ఉజ్జ్వల భవిష్యత్తు వుందనడానికి సూచనని శ్రీ మల్లికార్జున రెడ్డి చెప్పారు. ఉమ్మడి రాష్ట్రం వున్నప్పుడు అప్పుడు తనకు మెజారిటీ కానన సభ్యుల బలం వుందని తనని ముఖ్యమంత్రిగా ఆహ్వానించి ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం కల్పించాలని నాడు కీ॥ శే॥ ఉంగటూరి ప్రకాశం పంతులు జాటీ గవర్నర్‌ను కోరారు. ఇప్పుడు జరిగినట్లుగానే నాడు మెజారిటీ బలంవున్న నాయకుడిని కాదని మైనార్టీ బలం వున్న కీ॥శే॥ రాజగోపాలాచారిని ప్రభుత్వం యేర్పాటుకు నాటి గవర్నర్ ఆహ్వానించారు అయితే తర్వాత రాజగోపాల చారి తనకు బలం లేని కారణంగా వినియోగించుకోలేక పోయారు. తిరిగి మెజారిటీ బలం వున్న శ్రీ రామారావే అధికారంలోకి వచ్చారు, ఇది నిజంగా చారిత్రక విజయం అని శ్రీ రెడ్డి వివరించారు.

బర్తరఫ్ అయిన కాలంలో శ్రీ రామారావు చేసిన తప్పిదాల గురించి పలు పత్రికలు, పార్టీలు సవిరంగా విమర్శించాయి. అందులో వాస్తవాలను శ్రీ రామారావు గ్రహించాలని శ్రీ రెడ్డి కోరారు.

అంతేకాక రాష్ట్ర రాజధానిలో కుల మత పోరాటాలను శాశ్వతంగా రూపుమాపడానికి మరియు మత కలహాలలో దారుణంగా నష్టపోయిన వర్గాలకు ఉచిత రీత్యా అదుకోవడానికి, వారి అభిమానాన్ని చూరగొనడానికి సర్వ విధాల కృషి చేయాలని కూడా శ్రీ రెడ్డి సూచించారు. (కడ)

ఎల్. బి. స్టేడియంలో ఎన్.టి.ఆర్. అనుబంధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 23:

శ్రీ ఎన్టీ రామారావు రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగిన ప్రజావిజయోత్సవ సభతో లెక్కచెట్టుకుంటే ఆరవ బహిరంగ సభ అవుతుంది.

ఎన్నికల్లో తెదేపా మహావిజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రిగా శ్రీ ఎన్టీ ఆర్ 1983 జనవరి 9న ఇదే స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆ సమయాన బహిరంగసభ జరిగింది.

గత సంవత్సరం నవంబరు నెలలో వరద బాధితుల సహాయార్థం పలు సినీనటులు విరాళాలు సేకరించినప్పుడు ఇదే స్టేడియంలో రెండవ మారు బహిరంగ సభ జరిగింది.

తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పౌక సంవత్సరమైన కారణంగా 1984 జనవరి 9న ప్రథమ వార్షికోత్సవ సభ జరిగినదీ ఈ స్టేడియంలోనే.

ఏప్రిల్ నెలలో ఫిల్మ్ అవార్డుల కార్యక్రమం, జూలై నెలలో మొదటి మారు అమెరికా వెళ్ళి వచ్చిన తర్వాత శ్రీ ఎన్టీ ఆర్ ప్రజా సదస్సు ఏర్పాటు చేశారు.

ఆ తర్వాత ఈ రోజు ప్రజావిజయోత్సవసభ ఈ స్టేడియంలో జరిగింది కనిపించే చేదా అల్లా అనాడు శ్రీ ఎన్టీ ఆర్ ప్రక్కన శ్రీ నాదెండ్ల కనిపించేవారు. ఈ రోజు ఆయన లేరు.

శ్రీ రాజేశ్వర్‌కు మంత్రి పదవికై ఎన్టీఆర్‌కు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 23:

రాజధానీనగరంలోని ముషీరాబాదు నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ శ్రీపతి రాజేశ్వర్‌కు మంత్రి వర్గంలో స్థానం కల్పించ వలసిందిగా తెలుగుదేశం పార్టి నగర కార్యకర్తలు ఇద్దరు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు విజ్ఞప్తి చేశారు.

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శ్రీ పి. బాల్‌మల్లేష్ శ్రీ ఎస్. శంకరరావు ఆదివారం ఒక్కడ ఒక ప్రకటన చేస్తూ సౌమ్యహృదయుడు, నిగర్వి, శాంతిస్వరూపుడు అయిన శ్రీ రాజేశ్వర్ అంటే సామాన్య ప్రజానీకంలో అభిమానం ఉన్నదని జంటనగరాలలో పార్టీ కార్యక్రమంగానీ, ఊరేగింపుగానీ జరిగితే శ్రీ రాజేశ్వర్ అధ్వర్యంలోనే జరుగుతాయనేది సర్వజనామోదమే కనుక అయనను మంత్రివర్గంలో చేర్చుకోవలసిందని వారు ముఖ్యమంత్రిని కోరారు.

గ్రామాధికారులను మళ్ళీ నియమించాలి

అళ్ళగడ్డ, సెప్టెంబరు 23:

గ్రామాధికారుల వ్యవస్థను పునరుద్ధరించాలని మాజీ కరణం శ్రీ వెంకటసుబ్బయ్య ఎన్టీఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒక్క కలంబోటాతో 40 వేల కుటుంబాలు ఆధారం కోల్పోయాయని. ఇవేళ ఎందరో ఎన్నలంపలసిన పరిస్థితి ఏర్పడివుందని అయనన్నారు. పదవిని కోల్పోయినప్పుడు ఎంత మనఃక్లేశం కలుగుతుందో ఇప్పుడిర్థమైంది గనుక ఇకనైనా అనాడు చేసిన తప్పిదాన్ని సరిదిద్దుకోవలసిందిగా అయన కోరారు. ఉద్యోగుల రిటైర్మెంటు వయసు పెంచుతూ గత ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని అమలు పరచవలసిందిగా కోరారు.

భూటాన్ విదేశాంగ మంత్రి శ్రీ లయన్‌పోదావా సెరింగ్ ఈ నెల 19న భారత విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. ఎ. రహీమ్‌ను కలుసుకున్నారు.

శ్రీ జయేంద్ర సరస్వతి
గోల్డెన్ జూబిలీ జూనియర్ కాలేజి, హైదరాబాదు.
గవర్నమెంటు రిజిస్ట్రేషన్: G. O. 1248
ఖర్చుతక్కువ యువత మందిరి ఎదురుగా (జిల్లా పరిషత్ ఆఫీసు మేడపైన)
M.P.C. B.P.C, C.E.C, HEC లలో
కొద్ది సీట్లు గలవు త్వరగా చేరండి.
ప్రిన్సిపాలు: నందిపాడ కృష్ణమూర్తి M. A..

దక్షిణ మధ్య రైల్వే

నోటిఫికేషన్

మంగళూరు / కొచ్చిన్ – గోరఖ్‌పూర్‌ల మధ్య ఒక క్రొత్త జంట వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లు ప్రవేశపెట్టబడుతున్నాయి. ఇవి 1984 సెప్టెంబరు 28 శుక్రవారం నాడు మంగళూరు / కొచ్చిన హార్బర్ టర్మినస్ నుండియును, 1984 అక్టోబరు 1 సోమవారంనాడు గోరఖ్‌పూర్ నుండి ప్రారంభమై నడుపబడును. ఈ రైళ్ళు నెంబర్లు 911 / 912 కొచ్చిన్ - గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లుగా వ్యవహరించబడును.

ఈ రెళ్ళు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో గూడూరు నెల్లూరు. విజయవాడ, ఖమ్మం, భద్రాచలం మరియు రామగుండంలలో ఈ క్రింది వేళలో ఆగును.

	నెం. 911 ఎక్స్‌ప్రెస్ క్రిందికి నడుపవలెను		స్టేషన్	నెం. 912 ఎక్స్‌ప్రెస్ పైకి నడుపవలెను		
శుక్రవారాలు	5.30	పోక	మంగళూరు	రాక	19.10	
"	9.00	పోక	కొచ్చిన్ హార్బర్ టర్మినస్	రాక	15.30	
	23.20	రాక	మద్రాసు	పోక	10.05	బుధవారాలు
	23.40	పోక		రాక	00.45	
శనివారాలు	01.55	రాక	గూడూరు	పోక	22.20	
	01.57	పోక		రాక	22.18	
	02.36	పోక	నెల్లూరు	పోక	21.20	
	06.48	రాక	విజయవాడ	పోక	16.48	
	07.03	పోక		రాక	16.33	
	08.35	పోక	ఖమ్మం	పోక	13.29	
	10.48	రాక	భద్రాచలం	పోక	12.48	
	11.08	పోక		రాక	12.28	
	12.26	పోక	రామగుండం	పోక	10.15	
	15.10	రాక	బల్లార్షా	పోక	07.45	మంగళవారాలు
	15.20	పోక		రాక	07.30	
ఆదివారాలు	19.15	రాక	గోరఖ్‌పూర్	పోక	01.45	సోమవారాలు

ఇతర వివరాలకు స్టేషన్ మాస్టర్‌లను సంప్రదించవలెను.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.
సికింద్రాబాదు.

PUB 374/84-85

భారత ప్రభుత్వము
సివిల్ కన్‌స్ట్రక్షన్ విభాగం

ఆల్ ఇండియా రేడియో

హైదరాబాదు పద్మ ఎ ఐ ఆర్ నకుగాను అవసరపు ఆఫీసు నసతి నిర్మాణం. సబ్‌హెడ్: సిమెంట్ కాంక్రీటు రోడ్ మరియు పేవ్‌మెంటు పనికిగాను సి పి డబ్ల్యు డి. ఎం ఇ ఎస్, స్టేట్ పిడబ్ల్యుడి, పి & టి మరియు రైల్వేలకు చెందిన అనుమతించబడిన మరియు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి భారత రాష్ట్రపతి తరపున సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివు ఇంజనీరు (సివిల్) సివిల్ కన్‌స్ట్రక్షన్ విభాగం. ఆల్ ఇండియా రేడియో. హైదరాబాదు వారిచే 12-10-84 నాడు మ. 3 గం. వరకు అందుకోబడి అదేరోజు మ. 3-30 గంటలకు తెరువబడును. అందానా ఖరీదు మొత్తము: రు. 67,952/-. దరావతు సొమ్ము రు. 1,699 లను స్టేట్ బ్యాంక్‌నందు డిపాజిట్ చేసిగాను లేదా ఖజానా చలానా ద్వారాగాని లేదా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే గ్యారంటీ ఇవ్వబడిన ఏదైనా షెడ్యూల్డు బ్యాంకు యొక్క డిపాజిట్ ఎట్ కాల్ రసీదు రూపంలోగాని చెల్లింది. రసీదు చలానాను టెండరులో జతపరచి వంపవలెను. నిర్ణయించిన రూపంలో ధరావతు సొమ్మును డిపాజిట్ చేయని కాంట్రాక్టర్ల టెండర్లు వెంటనే తిరస్కరించబడును.

నిబంధనలు మరియు టెండరు ఫారములను ఎగ్జిక్యూటివు ఇంజనీరు (సివిల్), సివిల్ కన్‌స్ట్రక్షన్ వింగ్, ఆల్ ఇండియా రేడియో. హైదరాబాదు వారి కార్యాలయమునుండి రు. 26-40 చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) తేదీ: 10-10-1984 నాటి వరకు పొందవచ్చును.

davp 690(243)/84

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీ

శ్రీ త్యాగరాయ గాన సభ, చిక్కడపల్లి, హైదరాబాదు నందు తేది 23-9-1984 న ఉ. 11-00 గంటలకు జరిగిన ఏ పి స్టేట్ లాటరి 69 వ పదిహేను రోజుల డ్రా ఫలితాలు

సిరీస్	GW	GX	GY
3 మొదటి బహుమతులు రూ. 1,00,000 ఒక్కొక్కటి	327902 గుంటూరు జి.	365242 అదిలాదాదు జి	407873 కృష్ణా జి.
3 రెండవ బహుమతులు రూ. 15,000 ఒక్కొక్కటి	359624 నల్గొండ జి.	377437 ఖమ్మం జి	383058 పశ్చిమ గో. జి.
3 మూడవ బహుమతులు రూ. 5,000 ఒక్కొక్కటి	328933 నిజామాబాదు	491327 కర్ణాటకరాష్ట్రం	459544 నిజామాబాదు
ఆయా సీరీసులలో క్రింది సంఖ్యతో అంతమయ్యే అన్ని టిక్కెట్లకు.			
15 నాల్గవ బహుమతులు రూ. 1,000 ఒక్కొక్కటి	13628	32088	29333
30 ఐదవ బహుమతులు రూ. 500 ఒక్కొక్కటి	1) 67142 2) 17859	35659 10150	08686 11274
150 ఆరవ బహుమతులు రూ. 100 ఒక్కొక్కటి	3911	2633	5603
300 ఏడవ బహుమతులు రూ. 50 ఒక్కొక్కటి	1) 8297 2) 3178	0799 1418	2430 6015
3,000 ఎనిమిదవ బహుమతులు రూ. 10 ఒక్కొక్కటి	1) 287 2) 831	207 067	894 735
30,000 తొమ్మిదవ బహుమతులు రూ. 5 ఒక్కొక్కటి	1) 21 2) 17	21 51	83 49

* సరియైన నంబర్‌కు అధికార గెజెట్‌ను చూడండి.
* టిక్కెట్టు పై గల వరుస ప్రకారం బహుమతులను క్లెయిమ్ చేయండి.

తదుపరి డ్రా 8-10-84 మరియు 23-10-84 నాడు హైదరాబాదులో జరుగును.

మీ స్వల్ప పెట్టుబడి రాష్ట్రానికి ఎంతో సహాయపడుతుంది. మీరు అదృష్టవంతులగుటకు 8204 అవకాశాలు వున్నాయి.

కె. మురళీధర్, ఐ. ఏ. ఎస్.
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్.

హైదరాబాదు,
తేది. 23-9-84.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లాటరీ

ANDHRA LAXMI

WEEKLY LOTTERIES
Now presents
UNBELIEVABLE & UNIQUE SCHEME WITH PRIZES.
1ST RS. 1,00,000
2ND(30) OF RS. 10,000 EACH
in last 5 digits
YET NO DEDUCTION FROM PRIZES
except income tax
Draw Every Sunday. Ticket Re.1/-
SHARAD

23-9-1984నాడు హైదరాబాదులో న్యాయమూర్తుల సమక్షంలో జరిగిన అయిదవ డ్రా ఫలితాలు

మొదటి బహుమతి (1) రూ. 1,00,000 CP 734933

కన్సోలేషన్ బహుమతులు (2) రూ. 1000 ఒక్కొక్కటి.
CQ 734933 CS 734933

రెండవ బహుమతులు (3) రూ. 10,000 ఒక్కొక్కటి. (అన్ని సీరీసులలో యీ క్రింది ఆఖరు 5 అంకెలతో అంతమగు అన్ని టిక్కెట్లకు)
CP 90731 CQ 43106 CS 45148

3 వ బహుమతి (300) రూ. 500 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది ఆఖరు 5 అంకెలతో అంతమగు టిక్కెట్లకు)

49124	65315	39256	07101	27887
74294	74452	08331	31191	19946

4 వ బహుమతి (3000) రూ. 50 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది ఆఖరు 4 అంకెలతో అంతమగు వాటికి)

4853	3870	4026	7044	2972
5023	0031	9810	3360	5707

5 వ బహుమతి (3000) రూ. 20 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది ఆఖరు 4 అంకెలతో అంతమగువాటికి)

6569	4532	9203	8363	6422
3083	0932	4951	1600	6920

6 వ బహుమతి (30,000) రూ. 10 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది ఆఖరు 3 అంకెలతో అంతమగు వాటికి.

075	153	223	388	476
534	657	739	838	994

7 వ బహుమతి (30,000) రు. 5 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది 2 అంకెలతో అంతమగు వాటికి.

076	169	288	348	439
596	668	770	881	905

విక్రయదారుల బహుమతి (36,000) రూ. 10 ఒక్కొక్కటి (4 వ, 5, 6 వ బహుమతుల కౌంటర్ సాయిల్స్ పై)

విక్రయదారుల బహుమతులు (30,000) రు. 5 ఒక్కొక్కటి (7 వ బహుమతుల కౌంటర్ సాయిల్స్‌పై).

తదుపరి డ్రా 30-9-84 మొదటిబహుమతి రు.1,00,000

ఆంధ్ర మహిళా సభ హాలు, విద్యానగర్, హైదరాబాదు వద్ద జరుగును

టిక్కెట్లు గల్గి వున్నవారు వరిశాలను అధికారిక కాపీలో చూసుకోవలసి కోరబడుతున్నారు. ఇంకా వివరాలకు ఈ క్రింది వారిని సంప్రదించండి.

Organising Agents CHANDRA AGENCIES
17, Hotel Continental Annexe, Regal Building,
Connaught Place, New Delhi. Ph. 312202, 311208
Convener, Raffle Committee, Hyderabad.
S AL-E
SUNDAY IS ANDHRA LAXMI DAY

(సం) కన్వీనర్,
దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ హాస్పిటల్ రాఫిల్ కమిటీ,
(ఆంధ్ర మహిళా సభ) విద్యానగర్, హైదరాబాదు-500044.

ఆంధ్ర సచిత్రవారపత్రిక తప్పక చదవండి

విడుదలకు
గ్రాన్యుటాక్స్ 10జి
(పౌడర్ 10జి)
ఈ శక్తివంతమైన కీటకనాశని వైట్ గ్రబ్స్‌ను సమూలంగా నాశనం చేస్తుంది



(పత్తి నాటించే ముచ్చటోమ, పొలునుపురుగు, లద్దెపురుగు, పేనుబంక పురుగులపై అత్యంత ప్రభావము గలియున్నది (వేరుశనగ, జొన్న మరియు పొగాకు పైరులలో కూడ ఉపయోగించవచ్చును)

వరి పైరు నందలి కాండము తొలుచుపురుగు, మసికంకి పురుగు దోమపోటు, వేరుపురుగుల పైన అత్యంత శక్తి వంతమైనది. దోమపోటుపై ప్యుమిగెంట్ చర్యగలదు.

ఎయిమ్‌కో మిథైల్ పెరాథియాన్ 50 ఇ.సి. & 2% డస్ట్; క్వినాల్‌ఫాస్ 25% ఇ.సి. డి.డి.వి.పి. 76% ఇ.సి. పెంథోయేట్ 50% మరియు 50 రకాల శక్తి వంతమైన కీటకనాశనులను కూడా తయారుచేస్తుంది.

భారత రైతుకు ఎయిమ్‌కో వారి సేవ

AIMCO PESTICIDES AIMCO
ఆల్ ఇండియా మెడికల్ కార్పొరేషన్
'అఖండ్ జ్యోతి' 8వ రోడ్డు, కాంతాక్రుజ్ (తూ)
బొంబాయి 400 055.
టెలి: 6124831. గ్రామ్: 'ZINCTOX'
Parkerson 8490 TEL.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Editor: S. Radha Krishna. Phones: 36992, 35867.

వంశీ నిర్వహించిన అక్కినేని సాహితీ మహోత్సవంలో ఆయన 60వ జన్మదినోత్సవ సందర్భంగా దండలు మార్చుకుంటున్న శ్రీమతి అన్నపూర్ణ, డా॥ అక్కినేని. చిత్రంలో దర్శకరత్న దాసరి, వంశీ రామరాజు కూడా ఉన్నారు

బొంబాయి: యూనివర్సిటీకి అక్కినేని విరాళం

హైదరాబాదు సెప్టెంబర్ 23: వంశీఆర్ట్స్ డైరెక్టర్, తిరుపతి నుదాపబ్లిషేషన్స్ ఈ నెల 20న జరిగిన సాహిత్యోత్సవంలో ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వరరావు బొంబాయి యూనివర్సిటికి రూ 25 వేలు విరాళంగా ఇచ్చిన చెక్కును ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ అవులసా జగన్నాథరావు యూనివర్సిటి విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శ్రీ రాజర్షికి అందజేశారు.

ఈ సభలో అక్కినేని రచించిన అక్కినేని అభిమానులు (అఅ) రెండో సంపుటాన్ని డా. కె. కృష్ణకుమారి ప్రాసిన "మనిషి మనిషి అక్కినేని" అనే సంపుటాన్ని డా. దివాకర్ల వెంకటావధాని ఆవిష్కరించారు.

మహనీయుల ప్రసంగాలు దరించి సంఘాన్ని పురోగమింపజేయాలని శ్రీ అక్కినేని అన్నారు. డా. సి. నారాయణరెడ్డి. డా. ఆనందరామం, బాసిరెడ్డి సీతాదేవి. శ్రీ దాసరినారాయణరావు ప్రభృతులు ప్రసంగించారు.

సభకు న్యాయమూర్తి, కె. అమరేశ్వరి అధ్యక్షత వహించారు. వంశీ రామరాజు పరిచయం చేశారు. సభ ప్రారంభానికి ముందు ప్రసిద్ధ శాలపాటలు యశోదకు శ్రీ శివప్రసాద్ కచేరి జరిగింది.

తెలుగు గంగ ప్రాజెక్టుకు కృష్ణానది మిగులు నీరు

హైదరాబాదు, సెప్టెంబర్ 23: తెలుగుగంగ ప్రాజెక్టుకు కాలవిన 29 టి. ఎం. సి. నీటిని కృష్ణానదికి గల మిగులు నీటి జలాశయాల నుంచి నవ్వలు చేయిస్తామని ప్రాజెక్టు పాడ్యు జేషన్ కమిటవరు శ్రీ కె. రాజారావు తెలిపారు. తెలుగుగంగ ప్రాజెక్టు ప్రస్తుత దశ గురించి వివరిస్తూ ప్రాథమిక అంచనా 1983 ఆగస్టులోనే వేయబడిందని, కేంద్ర జలశక్తి సంఘానికి పంపబడిందని, వివరాలతో కూడిన విద్య కాన్సి నవలలలో పంపామని, అర్థ అంచనా రూ. 637 కోట్లు అని చెప్పారు.

సముద్రంలోకి ప్రవహించే మిగులు జలాలను ఆంధ్రప్రదేశ్ స్వాధీనపు హక్కు లేకుండా వాడకం చేసుకోవచ్చని ఆ నదికం నిచేదిలో స్పష్టంగా తెలపబడింది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు గల మిగులు నీటి జలాశయాల నుంచి నీటిని మన రాష్ట్రం స్వేచ్ఛగా వాడుకోవచ్చని ట్రిబ్యునల్ నూదించిందన్నారు. ఇక నూరేండ్లలో ట్రిబ్యునల్ తేటాయించిన దాని కంటే చాలా ఎక్కువ నీరు లభిస్తుందన్నారు. అందు వలన మిగులు నీటిని కల్వ చేయాలని సంకల్పించామని తెలియజేశారు. పెబుగోడు, బ్రహ్మంగారి మఠం వంటి రిజర్వాయర్ల నుండి ఈ నీరు లభిస్తుందన్నారు.

శ్రీశైలం సాగర్ రిజర్వాయర్లకు సమిష్టి వర్కింగు టేబుల్స్‌ను కేంద్ర జలశక్తి సంఘం కోరిన ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రతినిధుత్వం రూపొందించిందని చెప్పారు. ప్రవీణుల సంఘం కృష్ణాజలాలను ఈ ప్రాజెక్టుకు, ఇతర దుర్భిక్ష ప్రాంతాల ప్రాజెక్టులకు వాడకం చేయడం గురించి అలోచిస్తున్నదని అన్నారు. జలశక్తి సంఘం అధికారులు రాష్ట్ర అధికారులతో జరిపిన చర్చలలో ప్రాజెక్టు అమోదం పొందిన మిత్రం ఈ సమాచారం కోరినట్లు శ్రీ రాజారావు తెలిపారు. అయితే కేంద్ర వ్యవసాయ శాఖ అటవీ ప్రాంతాలలో పెరిగిన చెట్లు, వాటి సంఖ్య గురించిన పూర్తి వివరాలు కోరిందని, ఈ వివరాలు అటవీ శాఖతో కన్సల్టేటరు సంప్రతించి సేకరిస్తున్నారని వెల్లడించారు. వాతావరణం, వరిసాగు విభాగానికి కూడా సమాచారం పంపామని చెప్పారు. ప్రాజెక్టుపై తమ అభిప్రాయం చేసిన ప్రవీణుల సంఘం 24వ తేదీ సమావేశమవుతుందన్నారు. తమ నివేదికను ఈ నెలాఖరుకు సమర్పిస్తారు.

కాపీలు కొట్టి పాసైన వారికి కాలేజీల్లో సీట్లు: కష్టపడి చదివిన వారికి రోడ్లపై పాట్లు

బాసర క్షేత్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు

బాసర, సెప్టెంబరు 23: అదిలాబాదు జిల్లా నిర్మల్ తాలూకా బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి ఉత్సవాలు ఈ నెల 25 నుంచి అక్టోబరు 4 వరకు జరుగుతాయి.

వ్యాసుడు తపస్సు చేస్తూ గోదావరి నుంచి ప్రతి దినమూ ఒక్కొక్క ముష్టి మాత్రము పోసిన ఇసుక నుంచి యీ దేవీ మూర్తి ఆవిర్భవించిందని ప్రతీతి.

ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజూ భక్తి గానాలు, హరికథా కాలక్షేపం. సంగీత సభలు ఏర్పాటు చేసినట్లు పాలకవర్గం చైర్మన్ కాసు సత్యరెడ్డి శ్రీ జి. గిడెన్న, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె. మల్లయ్య తెలియజేశారు. కాచిగూడ-మన్నారు రైల్వే లైనులో ఉన్న మార్కండ మన్నారు రైల్వే స్టేషను నుంచి బాసర, నాందేడు, ధర్మాబాద్ స్టేషనల నుంచి, హనుమకొండ, అదిలాబాద్, నిర్మల్, నుంచి ర్యాలల నుంచి బాసరకు అర్. టి. సి. బస్సు సౌకర్యం ఉంది.

సూర్యాపేట, సెప్టెంబరు 23 ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గతంలో ప్రవేశపెట్టిన మెరిట్ పద్ధతి మూలంగా వెనుకబడిన వేద వర్గాల విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని, ఈ సంవత్సరం ఇంటర్ పరీక్షలలో కాపీలు జరిగినందువలన కష్టపడి చదివిన విద్యార్థులు సెకెండ్ క్లాసులో పాస్ కాగా, కాపీలు కొట్టిన విద్యార్థులు ఫస్ట్‌క్లాస్ డిస్టింక్షన్‌లలో పాసయ్యారని, మెరిట్ పద్ధతి పుణ్యమా అని సీట్లు కొట్టేశారని, దీనివల్ల కష్టపడి చదివిన విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందని నల్గొండజిల్లా యన్‌డిసి ఉపాధ్యక్షులు సూర్యాపేట మాజీ శాసన సభ్యులు శ్రీ ఎర్రగోళ్ల ఒక పత్రికాప్రకటనలో విమర్శించారు.

ఈసంవత్సరం సూర్యాపేట జూనియర్ కాలేజీనుంచి 160 మందికిపైగా యం. పి. సి విద్యార్థులు పాసయ్యారని. యంపిసి విద్యార్థుల సూర్యాపేట డిగ్రీ కాలేజీలో మెరిట్ ప్రకారం ఫస్ట్ క్లాసులో పాసైన వారికి సీట్లులభించాయని. సెకెండ్ కార్డు క్లాసులో పాసైన విద్యార్థులకు సీట్లు రాక తీవ్ర మానసిక ఆందోళనకు గురౌతున్నారని అయన తెలిపారు.

సూర్యాపేట జూనియర్ కాలేజీలో యం. పి. సి.విద్యార్థులు ఈ సంవత్సరం 150 మందిపాస్తైతే అందులో ఫస్ట్‌క్లాసులో పాసైన వారు 70 మందికి సూర్యాపేట, నల్గొండ డిగ్రీ కాలేజీలలో సీట్లు వచ్చాయని చేపుతూ మిగిలిన 80 మంది విద్యార్థుల భవితవ్యం ఏంకావాలి అని ప్రశ్నించారు. అదేగాక సూర్యాపేట డిగ్రీ కాలేజీలో బి.ఎ.సి.విద్యార్థులు చదవడానికి బియస్సీ కోర్సులేక బికాం. బి.ఏ కోర్సులు చదువుతున్నారన శ్రీ గోపయ్య తెలిపారు.

అందువల్ల సూర్యాపేట డిగ్రీ కాలేజీలో త్వరలో ప్రారంభించే బియస్సీ యం.పి.సి. కోర్సుకోర్సులో సీట్లుపెంచి 80 మంది యం. పి. సి. విద్యార్థులకు సీట్లు యివ్వాలని లేనిపక్షంలో విద్యార్థులకు న్యాయం చేయడానికి తనుపార్టీ అందోళన చేస్తుందని ఎర్ల గోపయ్య హెచ్చరించారు.

అశ్వగడలో సమైధాన్లు

అశ్వగిడ్డి సెప్టెంబరు 23: శ్రీ ఎన్. టి. రామారావు విజయం సాధించిన అనంతరం పట్టణంలో పూర్ణ గింపు జరిగినప్పుడు కొందరు రాళ్ళు దువ్వడంలో ఇక్కడ 144వ సెక్షన్ ప్రకారం ఒకేచోట్లలు విధించారు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు.

కోరుట్ల ఎస్. ఐ., హెడ్‌కానిస్టేబుల్ సస్పెన్షన్‌కు బి. జె. పి. యువ మోర్చ డిమాండ్

కరీంనగర్, సెప్టెంబరు 23: కోరుట్లసబ్ ఇన్ స్పెక్టరు సర్వింగరావును అతని అనుచరులయిన హెడ్‌కానిస్టేబుల్ నేబర్ నాయుడు హాఫీజీలను తక్షణం సస్పెండ్ చేసి వారిపైన విచారణ జరిపించాలని కరీంనగర్ జిల్లా బి.జె.పి. యువమోర్చ డిమాండ్ చేసింది.

గత ఆగస్టు 26 వ తేదీన కోరుట్లలో ఒక హోటల్ యజమాని శ్రీ గంగాధర్‌ను అకారణంగా అదే హోటల్‌లో పశువు కంటే హీనంగా కొట్టాడని, ఏపాపం ఎరుగని ఉపేందర్‌ను సైకిల్‌చైన్‌నుండి పోలీసుస్టేషన్‌కు తీసుకొనిపోయి దారుణంగా యజమాని అయిన శావద్‌ను కూడాకొడితే వేటికి కాలుకోని స్థితిలో మంచాన పడి ఉన్నాడని. నాంపల్లి అనే మరో అంగవికలుడ్ని జీపులో పోలీసుస్టేషనుకు తీసుకొనిపోయి విచక్షణారహితంగా హింసించడంతో అతని పరిస్థితి అందోళనకరంగా ఉందని ఆగస్టు 28 వ తేదీన శివప్రసాద్ అనే వ్యాపారస్తుడ్ని, మారుతీప్రసాద్ పనీ అనే మరో ఇద్దరు వ్యక్తుల్ని పోలీసుస్టేషన్‌కు పిలిపించి అన్యాయంగా కొట్టాడు. మోర్చా అధ్యక్షుడు శ్రీ అండ గణపతిరెడ్డి తెలియజేశారు.

జనవరి 29 న కోరుట్ల కొత్త బస్సు స్టాండులో టీమ్ అనే డ్రైవరును కిస్కారణంగా చితక బాదాడని. ఈ దౌర్జన్యాన్ని అతని సోదరుడు తీవ్రంగా పరిసించాడన్న నెపంతో ఎస్. ఐ. సర్వింగరావు వారి ఇంటి మీద దాడిచేసి ప్రతాప్ తల్లిని. భార్యను అత్యంత దారుణంగా కొట్టి ప్రతాపిను పోలీసుస్టేషన్‌కు తీసుకొని పోయి కిరాతక హింసలకు గురిచేసి అతనిపై అక్రమ కేసు బనాయించాడని ఇట్టి సందర్భంలో ప్రతాప్ భార్య సర్వింగరావు కపాయి బూటు కాలుదెబ్బలకు గురికావటంతో గర్భవతిగా ఉన్న ఆమె గర్భస్రావిచ్చిత్తి జరిగి శిశువు మరణించిందనీ ప్రతాప్ పేర్కొన్నారు.

మోపిన కేసు దౌర్జన్యం, అక్రమం అనే కోర్టువారు సర్వింగరావును తీవ్రంగా మందలించారని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌కు పంపిన లేఖలో శ్రీ రెడ్డి తెలిపారు.

తనకు వ్యతిరేకమైన కరపత్రాన్ని ముద్రించాడన్న మిషతో 1982 జనవరిలో విజయకుమారి అనే ఒక ప్రింటింగ్ ప్రెస్ యజమానిని కరీంనగర్ పోలీసుస్టేషన్‌లో అక్రమంగా బంధించి ఒక రోజంతా పెట్టిన చిత్రహింసలు హృదయ విదారకమైనవనీ, ఒళ్ళంతా వాచిపోయిన శ్రీ విజయకుమార్ 15రోజులపాటు అనుపత్రిలో కదలలేని స్థితిలో పడుంటాల్సి వచ్చిందని తెలిపాడు.

గరమార్చివెలో జీవన్‌రెడ్డికి గల సర్వలెట్ సంబంధాలకు, వారిద్వారా తనరాజకీయ ప్రత్యర్థులనై సాగించిన మారణహోమాన్ని ఖండించిన తమను, తమతో పాటు మరోవదిమంది బిజెపి యువమోర్చ కార్యకర్తలను 8రోజులపాటు జగిత్యాల పోలీసుస్టేషన్‌లో నిర్బంధించి సబ్‌ఇన్‌స్పెక్టరు సర్వింగరావు. జగన్ మోహన్ రెడ్డి కలిసి కొట్టారని దీనిపై ముఖ్యమంత్రి దర్యాప్తుకు ఆదేశాలు జారీచేశారని 18మంది ఎలిసిపి కార్యకర్తలను జగిత్యాలలో అక్రమ నిర్బంధంతో పెట్టి దారుణంగా హింసించాడనీ, సర్వే వారంటు ద్వారా వారినిసీడించి కోర్టుకు హాజరు పరచగా వారినిమాసి వ్యాయిమూర్తి విస్తు పోయారని అంటూ ఇటువంటి అకృత్యాలెన్నటికో పాల్పడిన వారిపై తక్షణం కర్యలు దైకొనకపోతే సంభవించేవి అమానుష్య పరిణామాలను పోలీసుశాఖ ఉన్నతాధికారులు భాధ్యులు కాగలరన్నారు.

కాలజ్ఞాన సంగ్రహకాలం ఆవిష్కరణ

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 23: పురమందిరంలో టి. టి. డి. అర్థిక సహాయంతో గాదిరాజు పాల్కూరు (అధ్యక్షులు) అధ్యాత్మిక వికాస నిర్మాణ సంఘం, రచించి ప్రచురించిన "కాలజ్ఞాన సంగ్రహకాలము" అను గ్రంథావిష్కరణోత్సవం జడుపుతకు ఏర్పాట్లు పూర్తయినవి.

సెప్టెంబరు 29 ఆవిష్కరణ రోజు సభాధ్యక్షులుగా శ్రీ జి. సహదేవ్ (ముప్పిన్ దెర్మన్,) ఆవిష్కరణ శ్రీ డి. గోపాల్ రెడ్డి (జడ్ పి. చైర్మన్). ప్రారంభోత్సవాన్యసకులుగా, అధ్యాయ చిదుదురాజు రామరాజు (విశ్వహిందూపరిషత్తు అధ్యక్షులు) అదితర వక్తలు పాల్గొనగలరని అధ్యాత్మిక వికాస సంఘం అధ్యక్షులు లియజేశారు. (కం)

కర్నాటకవంతులకు అభినందన

గద్వాల, సెప్టెంబరు 23: ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో శ్రీ యన్. టి. రామారావుకు మద్దతునిస్తూ మన యం. ఎల్. ఏ. లకు అన్ని విధాల సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డేకు, విద్యామంత్రి శ్రీ రఘుపతికి కృతజ్ఞతలు తెల్పుతూ రెండు వేర్వేరు టెలిగ్రాంలు పంపినట్లు పట్టణ పరిషత్ కార్యవర్గ సభ్యుడు శ్రీ రామచంద్ర భట్టి ఒక ప్రకటనలో తెలిపారు. (కం)

మరో 7 రోజులు!

30	2	9	16	23
	3	10	17	24
	4	11	18	25
	5	12	19	26
	6	13	20	27
	7	14	21	28
1	8	15	22	29

ఖేతాన్ హ్యాన్‌ని ఎంతో తగ్గింపు ధరలో తీసుకోండి త్వరపడండి! ఆఖరి రోజు సెప్టెంబర్ 30.
KAN ADS 979
శ్రీ సరోజిని గ్యాస్ ఏజెన్సీస్.
మెయిన్ రోడ్. కాకినాడ-508206



కోడూరు పంచాయతి సమితి, తూర్పుపల్లి గ్రామంలో బయోగ్యాస్ ప్లాంటును పరిశీలిస్తున్న రైతు మహిళలు, మండలాధికారులు





ఆంధ్రసచిత్రవారపత్రిక
28-9-1984 సంచిక
ముఖచిత్రం: నటి విజ్జి
★ కథలు:
విధి ఒక విషనిలయం
ఇంతకంటే ఏం చేయను
గ్రీటింగ్స్
ఏమిటీ లోకం
నన్ను మినహాయించండి
★ సీరియల్స్:
శ్రావణి
ఒక అమ్మ కథ
దాగుడుమూతలు
జీవితం మైనస్ సెంటిమెంట్
వ్యాసాలు, శీర్షికలు: పిల్లలు వారి మానసిక ప్రవృత్తులు, న్యూఢిల్లీ లేఖ, ధర్మపథం, సినిమా మొ.....
పై వారమే ప్రారంభం కొత్త సీరియల్
దేదీప్య
రచన: శ్రీ కంచుమర్తి వెంకటేశ్వరరావు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకులు: 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్షినామ సం భాద్రపద బ చతుర్దశి సోమవారం

1984వ సం సెప్టెంబర్ 24 సోమవారం బ చతుర్దశి : వ, 12 34, పూ ఫ వ 1 59, వర్జ్యం రా 8 15 మొదలు 9 39 వరకు

1984 వ సం సెప్టెంబర్ 25 వ మంగళవారం, బ అమావాస్య వ 8 41, ఉ ఫ వ 10 53, వర్జ్యం వ 6 13 మొదలు 7 37 వరకు

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

శ్రీ రక్తాక్షినామ సం. భాద్రపద బ చతుర్దశి : సోమవారం



ప్రాథమిక ఆరోగ్య సంరక్షణా కార్యక్రమం-3.

భారతప్రభుత్వపు కమ్యూనిటీ హెల్త్ గైడ్ స్కీము రాష్ట్ర పూర్వమే మద్రాసు పరిసర ప్రాంతాలలో "శి ఫస్ట్—ఎయిడర్లు" స్కీమునకు మేము ప్రవేశపెట్టామని గత వారం వ్యాసంలో తెలియజేశాను

ఈ స్కీములోని శి—ఫస్ట్ ఎయిడర్లు (కమ్యూనిటీ హెల్త్ గైడ్లు) గ్రామాలలోని ఆరోగ్య సంబంధ విషయాలను పేకటించి మల్టీపర్పస్ వర్కర్లకి తెలియజేయవలసి ఉంటుంది గ్రామంలోని జనాభా వివరాలు, జనన మరణాలు అయిదు సంవత్సరాలోపు వయసు గల బాలబాలికల వివరాలు ఎవరెవరు గర్భిణులుగా ఉన్నారన్న సంగతి ఇద్దరు ముగ్గురు పిల్లలిచ్చిన ఎక్కువ ఉన్న దంపతుల వివరాలు కుష్ఠు, క్షయ మొదలయిన అంటు రోగాలతో బాధపడే వారి పేర్ల వివరాలు వారు సంక్రమణను పరిగా వాడుతున్నారో లేదో అనే విషయం మొదలైనవన్నీ వారు తమ తమ దైనందిన కర్తవ్యాల నడుమ గమనిస్తూ మల్టీపర్పస్ వర్కర్లకు తెలియజేయవలసి ఉంటుంది. ఇలా తెలుసుకున్న వర్కర్లు అవసరాన్ని బట్టి గ్రామస్థులకు తగిన సహాయాన్ని అందించవలసి ఉంటుంది మా పథకంలో ఈ శి ఫస్ట్ ఎయిడర్లందరూ పడేవయస్కులైన స్త్రీలే కావటం గమనించ దగ్గ విషయం గవర్నమెంటువారి పథకంలో విలేజ్ హెల్త్ గైడ్లు పురుషులుగా గాని, స్త్రీలుగాగాని, అయివుండవచ్చును

అదీకాకుండా ఈ రకంవారు ఏ విధంగా మామూలు పనివారు మాత్రం గారు సమాజ శ్రేయస్సు కోరే ఒక శ్రేయోభిలాషి మాత్రమే వీరు రోజుకి కొన్ని గంటలు వ్యవధికి అంటూ పనిచేయరు తమ తమ కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ వీలైనప్పుడు సైనిషయం సేకరణ చేయటం జరుగుతుంది మామూలుగా రాగల అల్ప వ్యాధులకి వారి దగ్గర అపాయం లేని ఏడెనిమిది మందులు వుంటాయి వాటిని వాడిన తాత్కాలిక ఉపశమనం కల్గుతుంది అర్ధరాత్రి విపరీతమైన తలనొప్పితో బాధపడుతూ ఉన్నవారికి సైద్యులైనా వాడేది అస్పిరిన్ మాత్రే అదే మాత్రను రోగులు ఎక్కడికీ కదలలేని సమయాలలోను, సైద్యులు లేని చోట్ల, వీరు వాడితే నష్టమేమిటి ? ఈ మినీ హెల్త్ సెంటర్ల పథకాన్ని తమిళనాడు ప్రభుత్వం 1977వ సం ఆమోదించి, మినీ హెల్త్ సెంటర్లను ప్రారంభించే నిమిత్తం సేవా సంస్థలకి ప్రతి మినీ సెంట్లరికీ సం. కి రు. 9,000 (18 000 రూ లు ఖర్చులో సగం) ఇవ్వటం ప్రారంభించారు అప్పటికే ఈ పథకానికయ్యే ఖర్చుని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ సేవా సంస్థలు 111 అనే నిష్పత్తిలో భరించాలని మేము కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా వారు 4500, 4,500 9000 అనే విధంగా ఖర్చుని ఆమోదించారు మేము మళ్లీ మినీ హెల్త్ సెంటర్ల వ్యయం పెరిగిందనీ మొత్తం ఖర్చు నిలివా 2700 రూ లనీ ఈ సొమ్మంతా కేంద్రం, రాష్ట్రం వాలంటరీ సంస్థలు సమంగా భరించాలనీ, విన్నవించగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని గత సం సెప్టెంబరు నెల మొదటి ఆమోదించింది

వారు ఆమోదించినట్లు ప్రస్తుతం తమిళనాడులోని 260 పైచిలుకు మినీ హెల్త్ సెంటర్లు కేంద్ర నుంచి 9000 రూ లు రాష్ట్రప్రభుత్వం నుంచి 9000 రూలు పొంది తాముసారో 9000 రూ లు వెచ్చించి మినీ హెల్త్ సెంటర్లను గ్రామ ప్రాంతాలలో నిర్వహిస్తున్నాయి ఈ పథకం క్రింద మరెన్నో సంస్థలు మినీ హెల్త్ సెంటర్లను ప్రారంభించడానికి విన్నవించ వచ్చినట్లు తెలియవస్తున్నది

మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఈ విధంగానే మన రాష్ట్రానికి కేంద్ర సహాయాన్ని పొంది మినీ హెల్త్ సెంట్లు ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి కృషి చేస్తారని ఆశిద్దాం

— డా కె వెంకటేశ్వరరావు

ఆయుర్వేద సుభాషితాలు

(గత సంచిక తరువాయి)

త్రికంటు కష్య బీజానాం
చూర్ణం వాక్టిక సంయుతమ్
అర్థేరేణ నవ్రహ
వం మ్రరిచేనసంయుతమ్ (సుశ్రుతసంహిత)పి

పత్రేరు కాయల చూర్ణాన్ని తేనెతో కలిపి గోపు వాలతో వాంతులాలు వాడిన మూత్ర సంబంధ రోగాలు కలిగిపోతుంది 3—6 గ్రాముల చూర్ణాన్ని గ్రహించవచ్చును

పారిభద్రానాం చూర్ణం తు
లిప్యోర వాక్టిక సంయుతమ్
అతిభాగే కృతే దోషే
క్షీరం కాంతిర్నివర్తతే (భైషజ్యరత్నావళి)

కరక్కాయ ఒలపు చూర్ణాన్ని తేనెతో సేవించిన దోషం క్రింది నైపుకు మరలుటచే వాంతి త్వరగా తగ్గుతుంది

5—10 గ్రా చూర్ణాన్ని వాడవచ్చును

దీని వలన బాగా విరేచనం కావచ్చును

గంగ్గులం క్రోష్ట్ర శీర్షక
గుడూచీ త్రివరాంభసా
క్షీరేణైరండ తైలంకా
పిబేత్ " (చక్రదత్తము)

మోకాలి కీలువాపు నొప్పి—తిప్పుతోగ, కర కాయ ఒలపు, ఉసిరికాయ ఒలపు, తాండ్ర పిలుపు వీని కషాయంలోకుద్ది చేసిన గుగ్గులును కలిపి త్రాగినచో, అవుపాలలో ఆముదాన్ని కలిపి త్రాగినను వశిస్తుంది

200 మి లీ కషాయంలో 10 గ్రా గుగ్గులును కలిపి త్రాగవచ్చును 400 మి లీ లలో 20 మి లీ ఆముదాన్ని కలిపి త్రాగవచ్చును

(సశేషం)

— ఆయుర్వేద కిరోమణి
రాజగోపాలేశ్వర శర్మ, విజయవాడ

భూతవైద్యునికి కత్తిపోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు సెప్టెంబరు 23 భూత వైద్యం ద్వారా వ్యాధులను నయం చేస్తానని చెప్పి, డబ్బు తీసుకుని మోసం చేసిన వ్యక్తి కత్తిపోట్లకు గురైన ఉదంతం తెలియవచ్చింది

ఇక్కడకు సమీపంలోని ప్రత్తిపాడుకు చెందిన శంకరయ్య అనే భూత వైద్యుడు, గుంటూరుకు చెందిన షేక్ మస్తాన్‌కు గల వ్యాధులను నివారిస్తానని నమ్మించి, రు 75 తీసుకునివారం రోజులుగా భూత వైద్యం చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు

అయితే రెండు రోజులలో నయం చేస్తానని చెప్పి వారం గడిచినప్పటికీ తగ్గకపోవడంతో తన డబ్బులను తిరిగి ఇవ్వమని మస్తాన్ భూత వైద్యుడిని నిలదీశాడు

డబ్బు తిరిగి ఇవ్వనని అనడంతో ఆగ్రహం చెందిన మస్తాన్ శంకరయ్యను కత్తితో పొడిచినట్లు పోలీసులు చెప్పారు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

"ప్రజాస్వామ్యమా ! వర్ధిల్లు-"

'వార్ కాబినెట్'

శ్రీ విజయభాస్కరరెడ్డి మంత్రివర్గానికి పాకిస్థాన్ రక్షణమంత్రి నేటి ఉపరాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్ "వార్ కాబినెట్" అని పేరుపెట్టారు కాని "వార్" లో అది పరాజయం పొందింది శ్రీ రామారావుగారి చేతిలోని కాబినెట్ ప్రముఖోద్యోగుల పట్ల వార్ కాబినెట్‌గా రూపొందింది. కాని నేటి కాబినెట్ 'దిక్ దిస్ కా సుల్తాన్ కాబినెట్'గా మారింది (మంత్రి వర్గాల జీవితంలో మాసానికి ఒకరోజు కంటె విలువ లేదనుకుంటాను)

అసెంబ్లీయా . .

అసెంబ్లీకి ఒక గౌరవముంది, ప్రజలకు దాని మీద నమ్మకముంది కాని . వేరే మయింది !

అక్కడ మైకులు పిరిగాయి, కుర్చీలు పిరిగాయి మాజీ ముఖ్యమంత్రిని (కాలక్రమంలో నేడాయన తిరిగి ముఖ్యమంత్రి అయ్యాడు)పరామర్శించిన వెంటనే విద్రోహంతో వార్తలు వ్రాసే ఆంగ్లపత్రికలు "అన్ ప్రిసిడెంటెడ్ లాంగ్వేజ్" అని వర్ణించాయి

ఒక ప్రజాప్రతినిధి శ్రీ అయింది తినగాజులు పగలకొట్టింది అంటే ఆమె ఉద్దేశ్యం అది అసెంబ్లీయా లేక వేరేదైనా ?

ఇదంతా నేను అసెంబ్లీమీది గౌరవంతోనే వ్రాస్తున్నాను సుమా !

"అవమానేందిర" పాత్ర ఎంత ?

వీటన్నిటినీ మించిన దొకటుంది.

భారత ప్రధానమంత్రి ఎన్ని అబద్ధాలైనా అతి సునాయాసంగా ఆడగలదని ప్రపంచానికి ఋజువయింది

అసెంబ్లీలను బహుశా అవసరమయితే రోక్ పట్టనుకూడా స్వజనపాటికగా మార్చగలిగినపామర్థ్యం కాంగ్రెసు(ఐ)కి ఉందని ప్రపంచానికి ఋజువయింది

భారతప్రజ జీవంగలిగిన జాతి అని ఇంకొక సారి ప్రపంచానికి ఋజువయింది

1885లో స్థాపింపబడిన భారత జాతీయకాంగ్రెసు వందసంవత్సరాలు నిండకుండానే 1984 ఆగస్టు 16న మరణించింది సెప్టెంబరు 16 దాకా ఇంకా ఆశతో శవాన్ని ఉంచారనిపించింది చివరికి దాక్టరు నిర్ణయంతో సెప్టెంబరు 16న ప్రకటన జరిగింది

ఎవరు ఎవరు ఎవరు దీనికి బాధ్యులు ?

మహాత్మాగాంధీ పేరును తన నామధేయంలో ఉంచుకున్న శ్రీమతి ఇందిరాగాంధీ ప్రముఖపాత్ర వహించింది

మిగతావారు ఈ దేశప్రజలకు అనవసరం. రావణాసురుడు, విజయభాస్కరరెడ్డి శివశంకర్ నరసింహారావు వెంకటసుబ్బయ్య రోశయ్య మదన్ మోహన్ పుల్లయ్య సుబ్బయ్య మల్లయ్య ఎర్రయ్య ఈ పేర్లు చరిత్రకెక్కవు అయిదు వేలు లేదా ఏడువేలసంవత్సరాల జాతి చరిత్రలో ఇవి పేర్లు కానేకావు

ఆంధ్రులు అఖిల భారతీయులకు ప్రజాస్వామిక సంప్రదాయాల ప్రదాతలయ్యారు

అంతకంటె కావలిసిందేముంది ? కాబట్టే ప్రజాస్వామ్యమా వర్ధిల్లు

కాని....కాని....కాని

రోటీను కాబ్రిల్లో మతోన్మాదుల కత్తిపోట్లతో ఎంతమంది అమాయకుల రక్తం ఈ నేలమీద ఒలికింది ? ఎంత మంది అమాయకులు వధ అయిపోయారు ?

దీనికి భాస్కరరావు బాధ్యత వహిస్తారా ? తంగి వారి సమాధానమేమిటి ?

ఎన్ని కోట్లరూపాయలు ఖర్చయ్యాయి ? దీనికి లెక్కలు అప్పచెప్పే రోశయ్యగారే మంటారు ?

కాబట్టే భరిత్ర దీనికి క్షమించదు

ప్రజాస్వామ్యాన్ని నేను పునరుద్ధరించానంటూ శ్రీమతి గాంధీ మళ్లీ ప్రగల్భాలు పలికితే నమ్మేటంత మూర్ఖులుగారీ ప్రజ

ఓహో ! భారత జాతీయకాంగ్రెసు ఎలాంటి మహోన్నతసంస్థ కెలాంటి దుర్గతి . ఇదే బాధ

ఇదే ఈనాడు జరిగింది కాని "రాజకీయ తారాశశాంకం 'కాదు

మన భారతంలోని శిశుపాలుడు శిఖండి మరియు చరిత్రలోని జైసింగ్‌లు, మీర్జాఫర్‌లు— వీళ్లందరి అంశలతో జన్మించిన ఒక దుష్టశక్తి వచించబడింది కాని అది "కాంగ్రెసు తల్వార్"అనే ఎడువులో పెరిగే రక్త బీజాలు'' రావణాసురుడి— ఆ విషయం మనం మరువకూడదు సుమా !

కాబట్టే ప్రజాస్వామ్యంలో ప్రజ అతి జాగ్రత్తగా ఉండాలి

ఓస్మాన్ జాగ్రత్త !

—చాణక్య

అభివందనాలు

అయ్యా ఎన్ని విపత్తులు వచ్చినా, ఎన్ని అఖండములు వేసినా ఎన్ని దుష్టశక్తులెదురైనా దేనికీ చలించక ధైర్యంతో దైవచింతనతో కార్యదీక్షను సాధించి 16-9-84 తేదీన మన విజయాన్ని పొందిన తెలుగుదేశం పార్టి నాయకులు ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు గారికి వారి నాయకత్వంలోని మంత్రులకు ఎం ఎల్ ఏ లకు మిత్రపక్ష నాయకులకు, దేశ ప్రజలకు మా అభివందనాలు తెలియజేసుకొనుచున్నాము

అంతేకాదు ఈ మహా ఉద్యమంలో న్యాయంకోసం ప్రాణాలు కోల్పోవుటకు త్యాగముద్రులకు మా జోహార్లు తెలియజేసుకొనుచున్నాము

డా॥చిక్కాల సత్యనారాయణ మిత్రబృందం హోరి (తూ॥ గో॥)

మన ప్రవర్తన

అయ్యా ఇటీవల ఆంధ్రలో సంభవించిన పరిణామాలు చూస్తుంటే ఈ తెలుగు ప్రాయాలపిలించింది గవర్నరు ఇటీవల చేసిన పని రాజ్యాంగ బద్ధమా? లేదా అన్నది తేల్చడానికి మనకు ఎంత వరకు రాజ్యాంగ బద్ధంగా ప్రవర్తించాము ? అసలు రామారావు చేసే దేమిటో? భాస్కరరావుచేయనిదేమిటో గాని, మొత్తముమీద ఆవేశంతో రామారావే ముఖ్యమంత్రి కావాలన్న దృఢ నిశ్చయంతో తిరగబడిన ప్రజాచర్యలవలన కొన్నిప్రాణాలు, అపారమైన ప్రభుత్వ ఆస్తి నష్టం జరిగింది, దీనికి ఈ జరిగిన నష్టానికి బాధ్యులు ప్రజలా, నాయకులా కేవలం ప్రస్తుతం ఏ తప్పులేని ఇందిరా కాంగ్రెసును దూషించడం కొరకు దీనిని జాతీయ స్థాయిలో ప్రచారంచేసి ప్రతిపక్షాలు చేసిన కుట్ర కాదా ? ఇదివరకు ఎన్నో విమర్శలు చేసే వెంకయ్యనాయుడు రామారావు ముఖ్యమంత్రిగా వచ్చినప్పటి నుండి అవాకులు చెవాకులు విమర్శలు ఎందుకు తగ్గించాడు? రామారావు చేసే పనులు సక్రమంగా ఉన్నాయనా ? ముఖ్యంగా రామారావు చర్యలు ఈ క్రింది అంశాలపై సరియైన జవాబులను మేధావులు సరిచూసుకుంటే అందరికీ అర్థమౌతుంది మన మూర్ఖ ప్రజల దౌర్భాగ్య పరిస్థితి

1 రామారావు అధికారానికి రాకముందు ఇందిరాగాంధీని వంశ పారంపర్య పరిపాలనటంటూ చేసిన ప్రచారం- అయిన విషయంలో ఏమైంది?

2 రామారావు ప్రవేశపెట్టిన 55 ఏళ్ళ వయోపరిమితి ఉద్యోగులకు ఏ విధంగా ఉంది? మేధావుల సేవలవసరం అంటూ కొంతమందికి 58సంవత్సరాలు పరికొందరికి 55 సంవత్సరాలు—ఎమి న్యాయం—ఇది అయిన బండువులకు, దగ్గఱవారికి అనాయాయులకు 58 వరకు పొడగించుకొనుటకు ఉద్దేశించి చేసినదిగాదా ?

3. రామారావు పూర్వపు నాయకులను ఏ మాత్రము విమర్శ చేయుటకు వనికిరాని స్వాతంత్ర్య కోసం ప్రాణాలు జీవితాలు తమ సర్వస్వం అర్పించిన నాయకులను సైతం ఒక్కొక్కసారి అయిన విమర్శించడం—దాలా ఆశ్చర్యం—కోట్లకొంది రూపాయలు సంపాదించి ప్రభుత్వం కిరుపు వరదలతో అలమటిస్తున్న ప్రజలకొరకు ఇతరులనుండి పొందటమేగాని ఒక్కపైసా దర్మంచేసిన పాపానపోలేదు

4 రామారావు స్వంత ఊరిలో 96 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని దాన్ని తనదిగా చెలామణి చేసికొంటూ పైగా అది ఆక్రమణ ఇరుగుటకు గత ప్రభుత్వాలదే తప్పుగా తేల్చుచున్నారే తప్ప—తాను ఎంత నీతాయితీపరుడో? నన్ను భావన రాలియక అందరికీ ఆదర్శప్రాయమైన సీటులో కూర్చొని తనను కొడంటూ చూడకునడం ఎంతవరకు న్యాయము

5 రామారావు ప్రభుత్వంలో ఉద్యోగాలు ఎక్కువగా ఇస్తున్నామన్న పాటతో నిరుద్యోగుల దగ్గఱ పనులు చేసిన విధంగ తమ ప్రతినిధులకు సంపాదించుకొనే పరిస్థితిని ఏర్పరచలేదా?

6 ఇక ధర్మమహాప్రభువులు తన వారికి ఎమి పనిచేయవు ఎందుకూ పనికిరానీ లేక వాళ్ళకు తమకూలంలేని పరాలపై ద్వజం ఎత్తించడం కొరకు గదా ?

విజ్ఞులు అంతా అలోచించండి భాస్కర్రావైనా, రామారావైనా సామాన్యులేమి ఒరగడు. రామారావు ప్రభుత్వము స్థాపించడం భాస్కరరావును దించడం ప్రస్తుత పరిస్థితులలో మనకే నష్టం

జి జగిరెడ్డి 628 ప్రకాశంటవున్ షిప్, మచిలీపట్నం, (కృష్ణా)

విడలాంగులు

అయ్యా రాష్ట్రంలో ఈనాడు కుంటి గుడ్డి, మూగ, చెవిటి మరియు అటు వంటి అనిటివారిసంఖ్యదాలా ఎక్కువగా వుంది వీరి సంఖ్య రోజురోజు అనేక కారణాలవల్ల ఎక్కువ కావడం కూడా మనం కళ్ళారా చూస్తున్నాము కాని ధరలు ఆకాశాన్నంటుతున్న ఈ రోజుల్లో యిటువంటి మందభాగ్యులకు కనీస జీవనోపాధిగాని, సహాయంగాని కేక ఎంతోమంది విలవిల్లాడుతూ కాపగ్రస్తుల్లా కృంగి కృశించిపోతున్నారు వీరిలో పసిపాపలు మొదలుకొని పండు ముసలివారు అవివాహిత/వివాహిత స్త్రీ పురుషులు ఉద్యోగులు నిరుద్యోగులు విద్యార్థులు కూలిపనివారు, అసలు ఏ వ్యాపకం లేక అయోమయంలో వున్న వారు మొదలయిన అనేక రకాలవారు అనేక రకాల సైకిల్యాలకు ఆటపట్టయి అలమటిస్తున్నారు

అటు కేంద్రప్రభుత్వంగాని ఇటు రాష్ట్ర ప్రభుత్వంగాని లేక వారి కనుసన్నలలో అండదండలతో పని చేస్తున్న మరే సేవాసంస్థలుగాని వీరి విషయంలో కనీసపు శ్రద్ధకూడ తీసికోవడంలేదు వీరిలో 80శాతం మంది తాడూ బొంగరం లేనివారిలా నిర్భాగ్యపు చీకట్లలో కొట్టు మిట్టాడు తున్నారు ప్రభుత్వాలకి వారిపై కనీసపు సేవా కరుణాదృష్టికూడా యింతవరకూ పడనేలేదు

పై విషయాలను దృష్టిలో వుంచుకుని యిటువంటి నిస్సహాయులకు కాపగ్రస్తులకు ఏదో ఒకరకమైన కనీసపు సహాయం అందేటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారి కనుసన్నలలో నడిచే అనేక సేవాసంస్థలను సంఘటితంగా పత్తిచేసే ఎదైనా సహాయం పొందే వుద్దేశ్యంతో "రాష్ట్ర వికలాంగుల సంక్షేమ కార్యాచరణ సమితి" అనే ఒక సంస్థను స్థాపించడం జరుగుతుంది ఇటువంటి ఆశయాలతోనే తెలంగాణా ప్రాంతంవారు జంట నగరాలు కేంద్రంగా యిప్పటికీ ఏదో ఒక సంఘం స్థాపించడం కొన్ని పదుపాయాలు పొందడంతో కృతకృత్యులు కావడం జరిగినట్టు తెలుస్తున్నది

కాని కోస్తా రాయలసీమప్రాంతాల వారికి అటువంటి సేవాసంస్థ ఏమిలేదని పిస్తుంది. అందువల్ల యింతకుముందే నెలకొల్పబడిన ఈ తెలంగాణా సోదరులను సంప్రదించి వారి బలాబలాలను కూడ తీసికుని కోస్తా రాయలసీమ ప్రాంతాల అభాగ్య కాపగ్రస్త సోదరీ సోదరులకు ఏదో ఒకరకమైన, చేతనయినంత సహాయం సంపాదించాలనే కాన ప్రయత్నంతో ఈసంస్థను స్థాపిస్తున్నాము. ఇందులో చేరడానికి వూహనెరిగిన వికలాంగులందరూ అర్హులే, అన్నిరకముల వికలాంగులూనిస్సిగ్గు భయం అనేది దరిజేరనీయకుండా పూర్తి విశ్వాసముంచి వారివారి వివరాలను పీలయినంత వివరంగా వ్రాస్తూ, ఒక ఫొటోతోపాటు, స్వంత చిరునామా వ్రాసిన 8 పోస్టు కార్డులు జతపర్చి రుశీంది చిరునామాకు పంపవలసిందిగా కోరుతున్నాము

కె రామిరెడ్డి కార్యదర్శి రాష్ట్ర వికలాంగుల సంక్షేమ కార్యాచరణ సమితి శారదరామానివాస్, 4-2-18 కిలింవారివీధి రామకృష్ణారావు పేట కాకినాడ-533001

క్రోధిత

అయ్యా అమరావతి రోడులో గోరంట్లగ్రామ సమీపాన వున్న ప్రభుత్వ జ్వరముల ఆస్పత్రికి అనేక మంది రోగులు దాలా సమాధ పరిస్థితులలో వుండి వస్తూవుండటం జరుగుతున్నది ఈ మూరములో గుంటూరు నుండి అమరావతికి ఆ రాపతి నుండి గుంటూరుకు తిరిగే ఆర్ టి సి బస్సులు, గుంటూరునుండి గోరంట్లకు లాంకు మరల గోరంట్ల లాంకుల నుండి గుంటూరుకు తిరిగే 4 సిటీ బస్సులు వున్నాయి ఈ 4 సిటీబస్సులు ఎప్పుడు చూసినా మనిషి పట్టటానికి కూడ వీల్లేకుండా క్రిక్కిరిసి వుండి తిరుగుతూ వుంటాయి యింకను ఎక్కువలసిన వ్యాసెంజెర్సువుంటే అధమగా కేడా లేకుండా నెట్టినెట్టి ఎక్కిస్తూ వుండటం నిత్యం జరుగుతున్నదే యికపోతే ఆర్ టి సి వారు బస్సులు ఖాళీగా పోతున్నప్పటికీ చెయ్యెత్తి ఆపమంటే ఆపరు అంతేకాకుండా దాలాసందర్భాలలో స్టాపులు వున్నచోటకూడ బస్సులను ఆపకపోవటం అనవాయితీ అయింది

ముఖ్యంగా, ప్రాణాపాయ పరిస్థితులలో వున్న రోగులను ఈ ఆస్పత్రికి తీసుకురావాలంటే గగనం. తీసుకు వస్తే ఈ కేసు యిక్కడకాదు గుంటూరు ప్రభుత్వఆస్పత్రికి తీసుకుని వెళ్ళమని అక్కడి డాక్టర్లు చెబితే పేళ్ళాడుతూ కళ్ళు తేలేసి ప్రాణాపాయ పరిస్థితిలో వున్న ఆ రోగులను క్రిక్కిరిసిన సిటీ బస్సులలో ఎక్కించడటమా సాధ్యపడదు ఆర్ టి సి బస్సులు ఆపరాయె! పరిస్థితి ఎట్లా వీరిగతి! ఆర్ టి సి బస్సులు ప్రయాణికులు చెయ్యెత్తి ఆపమని కోరినా ఆపకపోవటానికి కారణం ఆయాబస్సుల డ్రైవర్లు సిటీబస్సుల కాలూకు యజమానులతో గానీ సిటీబస్సుల డ్రైవర్లకోగానీ ఏమైనా లావాదేవీలు కలిగివున్నారా? అనే సందేహము కూడ ప్రజలలో కలుగుతుంది

ఆర్ టి సి అధికారులు మానవతా హృదయంతో వ్యవహరించి అమరావతి నుండి గుంటూరుకు, గుంటూరునుండి అమరావతికి వచ్చిపోయే బస్సులను ప్రభుత్వ జ్వరముల ఆస్పత్రివద్ద కొద్ది సేపు ఆపుటకు క్రమబద్ధము చెయవలసిందిగా కోరుతున్నాము

సి హెచ్ పి ఎస్ శర్మ, తదితరులు ఇండస్ట్రియల్ ఎస్టేటువద్ద అమరావతి (గుంటూరు)

ప్రమాదం

అయ్యా, మనరాష్ట్రంలో గత నెల రోజులుగా నిరంతరం కొనసాగుతున్న మానవ మారణహోమం, అస్తుల ధ్వంసం, విరసన ప్రదర్శనలూ బంద్‌లు 11వ తేదీ శాసనసభ సమావేశంతో ముగిసిపోయి శాంతియుత వాతావరణం నెలకొంటుందని గంపెడాశతో ఎదురు చూసిన ఆంధ్ర ప్రజానీకానికి నిరాశే ఎదురైంది శాసన సభ్యులకు ప్రజల బాగోగులు, రాష్ట్రాభివృద్ధి అక్కరలేదు వారు పరస్పరం పంచిపుచ్చుకొంటూ వెన్నుపోటు పొడుచుకోవడం అనేది కుట అబద్ధం 4½ మంది కలిపి 8కోట్ల ఆంధ్రులను వెన్నుపోటు పొడిచారు ప్రజలచే ఎన్నుకోబడి అదే ప్రజల ఆస్తుల నాశనానికి, మరణాలకు కారకులౌతున్నారు. కేవలం స్వార్థపూరితులై అధికార దాహంతో సభ్యత సంస్కారాలు విస్మరించి అటవిక ప్రవృత్తితో మనం నృష్టించుకొన్న ప్రజాస్వామ్యాన్ని పరంపరగా పదంపైపు నడిపిస్తున్నారు అనాటి స్వాతంత్ర్య సమర పోరాట మహాయజ్ఞంలో యిలాంటి స్వార్థపరత్వం దోటుచేసుకొని వుంటే కార్యసిద్ధి జరిగి వుండేదికాదు ఆదర్శవంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవితవ్యం తుక్కులు దింపిన విస్తరిలా తయారయ్యే ప్రమాదం గోచరిస్తోంది మన రాష్ట్రాన్ని ఏ అజ్ఞాతశక్తో రక్షించవలసిందే.

తంగడదీవి శీతారాం గణపేశ్వరం దివితాలూకా (కృష్ణా)

నొప్పి

అయ్యా ఎన్ టి రామారావును ముఖ్యమంత్రి పదవినుండి తొలగించటం అన్యాయమని అంటున్నాడు చట్టమనేది అందరికీ ఒకటేకదా, ఈనాడు ఎన్ జి వోలు రాత్రి అనుకొని ఉదయమే 68 సం॥నుండి 55 సం॥లకు తగ్గించినప్పుడు 80 వేల మంది ఉద్యోగస్తులు ఇంటికిపోలేదా? జడ్ పి ఛైర్మెన్ పదవులను ఎమి చూసి రద్దు చేసినాడు తనకు అది కారణమనేది వుందనేగా ఆంధ్రాలో వున్న 200 అనాథ శరణాలయాల గ్రాంటు రద్దు చేసినాడు ఇది అన్యయము కాదా? అంటే తాను ముఖ్యమంత్రి ఏమి చేసినా చెల్లుతుందని అంతా చేసినాడు గ్రామాధికారులైన కరణాలను రద్దుచేసి కొన్ని వేల కుటుంబాలకు హాని కలుగలేదా ఇవన్ని రద్దులు చేసినప్పుడు ఏ క్యాబినెట్‌ను సంప్రదించినాడు? ఏ మంత్రులను అధికారులతో సంప్రదించినాడు? ఏ ప్రజలను అడిగినాడు ? నొప్పి అనేది తనవాకా వస్తేకాని తెలియదు

పి రత్నమణి టీచరు సెయింట్ ఆంథోనీస్ హైస్కూలు, ఆదోని.

యుద్ధకాండ

యామిజాల ఎన్నెనాథస్వామి

85 వ సర్గ

—: సౌమిత్రి వెళ్ళనీ :—

యథాజ్ఞప్తం మహాబాహో ! త్వయాగుప్తాని సేనయం
తత్రధానస్థితం వీర ! త్వద్వాక్యసమనంతరం... 5

రఘువీరా ! నీ అజ్ఞానుసారంగా సేనాదళాలను పేర్చేరుగ ఏర్పాటుచేసి ఉండవలసే బోట కనుగిలిగి ఉండవలసిందిగా చెప్పి ఉంచడం క్షణమైనా ఆలసించక అంతా అనుగుణంగా అచరించడం అయింది

తాన్సర్వాన్ సర్వాజి విభక్తాని సమంతతః
విన్యసాయాద పాశ్చైవ యదాన్యాయం విధాగతః 6

తరువాత అయా సేనలను విభజించి వారికి తగిన నాయకులను నిర్ణయించి ఆ నాయకుల ఎన్నిక న్యాయానికి భిన్నం కాకుండా జరిపి ఆ సేనలను వారి అదుపులో ఉండదగుయింది

భూయస్తు మమ విజ్ఞాప్యం తచ్ఛ్రుణుష్వ మహాయశః
త్వయ్య కారణ సంతాపే సంతప్తా హృదయా వయమ్ 7

ఇక నేను విన్నవించవలసేది నిను ప్రతూ ! విష్కారణంగా నీవు విదారగ్రస్తుడివుకాగ మేమందరం విచారంతో మనసులు మరిగి ఎమి చెయ్యాలో తోచని స్థితిలో పడివలసి వచ్చింది

త్యజ రాజ్యమిదం శోకం యథ్యా సంతాపమా గతం
తదియం త్యజ్యతాం చింతా శత్రుహర్షవర్ధనీ 8

నీకు వచ్చిన ఆపద యథార్థమైనదికాదు అది కపట కృత్యం కనుక ఈ విచారాన్ని విడిచిపెట్టు ఇప్పుడు నువ్వు విచారిస్తూ కూర్చుంటే అది శత్రువులకు ఆనందమవుతుంది (పగవారిని బలిష్ఠులను చేస్తుంది నీ విచారం)

ఉద్యమః క్రియతాం వీర ! హర్ష స్సమువపే వ్యతాం
ప్రాప్యవ్యాయదిపేసీతా హంతవ్యాశ్చనికాదణః 9

రాక్షసులను దండించి నీ భార్యను తెచ్చుకోవాలనీ ఉంటే దానికి తగిన సన్నాహం ఉత్సాహం అవలంభించాలి.

(ఏడుస్తూ కూర్చుంటే నీ రాజ్యానికి మచ్చ నువ్వే ఏడుస్తూ కూర్చుంటే ఇక నీ కోసం ఎవరు ముందుకి వస్తారు.)

[సశేషం]

దినఫలం

24-9-1984 సోమవారం శు॥ సం॥ 1906- ఆశ్వయుజం-2

* మేషం : మాటకు సంయమంలోగాని, వ్యాపారంలోగాని విజయ పెరగటం గమనిస్తారు. అనుకోకుండా మాతన వ్యాపారం అభివృద్ధినందగలదు ఆరోగ్యమందు హాయి చిక్కుతుంది.
* వృషభం : పాటివారితో పోటీ పడవలసిన పరిస్థితులుంటాయి. విద్యారంగంలో పెంపు కనిపిస్తుంది. అనుకొనని విధానాన ధనలబ్ధి ఏర్పడుతుంది
* మిథునం : వైజ్ఞానికంగా రాజకీయంగా మీకు హోదా పెరగుతుంది సభారంగాన మీ అంతస్తు పెరిగే అవకాశమున్నది. మిత్రుల వలన ఒకానొక విషయమున మేలు సంభవం
* కర్కాటకం : రాజకీయంగా మీకు పేరు ప్రతిష్ఠలు రానున్నవి. అధికారులవలన జరుగవలసిన పనులు మరింగా నెరవేరనున్నవి. ఇదివరకటి యిబ్బందులు క్రమంగా తొలగిపోతవి.
* సింహం : విలువగల వస్తుసామాగ్రి సేకరించుకొనగలరు. పాటివారితో పోటీ హెచ్చుతుం గమనింపదగిన అంశం.
* కన్య : వ్యాపారానుకూల్యత రాజకీయ రంగాన పెంపు ప్రయాణ మూలకంగా అనుకూలత చేకూరగలదు దాంపత్యంకి క్రియవిక్రియములందు లాభిస్తుంది
* తుల : తుల రాశ్యం మిత్రం దూరప్రాంతాలకు ప్రయాణించుటకు అవకాశమున్నది విరోధి వర్గీయులు లొంగుదలు కాగలదు. మాతనాంశాలు గ్రహిస్తారు
* వృశ్చికం : మీకు గల వ్యవహార జ్ఞానం విస్తృతమవుతుంది. విశిష్ట వస్తువులు

17 "మరి.... అప్పుడప్పుడిక్కడికి రావేరానన్న అంత గొడవచేశావుగా!" అనబోయి బలవంతంగా ఆపుకుంది రామలక్ష్మి.

ఓ వారంరోజులుంది, అమె వెళ్ళిపోయింది.

* * * *

ఆరోజు పాలేరుకు జ్వరంగా ఉందని పనిలోకి రాలేదు. మందిమీళ్ళయి పోతే....మధ్యాహ్నం మూడుగంటలప్పుడు బిందెతీసుకుని చెరువు వెళ్ళింది విమీల.

అపేళప్పుడక్కడ సాధారణంగా ఎవరూ ఉండరు. దూరంగా.... చెరువు గట్టుకిందున్న పొలాల్లోనుంచి రైతుల మాటలూ, కూలీల పాటలు గాలిలో తేలి వచ్చి స్పష్టా స్పష్టంగా వినిపిస్తున్నాయి.

బిందెతో నీళ్ళపైన అటూఇటూ కదుపుతోంది. విమీల.

ఆ ఒంటరితనం.... ఎదురుగా నీళ్ళు.... చెరువుగట్లుమీదున్న చెట్లుపైన పక్షుల కిలకిలలు....

థ్రిల్లింగ్‌గా ఉన్నదామెకు.

స్నానం చెయ్యాలనిపిస్తోంది నీళ్ళు చూసినప్పుడల్లా ఇలాగే అనిపిస్తుంది చాలాసార్లు స్నానంచెయ్యటం ఓ అలవాటామెకు. వేళాపాళా లేని స్నానాలేమిటని మావమ్మగారు విమర్శించినా లెక్కచెయ్యదు. నెమ్మదిగా చెరువులోకి దిగింది విమీల.

తీరుబడిగా స్నానం చేశాక, ఒడ్డుకొచ్చి, చీర మోకాళ్ళ దగ్గర పైట దగ్గరా గట్టిగా పిండి, పరిగ్గా చేముకుని, నీళ్ళు బిందెలో నింపి, పైకి లేవబోతోందామె ...

"హలో నీలా ...."

అదిరిపడి తలపైకెత్తి, చిట్టేపురాల్లా చిలబడింది,

అతను .... రాజా !

ఎప్పుడొచ్చాడు !!

"పనొచ్చి రెండు గంటలయింది. దేవిగారి దర్శనం లభిస్తుందేమోనని మేడమీద గది కిటికీకే అంకితమైపోయాను. విసుగెత్తి ఇలా కొలంపోకి బయల్దేరుదుంటే .... అదృష్టం ! కాలాత్తగా నా దేవత ఇక్కడ ప్రత్యక్షమయింది" అనే ముఖంలోకి చూడగా చూస్తూ మృదువైన స్వరంతో అన్నాడు రాజా.

సంతోషంతో నాట్యం చెయ్యాలనిపిస్తోంది విమీలకు. రాజాని పట్టుకుని గిరగిరా తిప్పెయ్యాలనిపిస్తోంది. అతని కోసం కనెంతగా ఎదురుచూస్తోందో.... అతను తన హృదయాన్నెంత గాఢంగా ఆక్రమించుకున్నాడో .... అతని చెవి దగ్గర గుసగుసగా చెప్పాలనుకుంది.

కానీ .... ఏదీ చెయ్యలేకపోతోంది. శిలలా నిలబడింది.

తడిసిన చీరతోనుంది స్పష్టంగా కనిపిస్తున్న అమె ఒంటి ప్రతి ఒంపునూ అతని కళ్ళు నిశితంగా దుట్ట పక్కన గుండెల దగ్గర ఆగిపోయాయి.

ఆ కళ్ళలో కోరిక అమెను కాల్చేస్తోంది ....

ఆప్రయత్నంగా పైట సర్దుకుంటున్న అమెను చూసి కొంటెగా నవ్వాడు రాజా.

మరింతగా సిగ్గుపడిందామె. కొమ్మలచాటున ఒదిగి ఒదిగి మురిపిస్తున్న అందమైన పువ్వులా ఉంది ! అనుకుంటున్నాడతను.

"నీలా .... " అతని కుడిచేతి వేళ్ళు అమె గడ్డాన్ని మృదువుగా కాశాయి.

నీలా .... నీలా అనే పిలుపు వీణా నాదంలా మారి, ప్రకృతిలో కలిసి తనను నిలువెల్లా పులకరింప చేస్తున్న అనుభూతి పొందుకోంది విమీల ....

"నాతో మాట్లాడవా ? నీ మనసేమిటో నాకు చెప్పవా ? ఇంత దూరం పిచ్చివాడిలా నీ కోసం పరుగెత్తుకురావటం .... నా తప్పంటావా ? చెప్పు నీలా ప్లీజ్ నువ్వు నాదానివే కదూ ? బానుమ నీలా...." అతని స్వరం లాలనగా.... బ్రతిమాలుతున్నట్లుగా ఉంది.

దూరంగా వినిపిస్తున్న మాటలు క్రమక్రమంగా దగ్గరవుతాగాయి.

"ఎవరో వస్తున్నట్టున్నారు. వెళ్ళిపొంది" నీళ్ళ బిందె బుజంమీద పెట్టుకుంటూ ఖంగారుగా అన్నది విమీల.

"పనోళ్ళవాళ్ళు పట్టణానికి వెడుతున్నారు. ఏదో పైపులో నువ్వొకపారి రాపోలూ. నీతో చాలా మాట్లాడాలి. కాదనకు ప్లీజ్ ! ఎదురుచూస్తుంటాను" అనేసి గబగబా వెళ్ళిపోయాడు రాజా. ఇంటికొస్తూ అనేకసార్లు తలిచినదంతా అవుతుంది విమీల. బిందె దింపి, కొంచెంసేపు పడుకుంటేనేగానీ ఆ అలసట తగ్గేలా మెతు.

సాయంత్రం వంట చేస్తున్నంతసేపూ ఒకటే ఆలోచనలు .... వెళ్ళాలా వద్దా అని. మనసు మనసులో లేదు.

వెడితే .... ?

ఎవరికైనా తెలుస్తుందేమో! అమ్మో! ఇంకేమైనా ఉందా ?

పట్టుబడితే బావిలో దూకాల్సిందే ....

వెళ్ళకుండా మానేస్తే ?

రాజాకి కోపమొస్తుంది. ఇంకెప్పుడూ తన కోసం రాడు.

పోనీ ?

ఊహుఁ ! తనవల్ల గల అరాధనంతా గొంతులో నింపుకుని "ఆదేపి" రావూ ! నా కోసం .... ప్లీజ్" అంటున్న అతని స్వరం మత్తుచల్లుతున్నట్లుగా ఉంది. వశీకరణ మంత్రంలా పనిచేస్తూ తనని అతనివేపుకు లాక్కెడుతోంది.

ఈ ఆకర్షణను జయించటం తనకు సాధ్యంకాదు.

ఎలాగో అలా ఒక్కసారి .... ఈ ఒక్కసారే. ఇంకెప్పుడూ వెళ్ళదు. ఆ ప్రలోభాన్నుంచి తప్పించుకోటం అమె తరం కాలేదు. చివరకు.... వెళ్ళాలనే నిశ్చయించుకుంది.

ఇహ మొదలు .... కోరిక, భయంతో కూడిన భయంకరమైన టెన్షన్ ....

రామచంద్రం ఊరెళ్ళాడు. బహుశా .... రాత్రికి రాడు.

ఒక అరగంట ఉంది వచ్చేస్తేపరి

మనసులు ఇంటికి దొడ్డివేపునుంచికూడా గుమ్మం ఉంది. గడియ ఇటు వేపునే ఉంది.

జాకెట్టులు కోసే పెద్దదండ కట్ట జడలో పెట్టుకుంది. గులాబీ రంగు పెత్తని పెంటగిరి చీరకట్టుకుంది. మెడలో, చెవులకు, చేతులకు ముత్యాల నగలు పెట్టుకుంది.

నిలువుటద్దంలో చూసుకుంటుంటే తనకి తనే ముద్దొస్తున్నట్లుంది విమీలకు. (ఇంకా వుంది)

విశ్వవిద్యాలయం స్థాయి పాఠ్యగ్రంథాల ప్రచురణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 23 : విశ్వవిద్యాలయాలకి అవసరం అయే పాఠ్య గ్రంథాలు మనవారు ఎక్కువగా రచించేందుకు ప్రోత్సహించాలని ఈ పాఠ్య గ్రంథాల ప్రచురణ భారతదేశంలో ఎక్కువగా సాగాలని, ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్—చాన్సలర్ ప్రొ. కె. రామకృష్ణారావు సంచలన ఇచ్చారు. కేంద్ర విద్య, సాంస్కృతిక మంత్రిత్వశాఖ, రాజా రామమోహనరాయ్ జాతీయ విద్యా సంస్థలు కేంద్రం వారూ కలసి ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన విశ్వ విద్యాలయం స్థాయి పాఠ్య గంథాల ప్రదర్శనకి సెప్టెంబరు 19 న ప్రొ. రామకృష్ణారావు ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రదర్శనలో మేనేజ్ బుక్ ట్రస్టు వారు, కేంద్ర విద్యా సాంస్కృతిక శాఖవారు, కొందరు విద్యావేత్తలు స్వయంగా ప్రచురించినవి, అమెరికా, బ్రిటన్, రష్యా దేశాల సహాయంతో ప్రచురణ అయిన ఇంగ్లీషు, హిందీ కొన్ని తెలుగు గ్రంథాలు వున్నాయి.

ప్రొ. రామకృష్ణారావు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, విదేశాల నుంచి పాఠ్య గ్రంథాలు దిగుమతి చేసుకోవడం వలన కోట్ల కొంటే ధనం విదేశాలకి పోతోందని విదేశ ప్రచురణల ధర చాలా ఎక్కువగా వుంటుందని, ఈ కారణంగా భారతీయులు వ్రాసిన పాఠ్య గంథాలు భారతదేశంలోనే ముద్రించి, భారతదేశంలోనే ప్రచురించడం అవసరం అని, అన్నారు. భారతదేశంలో ప్రచురించే పాఠ్య గ్రంథాలకి విదేశీ పరి పూర్ణత సంతరణలో నాణ్యత వుండడం చాలా అవసరం అని కూడా ప్రొ. రామకృష్ణారావు అన్నారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ ఎస్. గోపాలకృష్ణా రెడ్డి ప్రసంగిస్తూ ప్రాంతీయ భాషల్లో— ముఖ్యంగా తెలుగులో— పాఠ్య గ్రంథాల రచన, ప్రచురణ అభివృద్ధి అవాలని, సలహా ఇచ్చారు. ముద్రణలోనూ విషయ స్థాయిలోనూ నాణం చాలా అభివృద్ధి సాధించవలసి వుంది, అని కూడా శ్రీ గోపాలకృష్ణ రెడ్డి సలహా ఇచ్చారు. సమావేశ ప్రారంభంలో యూనివర్సిటీ ప్రధాన లైబ్రేరియన్ శ్రీ వెంకటరత్నం స్వాగత వచనాలు పలికారు. శ్రీ విజయ్ గోవిందర్ గ్రంథ ప్రదర్శన వివరాలు తెలియచేశారు. డా. ఎ. ఎస్. కృష్ణా మెమోరియల్ లైబ్రరీలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.

బలహీనవర్గాల వారికి ఋణాల పంపిణీ

కాకినాడ, సెప్టెంబరు 23: సెప్టెంబర్ 18వ తేదీన తిమ్మాపురంలోని సహకార బ్యాంకు ఏర్పాటు చేసిన ఒక సభకు కాకినాడలోని ప్రిన్సిపల్ ఎకౌంట్స్ జడ్జి శ్రీ ఎస్. ఎస్. రత్నప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 42వేల రూపాయల ఋణాలను బలహీన వర్గాలకు చెందిన 24 మందికి పంపిణీ చేశారు.

స్వయం ఉపాధి కార్యక్రమాలలో ఆత్మనిర్భరాన్ని సంపాదించుకుని, పొదుపు చేసే అలవాట్లను అలవరచుకుని, తీసుకున్న ఋణాలని సకాలంలో తిరిగి చెల్లించవలసిందిగా ఆయన ఋణగ్రహీతలకి ఉద్బోధించారు. సంచార బ్యాంకుల ఏర్పాటు ప్రాధాన్యతను గురించి ఆయన నొక్కి చెప్పారు.

పైకిళ్లను, రిక్షాలను, ఎద్దుబండ్లను, లాంచీ పరికరాలను, కిరాణా దుకాణాలు ప్రారంభించేందుకు చిన్న వ్యాపారులకు సహకారం ఆయన పంపిణీ చేశారు.

సామర్లకోట బ్రాంచి డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ వై. హనుమంతరావు ఈ సభకు అధ్యక్షత వహించారు. సమాజంలోని బలహీన వర్గాలవారికి ఋణాలను అందజేసేందుకు సహకారబ్యాంకుకు ఆయన తమ కృతజ్ఞతలు తెలిపారు. తీసుకున్న ఋణాలను తీసుకున్నవారిని ఆయన కోరారు.

కాకినాడలోని కాప్కోబేన్ బ్యాంకు మేనేజర్ శ్రీ ఎస్. రామకృష్ణయ్య, తిరువూర ఇంటర్నేషనల్ హోటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రవికిరణ రావు, శ్రీ ఎస్. సత్యనారాయణ ఈ సందర్భంలో ప్రసంగించారు.

తిమ్మాపురం సహకారబ్యాంకు మేనేజర్ శ్రీ డి. వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు. (క)

చిత్తూరులో రామచంద్ర బృందావన నిర్మాణం

చిత్తూరు, సెప్టెంబరు 23: స్థానిక మధ్వ సంఘ కార్యవర్గం ఇటీవల శ్రీమతి సుశీలా ఆర్.దేవర్ అధ్యక్షతన సమావేశమయింది.

చిత్తూరులో రామచంద్రస్వామి బృందావనం రు. 1.50 లక్షలతో నిర్మించడానికి చర్చించి నిర్ణయించింది. శ్రీ మురళీమోహన్ దాస్, శ్రీ ఆర్. శ్రీనివాసరావు, శ్రీ బి. ఎస్. మాధవరావు, శ్రీ డి. పి. రాజారావు జట్టులో పాల్గొన్నారు.

దీనికై విరాళాల సేకరణకి కార్యదర్శి కుప్పుస్వామిని అధికారం ఘనా నిర్ణయించారు.

రాజ్యలక్ష్మికి చల్లగల్ల చారిటీస్ బహుమతి

రామచంద్రపురం, సెప్టెంబరు 23 : పట్టణస్థాయిలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలో ప్రథమ స్థానాన్ని సంపాదించిన కుమారి గూడపల్లి రాజ్యలక్ష్మికి "చల్లగల్ల చారిటీస్" వారు అందచేసిన 300 రూపాయల నగదు బహుమతిని, ప్రశంసాపత్రాన్ని శ్రీ రెడ్డి కృష్ణా నంద చౌదరి అందచేశారు. ద్వితీయస్థానం సంపాదించిన కుమారి వీణాకైస్ కూడ బహుమతి పందుకొన్నది.

ఇక్కడి జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలో జరిగిన ఈ బహుమతి ప్రదాన సభకు స్థానిక రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ కర్రి రామమోహన రెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టరు ఎస్. భాపిరెడ్డి ప్రసంగించారు.

ముందుగా ప్రధానోపాధ్యాయిని శ్రీమతి బి. కుసుమకుమారి స్వాగతం పలికారు. 7వ తరగతిలో, పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన కుమారి సుశీలక్ష్మికి డాక్టర్ గాడేపల్లి గోపాలకృష్ణ బహుమతిని అందచేశారు. సభానంతరం చిరంజీవులు శ్రీలక్ష్మి, పూర్ణిమ, రవిచంద్రిక, రాధిక పద్మ ప్రభృతులు నృత్య ప్రదర్శన జరిగింది. (క)

శ్రీ జూలకంటికి మంత్రిపదవి?

నూజివీడు, సెప్టెంబరు : 23 : రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ అధ్యక్షుడు, గన్నవరం శాసన సభ్యుడు శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డికి మంత్రి పదవి నిస్తారని ఇక్కడి విశ్వసనీయంగా తెలిసింది.

శ్రీ నాగిరెడ్డి మంత్రివర్గంలో రాజారావు కుటుంబంలో ఉన్నవుడు ఆయనవర్గంలోనే ఉండి, ఆయనకు బలపరిచారు.

ప్రస్తుత మంత్రివర్గంలో గుంటూరు జిల్లాకు ప్రాతినిధ్యం లభించలేదు. గుంటూరు జిల్లాలో రాజారావుకు బలపరిచే శాసన సభ్యుల్లో ప్రముఖులు, సీనియర్ నాగిరెడ్డి.

పల్నాడులో గల రెండు విధానాలకు వర్గ శాసన సభ్యులలో మాజీమంత్రి శాసన సభ్యుడు శ్రీ కుమ్మరావు నాదెండ్లకు బలపరచగా, గురజాల శాసన సభ్యుడు శ్రీ నాగిరెడ్డి రాజారావుకు బలపరచుకున్నారు. ఇందుకలకే రాజారావు నాగిరెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించడానికి నిర్ణయించి కొన్నారని ఇక్కడి తెలుగుదేశం సన్నిహిత వర్గాల వారి ద్వారా తెలిసింది.

తపారి జరిపే మంత్రివర్గ విస్తరణలో పల్నాడువారికి మంత్రి పదవి విచ్చి, పల్నాటి అభివృద్ధికి పాటు పడేటట్లుగా చేయాలని ఆ ప్రాంత ప్రజల సమస్యలు మంత్రి శ్రీ రాజారావుకు కోరుతున్నారట. (క)

కందుకూరు స్టేట్ బ్యాంకు బ్రాంచి రజతోత్సవ వేడుకలు

కందుకూరు, సెప్టెంబరు 23: స్థానిక స్టేట్‌బ్యాంకు బ్రాంచి ఈనెల 14 సమోయ భవన సముదాయంలో రజతోత్సవ వేడుకలు జరుపుకొంది.

బాట సభకు స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి. విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించగా, స్టేట్ బ్యాంకు ప్రధాన కార్యాలయం ప్రజా సంబంధాల విభాగం విభిన్నరకాల కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

బ్యాంకు చీఫ్ రీజినల్ మేనేజరు శ్రీ కె. శంకరనారాయణ రజతోత్సవ జ్యోతి వెలిగించారు. ఈ బ్రాంచిలోనే సమావేశం 18 సంవత్సరాలు పనిచేసి పదవీ విరమణచేసిన శ్రీనిరంజాద్రి సత్యనారాయణను శ్రీ శంకర్ నారాయణ్ సన్మానించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో విజయాన్ని సాధించిన వారికి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ డి. యస్. ఎస్. ఎస్. మూర్తి బహుమతి ప్రదానంచేశారు. ప్రాంతీయ అధికారి రామరాజు, స్థానిక బ్రాంచి మేనేజరు శ్రీ నాగరాజారావు తదితరులు పాల్గొన్నారు. సభానంతరం సిబ్బంది, పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. (క)

మండపేట పుగాకు వర్తక సంఘం

మండపేట, సెప్టెంబరు 23 : స్థానిక పుగాకు వర్తక సంఘం శ్రీ ఏకుల సత్యనారాయణ గృహంలో సంఘ అధ్యక్షులు శ్రీ సూరపురెడ్డి సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగింది. ఈ క్రింది కార్యక్రమాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ ఏకుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ పులగాల వరకయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ అడపా రామారావు, సహాయ కార్యదర్శులు శ్రీ బండారు బాబూరావు, శ్రీ మరోతి కృష్ణ, కోశాధికారి శ్రీ సిద్దాంతుల బాబూరావు, శ్రీ వై. సోమరాజు, శ్రీ బి. వీరరాజు శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ కె. వీరరాజు, శ్రీ జి. మరిడయ్య, కార్యవర్గ సభ్యులు.

శ్రీ ఎస్. ప్రకాశరావు శ్రీ కె. భీమరాజు శ్రీ డి. రామచంద్రరావు, శ్రీ వై సత్యనారాయణలు ప్రసంగించారు.

శ్రీ అడపా రామారావు వందన సమర్పణ చేశారు. (వి)

నారాయణరావు దొరకు హెమ్‌గార్డ్సు పతకం

విజయవగరం, సెప్టెంబరు 23 : అతి మామూలైన సేవచేసే హెమ్‌గార్డ్సుకు పౌర రక్షణ సిబ్బందికి రాష్ట్రపతి అవార్డు క్రిందయిచ్చే పతకానికి విజయవగరం హెమ్‌గార్డ్సు కంపెనీ కమాండర్ శ్రీ బి. నారాయణ రావుదొర ఎంపికయ్యారు. భారత ప్రభుత్వ దేశీయాంగశాఖ నుంచి శ్రీ నారాయణరావు దొరకు అందిన ఒక సమాచారం ద్వారా ఈ విషయం తెలిపింది.

శ్రీ నారాయణరావు దొర 1963 సంవత్సరం ఆగస్టునెలలో విజయవగరం హెమ్‌గార్డ్సు సంఘంలో హెమ్‌గార్డుగా చేరి, ఆరు శిబిరాలను నిర్వహించి, 60 కి పైగా బందోబస్తు విధులలో పాల్గొన్నారు. శాంతి భద్రతల నిర్వహణలో అసమాన్య సేవలను అందజేశారు. 1962వ సంవత్సరం నుంచి 1974వ సంవత్సరం వరకు 12 సంవత్సరాల పాటు డస్ట్‌బిన్స్ బెంచి మేజిస్ట్రేట్ ఎన్నికల అధికారిగా శ్రీనారాయణరావు దొర వ్యవహరించారు. 1976 సంవత్సరం నుంచి 1981 సంవత్సరం రకు సెకండ్ క్లాస్ ప్రత్యేక జుడిషియల్ మేజిస్ట్రేట్‌గా పని చేశారు. 1983 సంవత్సరం నుంచి 1984 సంవత్సరం ఆగస్టువరకు తిరిగి విజయవగరం సిటీ క్లబ్ గౌరవకార్యదర్శిగా పని చేశారు. 1957 సంవత్సరం నుంచి విజయవగరం జిల్లా క్రీడామండలి సభ్యుడిగాను విజయవగరం జిల్లా స్కౌట్ సంఘ అధ్యక్షుడుగాను శ్రీ నారాయణ రావుదొర వ్యవహరిస్తున్నారు. రాష్ట్రపతి అవార్డుకు ఎంపికయిన సందర్భంగా ఆయన తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. (క)

శ్రీకాకుళం జిల్లా తెలుగుయువత కృతజ్ఞతలు

శ్రీకాకుళం, సెప్టెంబరు 23: శ్రీ ఎన్.టి. రామారావుకు మద్దతుగా నిలిచిన కాంగ్రెసేతర ప్రతిపక్ష పార్టీలకు, మోటార్ వర్కర్స్ సంఘం, కళాసీవనిలాల సంఘం స్టీల్ వ్యాపారస్థుల సంఘం, బస్సు ఆపరేటర్స్ సంఘం సినీ ఎగ్జిబిటర్స్ సంఘం, టాక్సీ వర్కర్ల సంఘం, రిక్షా వర్కర్ల సంఘం వివిధ, విద్యార్థి సంఘాల వారికి, ప్రజలకు, పత్రికల వారికి ఆయన తన కృతజ్ఞతలను తెలియజేశారు.

జిల్లా తెలుగుయువత కన్వీనర్ శ్రీ డి.రామకృష్ణ పట్నాయక్ పరవన్నపేట నుంచిఒక ప్రకటన చేస్తూ శ్రీ ఎన్. టి. రామారావు తిరిగి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలను చేపట్టడం తెలుగు ప్రజల విజయమని అభివర్ణించారు. వెన్నుపోటు పొడిచిన వారిని ఎటువంటి పరిస్థితులలోను పార్టీలోకి తిరిగి చేర్చుకోరాదని ఆయన శ్రీ ఎన్. టి. రామారావును కోరారు.

జిల్లా తెలుగుయువత కన్వీనర్లు శ్రీయుతులు రామకృష్ణ పట్నాయక్, ఏ. యు. ఎన్. అవార్యులు, బి. వెంకట రమణ రెడ్డి ప్రజాస్వామ్య పరిరక్షణకోసం జరిగిన ఆందోళనలో పాల్గొని సహకరించిన వివిధ పార్టీల వారికి, సంఘాల వారికి,సంస్థలవారికి తమ కృతజ్ఞతలుతెలిపారు.

శ్రీ ఎన్. టి. రామారావుకు మద్దతుగా నిలిచిన శ్రీకాకుళంజిల్లాకు చెందిన శాసనసభ్యులు శ్రీయుతులు తమ్మినేని సీతారాం, ఎన్. ప్రభాకరరావు, తులసీనాయుడు, రిడ్డి .వి. కృష్ణారావు శ్యామలరావు,ఎన్. గోపాలరావు, ఎర్రంనాయుడు కె. వెంకటరావు, శ్రీమతి ప్రతిభా భారతీలకు వారు తమ కృతజ్ఞతలను తెలిపారు.

ఎటువంటి ఒత్తిడులకు లొంగక శ్రీ ఎన్. టి. ఆ . శిబిరంలోనే ఉన్న శ్రీ టి. తులసీ నాయుడును తెలుగుయువత కన్వీనర్ శ్రీ కె.టి. కుమార్ అభినందించారు. (క)

పాతగాళ్ల తరుగుబాటుపై పరిశోధనా ప్రాజెక్టులు

కావలి, సెప్టెంబరు 23: విత్తూరు మండలంలో పాతగాళ్ల తిరుగుబాటు అనే పరిశోధనాంశంపై యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్‌వారు కావలి జవహర్‌భారతి కళాశాలలోని చరిత్ర అధ్యాపకులు శ్రీ డి. సుబ్రహ్మణ్య రెడ్డి పరిశోధనా ప్రాజెక్టుతోపాటు ఐదువేల ఐదువందల సొమ్మును మంజూరు చేశారు.

శ్రీ సుబ్రహ్మణ్య రెడ్డి ప్రస్తుతం పి. హెచ్. డి. డిగ్రీకి కుటుంబ పరిశోధన చేస్తున్నారు.

ఖండవిల్లలో పోస్టల్ సిబ్బంది నిరసన

ఖండవిల్లి, సెప్టెంబరు 22 : ఖండవిల్లి కామారు, కాకరపర్రు, పెరవలిలోని పోస్టల్ కార్యాలయాలు, వాటి బ్రాంచీ కార్యాలయాలలో పనిచేసే పోస్టల్ అదనపు శాఖ ఉద్యోగులు, పోస్ట్‌మెన్ సిబ్బంది సెప్టెంబరు 19వ తేదీ జరిగిన పోస్టల్ సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. తమ కోర్కెల పరిష్కారాన్ని కోరుతూ వారు విధులకు హాజరు కాలేదు. పోస్టల్ తపాలాలు బట్వాడా కాలేదు. (క)

రాజకీయాల ప్రభావం మతంపై ఉండరాదు

తెనాలి, సెప్టెంబరు 23: ఈ నెల 15 నుండి 17 వరకు తెనాలి గీతా మందిర్‌లో భగవాన్ శ్రీకృష్ణ చైతన్య మహాప్రభు 5వ శత జయంతి ఉత్సవాలు జరిగాయి.

మాయాపూర్ చైతన్యమఠం, శ్రీ గౌడీయ మఠం, ప్రభాకల్యాదర్శి శ్రీమతి మహారాజు తమ బృందంతో కలిసి విచ్చేశారు. వారు 3 రోజులు చేసిన ఉపన్యాసాలు విశేషంగా ప్రజలను ఆకర్షించి ఆధ్యాత్మిక చింతన కలిగేట్లు చేశాయి.

శ్రీ కృష్ణ చైతన్యప్రభు సంకీర్తనం శ్రీకృష్ణ నామ సంకీర్తనం. భారత దేశంలో జన్మించి మంచిచేసి అత్యున్నత స్థితిని పొందినవారు తిప్పుకొనుటకు మంచిని చేస్తారు. ప్రజలకు శ్రీకృష్ణ చైతన్యభావం కలిగించటమే మన జీవిత పరమావధి అని స్వామీజీ ప్రచారించారు.

రాజకీయ ప్రభావం మతంపై పడ కూడదు అనివారు నిర్ద్వంద్వంగా అన్నారు.

జాతి శీలము, నాగరికతలు మత సామరస్యంపై ఆధారపడి ఉంటాయి. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించేది మతమే. మతంచేతలదుపు చేయబడని రాజకీయాలు జాతిని జీవనాన్ని చిన్నాభిన్నం చేస్తాయి అని స్వామీజీ తమ ఉపన్యాసాలలో పేర్కొన్నారు.

ఉపన్యాసాల అంతరం శ్రీకృష్ణనామసంకీర్తన భజనలు కొనసాగాయి.

ఇక్కడ నుండి స్వామీజీ జగన్నాథపేటకు వెళ్ళి తరువాత తిరువంలో 3 రోజుల కార్యక్రమంలో పాల్గొంటారు.

దూబచెర్లలో వనమహోత్సవం

ఏలూరు, సెప్టెంబరు 23 : ఇక్కడికి 40 కిలోమీటర్ల దూరంలోని దూబచెర్ల గ్రామంలోని గాంధి కాలనీ వద్ద పల్లెజెర్ల స్టేట్ బ్యాంకు, తాడేపల్లిగూడెం రోటరీ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన వన మహోత్సవం జరిగింది. స్టేట్ బ్యాంకు రీజనల్ మేనేజరు శ్రీ పి. వి. రమణ ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అయన తమప్రసంగంలో, దేశంలో 6600 స్టేట్‌బ్యాంకు బ్రాంచీలు ప్రజలకు తమ సేవలను అందచేస్తున్నాయని, సంక్షేమ, కార్యక్రమాలలో తమ భాగం పంచుకుంటున్నాయని పేర్కొన్నారు.

బ్యాంకులు వ్యాపార దృష్టితో గాకుండా ప్రజల డబ్బును సక్రమంగా వినియోగించి సామాజిక దృష్టితో పని చేయాలన్న భావాన్ని అయన వ్యక్తపరిచారు. స్వచ్ఛంద సేవాసంస్థల సంక్షేమ పథకాలను చేపట్టినట్లయితే వాటి జిల్లాలోని స్టేట్ బ్యాంకు బ్రాంచీలు ఆర్థికపరమైనవాని చేయగలదని ఆయన హామీ ఇచ్చారు.

హరిజనవాడలో కొబ్బరి మొక్కల నర్సరీ

పల్లెజెర్ల పంచాయితీ సమితి సహకారంతో రోటరీ క్లబ్ హరిజనవాడలో నాటేందుకు 400 కొబ్బరి మొక్కలను నర్సరీ చేసిన సందర్భంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది.

దూబచెర్ల సర్పంచ్ శ్రీ పి.హెచ్. గోపాలరావు సభకు అధ్యక్షత వహించారు. సహకార సంస్థ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ జి. మోహనరావు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, వరుసగా 6500 రూపాయలు, 1800 రూపాయల మేరకు యూనిట్ వ్యయంతో రెండు పథకాల ద్వారా జిల్లాలో చెట్లు పెంచడాన్ని తమ సహకార సంస్థ చేపట్టినట్లు తెలిపారు. మామిడి మొక్కల పెంపకం పట్ల శ్రద్ధ చూపే పెద్దాయన్లు కులాలకు చెందిన పేదలకు అవసరమైన సహాయాన్ని తమ సంస్థ అందజేయగలదని అయన హామీ ఇచ్చారు.

పల్లెజెర్ల స్టేట్ బ్యాంకు బ్రాంచీ మేనేజర్ శ్రీ వి. వి. చలపతిరావు, ఏలూరు స్టేట్ బ్యాంకు మేనేజరు శ్రీ డి. వి. సీతాపతిరావు, తాడేపల్లిగూడెం రోటరీ క్లబ్ కార్యదర్శి శ్రీ కె. రామచంద్రరావు, ఏలూరులోని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీ ఎం. రాఘవయ్యలు కూడా వనమహోత్సవంలో పాల్గొన్నారు. (వి)

అమలాపురం సమితి పనులకు రు. 9 లక్షలు

అమలాపురం, సెప్టెంబరు 23; పంచాయితీ సమితి స్థాయిలో సంఘాల సమావేశం సమితి కార్యాలయంలో జరిగింది. 1984—85 కి ఎస్. ఆర్. హెచ్. పి. పథకం కింద రు 9 లక్షలు మంజూరు అయింది.

నాలుగు పాటశాలభవనాల నిర్మాణానికి రు 2 లక్షలు, సమితి ఆవరణలో గోడవునుకు రు. 60 వేలు, రెండు మహిళా మండలి భవనాల నిర్మాణానికి రు. 80 వేలు, పంచాయితీ ఆఫీసు భవన నిర్మాణానికి రు. 5 లక్షల 20 వేలు, మాగాం గ్రామంలో వళువుల ఆస్పత్రి భవన నిర్మాణానికి రు. 40 వేలు.

జిల్లా పరిషత్ అభివృద్ధి అధికారికి పి.టి.ఇ జి. పి. మంజూరుకు అంచనాలు పంపబడ్డాయి. రోడ్ల నిర్మాణానికి రు. 75 లక్షల 45 వేల పాటశాల భవన నిర్మాణానికి రు. 15 లక్షలు.

వాటి మంజూరుకై విరీక్షిస్తున్నామని బి. డి. ఒ. శ్రీ కె. బాలకృష్ణారెడ్డి తెలిపారు.

రోటరీ సమావేశం

అమలాపురం, సెప్టెంబరు 23: స్థానిక రోటరీక్లబ్ సమావేశం క్లబ్ అధ్యక్షులతో. బాలాంత్రపు శ్యామలరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా శ్రీ వక్కలంక వెంకట్రావు,శ్రీ పిరుపూడి వెంకట్రావు శ్రీ రాకపల్లి శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

'యువత దేశ పురోభివృద్ధికి ఎలా పాటుపడెదరు?' అనే అంశంపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటరు శ్రీ వంకాయల రాఘవరావు అధ్యక్షత వహించారు.

శ్రీ వి. వెంకట్రావు శ్రీ పి. వెంకట్రావు, శ్రీఆర్.శ్రీనివాసమూర్తి ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ వి. కాశీవిశ్వేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (క)

తెనాలిలో ఎక్సైజ్ శాఖదాడి

తెనాలి, సెప్టెంబరు 23 : కస్టమ్స్, కేంద్ర ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ కె. వి. సీతారామారావు, ఎక్సైజ్ సహాయంతో స్థానికమార్కెట్టు పై దాడి చేసి రు.12000 విలువ గల దొంగ రవాణా విదేశీటేప్ డెక్‌లు, కేసెట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

పాఠశాలలో ఎక్సై

బొంబాయిలో చిల్లరకు కూపనులు

చిల్లర దొరకడం మహా ఇబ్బందిగా ఉంది. చిల్లరకి బదులు దుకాణదారులు పక్కపోడి పోట్లాలు, ఎన్వలపులు చిళ్ళలు వద్దన్నా ఇచ్చి, తిప్పలురలో ఏదో విధంగా వర్తుబాటు చేసుకుంటున్నారు. ఇది సాధారణంగా జరిగే వంపటనే.

బొంబాయిలో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో నడిచే బెస్టు (బొంబాయి ఎలక్ట్రిసిటీ సప్లయి ట్రాన్స్‌పోర్ట్) బస్సులలో కండక్టర్లు చిల్లరకు బదులు కూపన్లు ఇవ్వడం మొదలు పెట్టారు. ఈ పద్ధతిని రిజర్వ్‌బాంకు అంగీకరించవలసి వచ్చింది. అప్పుడు చిల్లరకు మహాగిరాకీ ఎక్కువయింది. ఈ కూపన్లు టిక్కెట్లు మాదిరిగానే ఉంటాయి. మూడు నెలల్లోగా వీటిని బస్ పాసింజర్లు వాడుకోవచ్చు. కూపన్లు "బెస్టు" సంస్థ ఒక పేకాదు ప్రభుత్వ సహాయంతో నడిపే పాపులు, రెస్టారెంట్లు, ఇతర పెద్ద పాలిత్య సంస్థలు కూడా ఇస్తూనే వచ్చాయి. వారి కూపన్లు మీద పేరు, ముద్ర ఉంటాయి.

"బెస్ట్" సంస్థ కూపను 30 పైసలు, 50 పైసలు, కూపన్లను బట్టి ఇది బాలుగోసారి అర్థోడు సుండి 4 వ సిరీస్ అచ్చువేస్తున్నారు. ఈ సంవత్సరం 213 లక్షలు విలువచేసే కూపన్లను అచ్చుకొట్టారు. అందులో రు. 204.26 లక్షలు విలువచేసే కూపన్లు అమ్ముడు పోయాయి. ఈపద్ధతియందు "బెస్ట్" లో ఇతరులు కూడా కూపన్లు ఇస్తారేమో అనిపిస్తోంది. మొదట్లో కండక్టర్లు కూపన్లు ఇస్తే ప్రయాణికులు విరాళ రించారు. అయితే ఇప్పుడు అది తప్పనిసరి అయింది. కూపన్లు కూడా దబ్బే అన్న సంగతి తెలిసింది. చిల్లర స్థానంలో కూపన్లు స్థిరపడినట్లే టెక్కెట్ కొరం ప్రయాణికులు సరిఅయిన చిల్లర ఇస్తే వచ్చుకోవడానికి వెనుకాడుతున్నారు. కండక్టరు తిరిగి చిల్లర ఇస్తే వరు వచ్చుకోవటం లేదట. కూపనేవాకాలంటున్నారు.

ఎస్.డి.ఆర్ కేటాయింపులకు అమెరికా వ్యతిరేకత

వాషింగ్టన్, సెప్టెంబర్ 23:

కొత్తగా ఎస్. డి. ఆర్. కేటాయింపులు జరగాలన్న ప్రతిపాదనను అమెరికా ఆర్థిక మంత్రి శ్రీ డోనాల్డ్ రీగన్ ప్రోనిపుచ్చారు.

వర్తమాన దేశాలు కొన్నేళ్ళ వరకు ఏటా 10 శతకోటి ఎస్. డి. ఆర్.ల కేటాయింపుండాలని కోరు తున్నాయి.

శ్రీ రీగన్ అంతర్జాతీయ ద్రవ్యనిధి కాత్కాలిక సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ, కొత్తగా ఎస్. డి. ఆర్. లను కేటాయించవలసిన అవసరం గతఏప్రిల్‌లో సంఘ సమావేశం జరిగినప్పటికన్నా ఇప్పుడు తక్కువుగా ఉన్నదని చెప్పారు.

1982 తర్వాత ఉమ్మడు ఉత్పత్తి చేయని వర్తమాన దేశాల నిధులు 20 శాతానికి పైగా పెరిగాయని, ఎస్. డి. ఆర్. కేటాయింపు వల్ల వర్తుబాట్లు చేసుకోవడం కష్టమౌతుందని. ద్రవ్యోల్బణాన్ని నిరోధించే కృషిపై దెబ్బతీస్తుందని ఆయన వివరించారు.

చైనా ఆక్రమణలోని అక్సాయ్‌చిన్ భారత్ వదులుకోదు: చవాన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:

అక్సాయ్‌చిన్‌గాని, 1962లో చైనా భారత భూభాగాలను ఆక్రమించిన ఇతర భారత భూభాగాలను గాని భారత్ ఏ మాత్రం వదులుకోదని రక్షణ మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ స్పష్టం చేశారు.

అక్సాయిచిన్ జమ్మూ-కాశ్మీర్‌లో ఎప్పుడు భాగమే. గనుక చైనాతో సరిహద్దు అంశం పై జరిపే చర్చలలో ఈ అక్సాయిచిన్ విషయంలో రాయితీలు ఇచ్చే అవకాశమే లేదని ఆయన అన్నారు.

బీదర్‌లో జైమినికులను దేశంలో ప్రవేశించకుండానికి బి ఎ ఎఫ్ బోయింగ్ విమానంలో వెళుతూ ఆయన విలేకరులకు ఈ విషయం చెప్పారు.

పార్టీ రంగంతో పోల్చిచూస్తే చైనా భారత్ సరిహద్దు ప్రశాంతంగానే వుందని రక్షణ మంత్రి చెప్పారు.

భారత చైనా సరిహద్దు తగవులు శాంతియే చీదంగులో ముగిశాయి.

ఉపగ్రహం ద్వారా సేకరించే సైనిక రహస్య సమాచారాన్ని అమెరికా, పాకిస్తాన్ వంటకుంటున్నాయనేది ధృవపడిందని, అయితేయిది భారత్‌కు తీవ్రప్రమాదమేమీ కాదని శ్రీ చవాన్ అన్నారు.

ఉపగ్రహం ద్వారా రహస్య సైనిక సమాచారాన్ని అమెరికా, పాకిస్తాన్ సేకరిస్తున్న దృష్ట్యా మన సైనిక వేగుళాలను పటిష్టం చేయవలసిన అవసరం వుందని. సైన్యం ఆధునీకరణ అవిరళంగా కొనసాగుతూనే వుందని ఆయన అన్నారు.

"నా జీవితంలో అమృత ఘడియలు"

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:

"నా జీవితంలో అవి అమృత ఘడియలు, నా దేశంలో సంగీత సమ్మేళన కచేరి చేసినందుకు నా అనుదాపానికి అంతులు లేవు" అన్నారు. ప్రముఖ న్యూయార్క్ ఫిల్హార్మోనిక్ ఆర్కెస్ట్రా డైరెక్టర్ శ్రీ జూబిన్ మెహతా.

శ్రీ మెహతా భారత దేశంలో పుట్టారు. అమెరికా వెళ్ళి, సంగీత సమ్మేళనానికి సారథ్యం వహించి, అంతటవారు లేరని పేరుకొన్నారు. మొదటిసారి లాస్ ఏంజలిస్ ఆర్కెస్ట్రాతో మాతృదేశానికి వచ్చారు.

అప్పటికింకా ఆయన విద్యార్థి తిరిగి 17 సంవత్సరాల తరవాత ఇక్కడికివచ్చి ప్రదర్శనలను ఇచ్చాడు. దేశంలో టి.వి. వున్నప్రతి ఇల్లు ఆయన సంగీత దర్శకత్వానికి ఆశ్చర్యపడ్డారు. కచేరీలో కరిగిపోయారు. ఆయన పేరు ఇప్పుడు భారతదేశంలో మారుమూలల్లోనూ మోగుతోంది. దీనికి కారణం దూరదర్శన్ చేసిన కృషి అని ఆయన మెచ్చుకున్నారు.

ఆయనధరణీయ ప్రజాదరణకత్ర మంద లంలో ప్రచారకారగా కనిపించారు. పెంగాలీలని మారుమూల ప్రాంతాలలో కూడా ఆయన పేరు పాకిపోయింది.

అసంఖ్యాక సామూహిక కాయిదాల్ల సమ్మేళనం కంటె భారతీయులు మెచ్చిన చిన్న చిన్న కచేరీలకే ఇష్టపడేవారని ఆయన చెప్పారు.

ఈ 17 సార్లో భారతదేశంలో వచ్చిన మార్పులను గూర్చి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, భారతదేశంలో ఇప్పుడు జాగృతి వచ్చిందని, కొన్ని సంవత్సరాలు వెనుకబడ్డా తిరిగి ఇప్పుడు ప్రపంచంలో పెద్ద పేరు సంపాదించుకొన్న రాజ్యంగా ఆవిష్కారం అయిందని అన్నారు. 21 శతాబ్దానికి భారత దేశం అభివృద్ధి చెందిన దేశాలతో సమానమైన స్థితిమీద కూర్చోగలదని ఆయన చెప్పారు.

దేశంలో ప్రదర్శన లిచ్చిన దానికి వచ్చిన రాబడిని ప్రధాని సహాయనిధికి అందించడానికి శ్రీమతి ఇందిరా గాంధీ వద్దకు వెళ్ళినప్పుడు అమెను చూసి శ్రీమతి గాంధీ అద్భుతమైన వ్యక్తి అని ఆయన వర్ణించగా భార్య శ్రీమతి నాన్సీ, ఇందిరా చాలా అందమైనది అని వర్ణించారు.

ప్రధానికి జగ్జీవన్‌రామ్ హెచ్చరిక

లక్నో, సెప్టెంబరు 23

ప్రజాస్వామ్యంలో చెలగాటమాడే వారు ఎవరైనప్పటికీ వారిని ప్రధాని శ్రీమతి గాంధీ దాస్యటికయినా అర్థం చేసుకోవాలని కాంగ్రెస్ (జె) అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్ హెచ్చరించారు.

దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయన పిలుపు ఇచ్చారు.

ఇక్కడి గత రాత్రి ప్రొద్దుపోయాక విలేకరులతో సభలో మాట్లాడుతూ. దేశానికి దహిరంతరం ప్రమాదాలు, వేటినైనా ఎదుర్కొనేందుకు కృత నిశ్చయంతో ప్రజలు ఉన్నారని ఆంధ్రప్రదేశ్ ప్రజాతీర్పాయాలు ఈ విషయాన్ని సూచిస్తుందని అయన అన్నారు.

దేశానికి ఏ మాత్రంతగని అధ్యక్షపద్ధతి పాలనను గురించిమాట్లాడుతున్నారని, గనుక ప్రజాస్వామ్యానికి గల మరిన్ని ప్రమాదాలను ఎదుర్కొనేందుకు మనం సంసిద్ధం కావాలని, విరజంచి పాలించే శ్రీమతి గాంధి విధానం పూర్తిగా బట్టబయలు ఉందని, యిప్పుడు ఆమెను సమ్మేవారు లేరని ఆయన అన్నారు.

లోక్‌దళ్‌తో కలసార్టి ఎన్నికలపొత్తు పెట్టుకోలేదని, అయితే ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్‌లలో యీ విషయమై బి.జె.పి.తో చర్చలు జరుగుతున్నాయని శ్రీ రామ్ అన్నారు.

కాంగ్రెస్ (ఐ) విధానాలు, కార్యక్రమాలకు ప్రత్యామ్నాయం కనుగొనడమే యిప్పుడు అవసరమని, శ్రీమతి గాంధికి ప్రత్యామ్నాయం కనుగొనడం కాదని అయన అన్నారు.

పంజాబ్ సమస్యను ప్రస్తావించి, స్వర్ణదేవాలయంలో దాడిసంతాసింగ్ జరిపిన కారసేవ రాజకీయోద్దేశములో జరిగిందని అయన అన్నారు.

హర్యానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ మాట్లాడుతూ శ్రీమతి గాంధి విధానాలను, కార్యక్రమాలను. విమర్శించారు. ఆమె విధానాలు, కార్యక్రమాలవల్ల దరలు పెరుగుతున్నాయని, భద్రత లేమి మాత్రమే పెరుగుతాయన్నారు.

నాదెండ్లవర్గంలో సక్కుబాయి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 23:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు తాను మద్దతు ఇస్తున్నట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను తెలుగుదేశం పార్టీ శాసన సభ్యురాలు శ్రీమతి సక్కుబాయి నేడు ఖండించారు.

తాను ఎన్నడూ శ్రీ రామారావు నాయకత్వాన్నే సమర్థిస్తూ బలపరచలేదని శ్రీ నాదెండ్ల భాస్కరరావుకు రాసిన ఒక లేఖలో శ్రీమతి సక్కుబాయి తెలిపారు. అధికారంలో ఉన్నా లేకపోయిన ఎల్లప్పుడు శ్రీ భాస్కరరావు నాయకత్వాన్నే తాను బలపరుస్తానని అమె పేర్కొన్నారు.

కొన్ని దౌర్జన్యకర శక్తుల మూలంగా తన ఆస్తిపాస్తులకు నష్టం వాటిల్లగలదనే భయంతో శ్రీ రామారావు వద్దకుదాడుల ఒత్తిడికి లొంగి ఇష్టం లేకపోయినప్పటికి శ్రీ రామారావుకు బలపడుతున్నట్లు ప్రకటించ వలసివచ్చిందని లేఖలో అమె పేర్కొన్నారు.

శ్రీ భాస్కరరావు అధ్వర్యంలోనే రాష్ట్ర ప్రజలకు ఏదైనా సేవచేయగలనని తాను విశ్వసిస్తున్నట్లు అమె తెలిపారు.

తాను మళ్ళీ శ్రీ ఎన్.టి. రామారావు వర్గంలో చేరినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను వాయల్పాడు శాసన సభ్యుడు శ్రీ పి. ఆర్. మహేందర్‌రెడ్డి ఖండించారు.

తాను శ్రీ నాదెండ్ల భాస్కరరావు నాయకత్వానగల తెలుగుదేశంలో వున్నానని. పార్టీ పిరాయించే అవసరం లేదని ఆయన చెప్పారు.

రేషన్ కార్డులపై ఆదనంగా చక్కెర, వంటనూనె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 23:

జంటనగరాలలోని రేషన్ కార్డులు గల వారందరికీ అక్టోబర్ నెలలో ఆదనంగా రెండు కిలోల చక్కెర వంటనూనె కొత్త దర దుకాణాలలో ఇవ్వడం. అదాయంతో నిమిత్తం లేకుండా రేషన్ కార్డులు గల వారందరికీ ఈ అదనపు కోటా లభిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

మళ్ళీ మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలు: ప్రభుత్వానికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 23

ఈనెల 12 వ తేదీన జరిగిన మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలు సక్రమంగా సాగని విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చి మళ్ళీ ఎంట్రెన్స్ పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వాన్ని కోరాలని విజయవాడలో ఆదివారంనాడు జరిగిన పేరెంట్స్ అసోసియేషన్ తీర్మానించింది. ఈ విషయంపై అసోసియేషన్ ముఖ్యమంత్రివద్దకు రాయబారం పంపాలని పిలుపునిచ్చింది.

రాష్ట్రవ్యాప్తంగా 8 వైద్య కళాశాలలు 10 వేలమంది విద్యార్థులు హాజరయిన ఈ ఎంట్రెన్స్ పరీక్ష ప్రశ్నపత్రాలు ముందుగా వెల్లడయినట్లు చెప్తున్నారు. కనీసం ఎనిమిది పరీక్షలలో కొందరు విద్యార్థులకు 150 కి 150 మార్కులుకూడా వచ్చాయట. ఈ వ్యవహారంపై హైకోర్టులో ఒక రిట్ కూడా దాఖలయింది.

ఎస్టీఆర్ వివరణ

(1వ పేజీ తరువాయి)

పరిశీలన చేస్తామని ముఖ్యమంత్రి మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

మత సంబంధమైన ఉద్రేగింపులను, విద్వేషం చేసే వివరాన్ని గూర్చి ప్రస్తావించగా, అది సుశిక్షిత వ్యవహారమనీ, దీనిని గూర్చి అందరిలో చర్చించి, నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని ఆయన చెప్పారు.

మత కలహాలు హైదరాబాదులోనే తప్ప రాష్ట్రంలో మరెక్కడా జరగవనీ, అక్కడి అన్నమతాలవారు సుహృద్భావంతో జీవిస్తున్నారనీ అయన అన్నారు. నగరంలో కొన్ని శక్తులుఉద్దేశ పూర్వకంగా మతకలహాలు ఉండి. మత కలహాలను రెచ్చగొడుతున్నాయనీ, అయితే వీటిని రెచ్చగొట్టే నాయకులు బాగానే ఉంటున్నారనీ. ఏమీ తెలియని అమాయక పేద ప్రజలు ఈ కలహాలకు బలికావుతున్నారని ఆయన అన్నారు.

పోలీస్ డైరక్టర్ జనరల్ శ్రీ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 9 వ తేదీన హింసాకాండకు పాల్పడిన వారిని చూస్తే కార్యనిర్వహణలోనే ఉన్నారని అదేశాలు ఇచ్చిరా. కొందరు పోలీసులు వాటిని అమలు జరపలేదనీ, ఈ విషయంలో పోలీసుల తప్పులు ఏమైనా ఉంటే న్యాయ విచారణలో బహిర్గతం కాగలవని చెప్పారు.

పురానాపూల్ దర్వాజాపద్ద పార్కింగ్‌దగ్గర జీప్‌పైనుంచి ముఖ్యమంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ, హిందూ ముస్లింలు సోదరులుగా జీవించే సాంప్రదాయాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

ఏ మతం కూడా దౌర్జన్యాన్ని, హత్యలను ప్రోత్సహించరాదని అయన అన్నారు మత కల్లోలాలను రెచ్చగొట్టే శక్తులను తీవ్ర చర్యల ద్వారా ప్రభుత్వం అణచివేసి సమాజంలోని పేద ప్రజలకు న్యాయం జరిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రీ రామారావు హామీఇచ్చారు.

దుష్టశక్తులను ప్రజలు ధైర్యంగా ఎదుర్కొని ప్రభుత్వానికి సహకరించవలసిందిగా అయన ప్రజలను కోరారు. కర్ఫ్యూను త్వరగా ఎత్తివేయగలమని అయన చెప్పారు.

శాంతిభద్రతల్లో ఇలాంటి మత కలహాలు జరగడం సిగ్గుపడేది అయన అంటూ, కుల, మతద్వేషాలు లేని సమాజాన్ని స్థాపించాలని అయన కోరారు.

హైదరాబాదులోని 18 పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ఆదివారం 6 నుండి పాయింట్ల 6 గంటలపరకు కర్ఫ్యూను సడలించిన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదనీ. సోమవారం కూడా ఈ ప్రాంతాలలో ఇదేసమయంలో కర్ఫ్యూ సడలిస్తామని నగర పోలీసు కమీషనర్ శ్రీ ప్రభాకరరావు చెప్పారు.

కర్ఫ్యూ ఆంక్షలుకొంగల ప్రాంతాలలోని ప్రజలకు కిరోసిన్, పాలవంటివి తగినంత సప్లయి అయ్యేందుకు చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

కర్ఫ్యూ ఆంక్షలుకొంగల యీనెల 9వ తేదీనుండి ఆ ప్రాంతాలలో 9 లక్షల 8లీటర్ల కిరోసిన్, 18 వేలక్వింటాళ్ళ బియ్యం, 1 వేల క్వింటాళ్ళ గోధుమలు చౌక దుకాణాలద్వారా సరిపడేలా సప్లయి చేసినట్లు పౌరసరఫరాలశాఖ అధికారి తెలిపారు.

నంద్యాల పాలపొడి ఫాక్టరీ పనిచేసేనా?

నంద్యాల, సెప్టెంబరు 23

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు చే యిదివరలో యిక్కడి ప్రారంభోత్సవం చేయబడిన పాలపొడి కర్మాగారం పనిచేయకుండా పాలకొరత కారణంగా అర్ధాంతరంగా నిలిచిపోయింది.

దాదాపు రూ 1 కోట్లతో ఈ కర్మాగారం నిర్మింపబడింది. పాలపొడి ఉత్పత్తికి రోజుకు లక్షన్నర లీటర్ల పాలు కావలసి వుండగా కనీసం యిందులో 25 శాతం పాలుకూడా లభ్యం కాకపోవడం వల్ల యీ దుస్థితి ఏర్పడింది.

నంద్యాలకు 3 1లో మీటర్ల దూరంలో గల యీ ఫాక్టరీలో తయారయ్యే పాలపొడి అత్యుత్తమమైనదిగా విద్వాంసులు పరిహారు. నైపుణులకు అందజేయటానికి నిర్దేశింపబడింది.

తొలుత పాలసేకరణ కేంద్రంగా అగ్రస్థానం వహించిన యిక్కడ నేడు పాలసేకరణ సన్నగిల్లిన కారణంగా పాలపొడి ఉత్పత్తికి అవరోధం ఏర్పడింది. ప్రస్తుతం యిక్కడి శక్యత శాతంలో లభించే పాలు కర్నూలు, అనంతపురం, హైదరాబాదువంటి పట్టణాలకు ఎగుమతి చేస్తున్నారు.

ఈ కర్మాగారం మూతపడ్డంవల్ల అనేకమంది కార్మికులు ఉపాధి కోల్పోయారు.

ఈ కర్మాగారానికి, పాలసొసైటీలకు తిరిగి ఎన్నికలు నిర్వహించాలని ఫాక్టరీ, పని ప్రారంభించుటకు కావలసిన పదుపాయాలు సమకూర్చుటకు తక్షిణ చర్యలు గైకొనాలని అధికార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. (కం)

సంధ్యాల సబ్-జైలు నుండి ముద్దాయి పరారీ

కర్నూలు, సెప్టెంబరు 23

కోవారణలోవున్న ఫైదీ నంద్యాల సబ్-జైలునుండి గతరాత్రిపారిపోయాడు.

జైలులోని టెట్రిన్ గోడ ఎక్కిదూకి ఆ ముద్దాయి తప్పించుకు పోయాడని పోలీసులు చెప్పారు.

మూడు నెలల క్రితం కర్నూలు జిల్లా కోవెలకుంట్ల లాలూకా, కొరిమిగుండ్లలో జరిగిన హత్యా కేసులో ఈ ముద్దాయిని అరెస్టు చేసి, యిక్కడి సబ్ జైలులో వుంచారు.

అదివారం రేసుల ఫలితాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 23:

పేడిక్కడ జరిగిన రేసుల ఫలితాలు క్రింది విధంగా ఉన్నాయి.

1వ రేసు 1) జీవ్ లపెటి 2) ఎరిగెంట్ ఏంటర్‌ప్రైస్ 3) ఖాన్ బహదూర్

విన్: రు. 69, ప్లేసులు: రు. 5, 14, 12

ఫోర్ కాస్ట్: రు 54, క్వినెల్లా: రు 29

2వ రేసు: 1 మాజిక్ కింగ్‌డమ్, 2 గెథర్ ద్ బ్లూ 3 రెడ్ ఎలర్ట్

వి. రు 16, ప్లే: రు. 6, 5, 10

ఫో: రు 18, క్వి: రు 0

3వ రేసు 1. ఛాన్సలర్ 2. యంగ్ తర్జ 3. నోబుల్ బోరి

విన్: రు 15, ప్లే. రు. 5, 5, 8

ఫో: రు. 25, క్వి. రు 12

4 వ రేసు 1 అస్ట్రోకింగ్, 2 దేశ్ ప్రేమీ, 3 పై కలర్స్.

వి. రు 13 ప్లే. రు 5, 7, 11.

ఫో: రు 37, క్వి. రు 20.

5 వ రేసు 1 బడలిస్టు. 2 వరల్ వీలర్, 3 అటార్నీ జనరల్.

వి: రు 6, ప్లే రు 5, 17, 12.

ఫో: రు 25, క్వి: రు 27.

6 వ రేసు : 1. బియాండ్ కంపేర్ 2. మాన్ ఆఫ్ విజన్ 3. క్విన్ ఆఫ్ ది ఈస్ట్.

వి: రు. 10, ప్లే: రు. 6, 17, 6,

ఫో: రు. 36, క్వి: రు 55

జాక్‌పాట్: రు 286 (138 టిక్కెట్లు)

జాక్‌పాట్ కన్సోలేషన్: రు 37 (4,6 టిక్కెట్లు)

ట్రిబుల్ ఈవెంట్: రు 38 (371 టిక్కెట్లు).

1 వ తరంగాలు: రు 72 (102 టిక్కెట్లు)

2 వ తరంగాలు: రు 141 (54 టిక్కెట్లు)

3 వ తరంగాలు: రు 160 (27 టిక్కెట్లు)

ప్రజలదే అంతిమ విజయం

అనంతపురం, సెప్టెంబరు 23:

ఇది ప్రజా విజయం-ఎన్టీ ఆర్ ప్రజల ముఖ్యమంత్రి అనీ, నాదెండ్ల ఇందిరా గాంధీ కీలుబొమ్మ ముఖ్యమంత్రి అనీ, ఎలుగెత్తి నేటి వరకు చాటిన ప్రజలే అంతిమ విజయం సాధించారని ఒ.సి.డి. ఆర్. అధ్యక్షుడు శ్రీ తరిమెల రామదాసు రెడ్డి బహిరంగ సభలో వ్యాఖ్యానించారు.

శ్రీ ఎన్టీ ఆర్ ముఖ్యమంత్రి కావడం వలన మాత్రమే కనీస ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యం తిరిగి నిలబెట్టుకో గలుగుతుందని ఇది పాలక వర్గాలకు ఒక గుణపాఠం అని అయన పేర్కొన్నారు.

ప్రజలే నిజమైన పాలకులని. యీ రాజ్యాంగాన్ని తిరగ అ ప్రజల కనుకూలంగా రచించుకోవలసిన అవసరం ఎంతయినా వున్నదని. కనుక మేదావులు యీ విషయమై తీవ్రంగా ఆలోచించవలసిన సమయం ఆసన్నమయినదని తాను భావిస్తున్నట్లు అయన తెలిపారు. ఇప్పటి రాజ్యాంగం-పూర్తిగా పాలక వర్గాలకు ప్రయోజనాలకు మాత్రమే పనియోగపడేదిగా వున్నదని చెప్పారు సంపన్నులు, ముఖ్యంగా ఎన్టీ ఆర్ ప్రభుత్వాన్ని ఒక్కటంటోటుతో కూలద్రోసిన విదానం కనిపించిందని కనుక ప్రజలు యిదే చైతన్యం ప్రదర్శించి తమ కనుకూలమయిన రాజ్యాంగాన్ని సాధించుకోవాలని అయన కోరారు. శ్రీ ఎన్ ఆర్‌కు అయన శుభాకాంక్షలు తెలిపారు.

దక్షిణ భారత ఇందిర అభిమాన సంఘం

హైదరాబాదు, సెప్టెంబర్ 23:

శ్రీమతి గాంధి నాయకత్వాన్ని గట్టిగా బలపరచేందుకు అమెరికాలో ఏర్పడిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు దక్షిణ భారత ఇందిరా అభిమాన సంఘం ఏర్పాటు చేయబడింది. ఈ సంఘం కన్వీనరు శ్రీ మాడవాడ రాంమోహన్.

అధ్యాపకులకు జర్నలిస్టులకు లయన్స్ క్లబ్ సన్మానం

హైదరాబాదు, సెప్టెంబర్ 23:

క్రమశిక్షణ, బుద్ధివికాసత్వం విద్యార్థులకు రాలాలంటే విద్యావిధానంలో నీతి బోధన ప్రధానాశ ప్రవేశపెట్టాలని లేక పోతే ఇప్పుడు చదువుకొంటున్న బాలబాలికలు, యువతీ యువకులు గందరగోళమైన నిర్లక్ష్యమైన, బాధ్యతారహిత అస్తవ్యస్త పోకడలతో పడి కళ్ళుకానే ప్రమాదం ఉందని అధ్యాపకవర్తలో అత్యంత అనుభవం సంపాదించిన శ్రీ ఫ్రెడరిక్, శ్రీమతి ఫ్రెడరిక్ దంపతులు జటీవల బాలానగర్ లయన్స్‌క్లబ్ సమావేశంలో హెచ్చరించారు.

క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎల్. సాంబశివరావు అధ్యక్షతవహిస్తూ సభ కార్యక్రమాలను వివరించారు. బాలానగర్ క్లబ్ బోర్డు అప్ డైరెక్టర్ల సమావేశం పండర్యంగా 6 గురు అధ్యాపకులకు, ఇద్దరు పాత్రికేయులకు సన్మానం చేశారు. శ్రీమతి ఫ్రెడరిక్, మేటీటర్, శ్రీ బద్రీనాథ్. శ్రీమతి బద్రీనాథ్ మొదలైన అధ్యాపక వర్తృతులకు ఆంధ్రపత్రిక చీఫ్ సబ్ ఎడిటర్ శ్రీ పొన్నలగడ్డ రాధాకృష్ణకు, సబ్ ఎడిటర్ శ్రీ ఎస్. ఎస్. సుందరేశ్వరరావుకు సన్మానం జరిగింది. వరలో శ్రీ నాగేశ్వరరావు ఉపన్యసించారు. సభా కార్యక్రమాన్ని సాగిస్తూ, సన్మానితులకు క్లబ్ కార్యదర్శి శ్రీ పెయ్యేటి జయరాజ్ వరివయం చేశారు.

పి. ఎఫ్. సిబ్బంది సమాఖ్య: మల్లారెడ్డి ఎన్నికపట్ల హర్షం

హైదరాబాదు, సెప్టెంబర్ 23:

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం ఎంప్లాయీస్ ప్రావిడెంటు ఫండ్ స్టాఫ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. మల్లారెడ్డిని అఖిల భారత ఎంప్లాయీస్ పి. ఎఫ్. సిబ్బంది సమాఖ్య మీరట్‌లో సమావేశమై సమాఖ్య వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక చేసింది. స్థానిక యూనియన్‌లో ఆయన అర్గనైజింగ్ సెక్రటరీ గాను, జాయింటు సెక్రటరీగాను ఎన్నికలు యూనియన్‌లో



అఖిల భారత పి. ఎఫ్. సిబ్బంది సమాఖ్యకు ఉపాధ్యక్షుడుగా ఎన్నికయిన శ్రీ ఎం. మల్లారెడ్డి

ప్రముఖమైన కృషి చేశారు. స్థానిక కార్యవర్గ అధ్యక్షులు శ్రీ పి. వి. రామకృష్ణయ్య (సెక్రటరీ జనరల్ జి. ఎస్, ఐ. సిబ్బంది సమాఖ్య), ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. భాస్కరరావు, శ్రీ మహ్మద్ మహమద్ అలి, జాయింటు సెక్రటరీ శ్రీ ఎస్. అశ్వనీకుమార్, అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ అరవిందస్వామి, కోశాధికారి శ్రీ వి. నరసింగరావు శ్రీ మల్లారెడ్డి అఖిల భారత స్థాయి సమాఖ్య ఉపాధ్యక్షుడుగా ఎన్నికయి పందుకు హర్షం ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన డి. ఎ. బాయిదాలను వెంటనే చెల్లించాలని శ్రీ మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు.

బొంబాయిలో ఘోర అగ్ని ప్రమాదం

బొంబాయి సెప్టెంబరు 23:

ఇక్కడ ఇబ్రహీం రహిమతుల్లా రోడ్డు సమీపాన్నగల ఖేతవాడి ఆవరణలో వున్న ఒక ఫాక్టరీ షెడ్‌లో శనివారం రాత్రి ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది.

14 ఫైర్ ఇంజన్లు మంటలను అరపటానికి ఉపయోగించినప్పటికి పరిస్థితి అదుపులోకి రాలేదని అగ్నిమాపకదళం అధికారులు తెలిపారు.

అస్పత్రుల అభివృద్ధి కార్యక్రమాలు

అదోని, సెప్టెంబరు, 23:

కర్నూలు జిల్లా నంద్యాల, అదోని ప్రభుత్వ అస్పత్రులలో 10 పడకల పిల్లల వార్డును త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, 10 పడకల టి.బి. వార్డు, కంటి విభాగం, క్లినికల్ లాబరేటరీ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి శ్రీ సుబ్బరాయుడు చెప్పారు. అస్పత్రి గిద్ద, సం కొట్యాడు, అత్మకూరు అస్పత్రులలో బ్లడ్ బ్యాంకులో పాటు 30 పడకలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అయన అన్నారు. ప్రతి మండల్ కేంద్రంలో ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటు అవుతుందని, జిల్లాలోని అస్పత్రుల అభివృద్ధిని రు. 80 లక్షల ప్రతిపాదనలు ఇవవనట్లు, వైద్య సిబ్బందికి గృహ సౌకర్యం కలిగించుటకుగాను రు 1.5 కోట్ల అద్దెకాగల ప్రతిపాదనలు పంపినట్లు అయన చెప్పారు.

జిల్లాలో పరో12 క్రొత్త వైద్యశాలలు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు పంపడం జరిగినట్లు తెలిపారు. ఇందులో అదోని సమితిలోని బదినేహాళ యొకటి. ఇంతకు పూర్వమే అస్పత్రి ఏర్పాటుకు 2 ఎకరాల స్థలము, రు. 1 లక్ష 15 వేలు విరాళం ఇవ్వడం జరిగింది. (కం)

ఇంటర్ పరీక్షలు

హైదరాబాదు, సెప్టెంబర్ 23:

పాత సిలబస్‌లో కర్ఫ్యూ ఎత్తి వేసే వరకు 24 నుండి జరిగవలసిన సెకండ్ ఇంటర్ పరీక్షలు జరగవని బోర్డు ప్రకటించింది. 26 లోగా కర్ఫ్యూ ఎత్తివేస్తే ఈ పరీక్షలు దీపావళి తరవాత జరుగుతాయి. కర్ఫ్యూ లేని ప్రాంతాలలో ఇన్న కళాశాలలో చదువుచున్న కర్ఫ్యూ విద్యార్థులకు ఈ ఆదేశం వర్తిస్తుంది.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:

'బర్ అప్ మాన్' దీపం ఈ నెల 26 నుంచి అక్టోబరు 6వ తేదీ వరకు జరిగే 30 వ కామన్ వెల్త్ పార్లమెంటరీ సమావేశాలకు హాజరయ్యే భారత ప్రతినిధులకు లోక్‌సభ స్పీకర్ శ్రీ బలరాం జక్కర్ నాయకత్వంవహిస్తారు.

వరంగల్ జిల్లాలో రు 31 కోట్లు బాంకు బుణాలు

వరంగల్, సెప్టెంబరు 23:

వరంగల్ జిల్లా లో ఈ సంవత్సరం వీధివ్యాపారులకు రూ 30.96 కోట్లు 38715 మందికి రుణం ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పి. సింగ్ విడుదల చేసిన ఒక ప్రకటన లో తెలిపారు. బి. ఆర్. డి. ఎ. ఐ. టి. డి. ఎ. గ్రామోదయ పథకాలక్రింద జూన్ 1984 నాటికి 18,916 మందికి రు. 17.56 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు, ఇది లక్ష్యంలో 61 శాతమని ఆయన తెలిపారు.

ఈ సంవత్సరం వరంగల్ జిల్లాలో గ్రామోదయ పథకం క్రింద రూ. 1.5 కోట్ల ఖర్చుతో 911 యూనిట్లు నెలకొల్పడము జరిగిందని జిల్లా కలెక్టరు తెలిపారు. వీటిలో బేకరీ, పైండింగ్ వర్క్స్, పట్టుల తయారి యూనిట్లు ఎంప్లాయ్‌మెంట్ అండ్ వైండింగు సొసైటీ స్కీమ్ కింద వ్యాపార రుణాలు ఇచ్చే ఏర్పాటు చేసినదని ఆయన తెలిపారు. వీటికి పెట్టుబడి మొత్తం రు. 1.51 లక్షలు. దీనిలో రూ. 50,800 లను సెట్వార్ సబ్సిడీగా ఇస్తుందని కూడా ఆయన తెలిపారు.

(కం)

గుత్తిలో విజయోత్సవ వేడుకలు

గుత్తి సెప్టెంబర్ 23:

శ్రీయుత్ టి. రామారావు మళ్ళీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుటతో గుత్తి తాలూకా అంతటా ఆనందోత్సాహాలు, హర్షం వ్యక్తం అయినాయి.

గుత్తి పట్టణంలో తెలుగుదేశం కార్యవర్గ సభ్యులు శ్రీ వై. రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగింది. జిల్లా బిడ్లు ఎద్దుల బండ్లు, కొన్ని లారీలు, ట్రాక్టర్లు పూలగింపులో పాల్గొన్నాయి. తెలుగుదేశం పార్టీ తాలూకా నాయకులు శ్రీ కె. రమేష్ బాబు తెలుగుదేశం నాయకులు శ్రీయుత్ ప్రకాశ్, అదికారులు శ్రీ కాపురావు అధికారంలోకి పునరాగమనం పట్ల హర్షం ప్రకటించారు.

గుత్తి పట్టణంలోనేగాక గుత్తి రైల్వే సేషన్, బసినేపల్లి, రజాపురం, తదితర గ్రామాలలో కూడా ఆనందోత్సాహాలతో పూలగింపులు జరిపారు. ఊరేగింపు సందర్భంగా కొండపల్లి ప్రభావతి శ్రీమతి ఇందిరా గాంధీని మాటలు తిడుతూ పిచ్చి చేయటాన్ని గమనించిన గర్హించారు.

[కం]

కొత్త చెరువులో వసంతోత్సవాలు

కొత్తచెరువు, సెప్టెంబరు 23:

అనంతపురం జిల్లా కొత్తచెరువులో శనివేల మంది జనసమూహంతో ఎన్టీ ఆర్ చిత్రపటాన్ని ఊరేగించారు. ఆదివారం ప్రాంతీయ వార్తల్లో శ్రీ ఎన్టీ ఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యారనే వార్తవినగానే ప్రజల్లో ఉత్సాహమునకు అవధులు లేక వసంతాలు చల్లుతూ చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు వందల ఎడ్లబండ్లతో పెద్ద ఊరేగింపుగా వచ్చారు.



రు. 45 లక్షలతో విశాఖలో సత్యసాయి విద్యావిహార్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 23: ఇక్కడి మువ్వలపాలెంలో రూ. 45 లక్షల వ్యయంతో ఒక భూమిపూజ సేవా కార్యక్రమం చేపట్టబడింది. జిల్లాలో పథకం అవుతున్న నైతిక విలువల పుస్తకాన్ని ఈ సేవా కార్యక్రమం ప్రధానోద్దేశం. ఇక్కడ భారీఎత్తున భవనాల నిర్మాణం జరుగుతోంది. రు. 45 లక్షల అంచనా వ్యయంతో ప్రారంభించిన ఈనిర్మాణ కార్యక్రమానికి పరిమితి అంటూ ఏదీ లేదు. ప్రభుత్వం కాని, ఇతర సంస్థలు కాని భారీ నిధులు గ్రాంటు సమకూర్చలేదు. బ్యాంకులు అప్పులు కూడా ఈయలేదు. అయినా ఈబృహత్తర పథకానికి ధనం కొరత లేదు. నిర్మాణ కార్యక్రమం జరగటంతోముందుకే సాగుతోంది.

విశాఖపట్నంలో సత్యసాయి సేవా సమితి వారు ఈకార్యక్రమం చేపట్టారు. ఈపథకం పేరు 'శ్రీ సత్యసాయి విద్యావిహార్' ఈ పథకాన్ని చేపట్టి, అమలుపరచడానికి "భగవాన్ శ్రీసత్యసాయి విద్యావిహార్ ఎడ్యుకేషన్ సొసైటీ" అనే పేర ఒక సంస్థను ఏర్పాటుచేయబడింది. మువ్వలపాలెంలో వుదా వారు అతి తక్కువధరకి ఇచ్చిన రెండు ఎకరాల స్థలంలో ఈ భవనాల నిర్మాణంచురుగుగా సాగుతున్నది.

ఇంటికొక పుష్పం - ఈశ్వరునికొక మాల

రు.45 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకం అమలుకి ఒక చక్కని ఆలోచన తయారుచేయబడింది. శోభాకి ఒక రూపాయి విరాళం ఈయగలిగే పాలకు కోసం పిలుపు ఈయబడింది. విశాఖపట్నంలోని భగవాన్ శ్రీసత్యసాయి భక్తులు 6,000 మందికి ఈ పిలుపుకి స్పందించి వచ్చారు. వారంతా రోజూ ఉదయం 5 గం. వరకూ క్రమదాపం చేస్తున్నారు. మండుటెండలో రాళ్లుమోసి, మట్టినవిచేసి, ఇతర కార్మికులకి పనిలో సహాయపడుతున్నారు. ఉన్నతోద్యోగాలు చేస్తున్న పురుషులు కూడా ప్రతిఆదివారం ఈస్వచ్ఛంద సేవలో పాల్గొంటున్నారు. ఇక్కడ హోదా, ధనం, అంతస్తులు లేవు. అంతా భగవాన్ సత్యసాయి సేవకులు అనే భావంతో పని చేస్తున్నారు. 'సంఘసేవే మహాలక్ష్యం' అంటున్నారు ఇక్కడ స్త్రీపురుషులంతా.

అలయబిల్పంతో భవనాలు

"ఇక్కడ నిర్మిస్తున్న భవనాలు అన్నీ అలయ శిల్పంతో నిర్మిస్తున్నాం" అని శ్రీ ప్రభాత్ కుమార్ తెలియచేశారు. భవన నిర్మాణ కార్యక్రమం అంతా శ్రీ ప్రభాత్‌కుమార్ అధ్యక్షత జరుగుతోంది. ఈ పథకానికి ఆసక్తి దాయకమయిన చరిత్ర వుంది. 1977లో "శ్రీసత్యసాయి సేవా సమితి" స్థాపించినది డా. టి. విశ్వనాదరావు. తనసమితికి ప్రారంభోత్సవం చేసినది ప్రఖ్యాత ఆధ్యాత్మిక తత్వప్రచారకులు కీ. శే. కుంచతి శ్రీ వెంకట్రాల కృష్ణమాచార్యులు. మువ్వలపాలెంలో భవన సముదాయానికి కానిచిన రెండు ఎకరాల స్థలం అతిచవుక ధరకి ఇచ్చిన మనవు "వుడ" చైర్మన్ (శ్రీ పిల్‌భుయాన్ (ఐ.ఎ.ఎస్.) భవన సముదాయానికి ఉచితంగా ప్లానులు వ్రాసి ఇచ్చిన వారు శ్రీ ఎం. వి. సుబ్బారావు 1984 మే నెల 10వ ప్రముఖ అంగనెక్కల్యాణ శస్త్రచికిత్సకులు డా. పాలిత్ వ్యాసెత్ రాయుడు ఈ భవన సముదాయానికి పతిసమేతంగా భూమిపూజ జరిపారు. జిల్లాకలెక్టరు శ్రీ ఎస్.వి. ప్రసాద్ భవనాలకి శంకుస్థాపన జరిపారు. అరోజున కలెక్టర్ శ్రీ ఎస్.వి. ప్రసాద్ ప్రసంగిస్తూ, సత్యసాయి సేవా సమితి విశాఖలో రెసిడెన్షియల్ కాలేజి స్థాపిస్తే అయిదు 20 ఎకరాల స్థలాన్ని మంజూరు చేయగల నని వాగ్దానం చేశారు.

సంస్థ సభ్యులయిన శ్రీ బి. ప్రభాత్ కుమార్, శ్రీ కందాళ శ్రీనివాసరావు, "ఆంధ్ర పత్రిక" ప్రతినిధికి నిర్మాణంలో వున్న భవనాలు చూపించి, నిర్మాణ కార్యక్రమం ధన లోపం వలన కాని, సహాయాల లభ్యం అవకాశాన్ని, పనివారు రాని కారణంగాకాని ఒక్క నాడుకూడా ఆగలేదని, భగవాన్ ఆశీర్వాదంతో నిర్విరామంగా పని సాగుతోందని అన్నారు. ఈ భవనాలలో ఇంగ్లీషుమీడియం స్కూలు 1 నుంచి 10 వరకూ ప్రారంభిస్తాము. అని, ఒక విభాగంలో కమ్యూనిటీ సెంటర్, అలోపతి, హోమియోపతి వైద్యశాలలు, గ్రంథాలయం, ప్రార్థనా మందిరం, హాస్టల్ ఆడిటోరియం, ఈ సంస్థలు నిర్వహిస్తున్న అదిపతులకి గృహవసతి, భక్తుడ వుంటుందని తెలియచేశారు. నైతిక విలువలని పెంపొందచేసే విద్యావిధానాన్ని యువకులో అందించడం అవసరంన్న ప్రాథమిక లక్ష్యం అనికూడా వారు తెలియచేశారు.



అనంతపురం జిల్లా ఆకుపీడు గ్రామంలోని తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు శ్రీ ఎన్. టి. రామారావు మళ్ళీ ముఖ్యమంత్రి అయిన సందర్భంగా, అయన ఛాయాచిత్రాన్ని మేళతాళాలతో ఊరేగించారు.

పరారీలోవున్న పాతనేరస్థుని అరెస్టు

రాయదుర్గం, సెప్టెంబరు 23:

అనంతపురం జిల్లాలోని రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధి మరియు రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో పది దొంగతనం నేరాలు చేసి గత రెండేళ్లుగా పోలీసులకు చిక్కకుండా పరారీలోవున్న హరిజన తిప్పేస్వామి (33) ను ఇటీవల రాయదుర్గం పట్టణ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం. అయన సిబ్బంది అరెస్టుచేసి స్థానిక ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకందు హాజరు పరిచగా స్థానిక మేజిస్ట్రేట్ శ్రీ బి, రామచంద్రారెడ్డి అతడిని రిమాండుకు పంపారు,

రాయదుర్గం సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం ఈకేసు దర్యాప్తు చేస్తున్నారు.

హైస్కూళ్ల సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష చర్య

వరంగల్, సెప్టెంబరు 23:

ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల సమస్యలను పాధ్యమిస్తగా తొందరలో పరిష్కరించకపోతే అఖిల భారత విద్యార్థి పరిషత్ ప్రత్యక్ష చర్యకు దిగుతుందని ఎ. బి. వి. పి. నగర కార్యదర్శి శ్రీ పై. దేవేందర్ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

అనేక పాఠశాలల్లో తగినంత బోధనా సిబ్బంది లేదని. దీని వలన విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు.

అనేక పాఠశాలలకు స్వంత భవనాలు లేవని, స్వంత భవనాలు ఉన్నా పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయనీ, సరిపోను తరగతిగదులులేక అనేక పాఠశాలలో చెట్లక్రింద, గోడల నీడన తరగతులను నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు.

ఇంకా లైబ్రరీ వసతి, అట్టస్థలం, వర్క్‌షాప్, నీటి వసతి వంటి కనీస అవసరాలు కూడా లేని పాఠశాలలు అనేకం ఉన్నాయని. ఈ సమస్యలన్నిటిని సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

(కం)

విశ్వకర్మ పూజా మహోత్సవం

బోయలపల్లి, సెప్టెంబరు 23:

ఇక్కడ విశ్వకర్మ పూజా మహోత్సవం జరిపారు. శ్రీ లక్ష్మీ నరసయ్య విశ్వకర్మ ధ్వజాన్ని ఆవిష్కరించారు. శ్రీ సి. రాజకాంతి పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి పలువురు సంఘ పెద్దలు, వాయులు, విద్యార్థులు వచ్చారు.

అమ్మకము

అశోక్‌లేలాండ్ కామెట్ 370 టిప్పర్స్ (డంపర్స్) 118" వీల్‌బేస్, సెవెన్ క్యూబిక్ మీటర్స్ బాడీ, మోడల్స్ 1979, 1980, 1981, 1983 మంచి కండిషనులో లభించును. సంప్రదించండి :

M. P. CONSTRUCTIONS Pvt Ltd.,
22. White Church Colony,
Indore-452001.

సెయింట్ పాల్స్ టీచర్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, గిద్దలూరు.

ప్రకటన

W. P. M. P. No. 12839/83 dt 1.11.83
W. P. No. 9425/83 of H. C. of A. P.

1983-84 విద్యా సం. పకు శిక్షణపొందిన విద్యార్థులకు త్వరలో పరీక్షలు జరుపులకు తగు నిర్ణయంపట్ల మా కృతజ్ఞతలు. 1984-85 విద్యాసంవకు అష్టతగం విద్యార్థులమంది కొర్డిసీట్లకు దరఖాస్తులు శక్షణమే కోరబడుచున్నవి. రు. 10-00 ఎం. ఒ. ద్వారా లేక స్వయంగాచెల్లించి దరఖాస్తులు పొందవచ్చును. చివరి తేది : 30-9-84. (స్త్రీ,పురుషులకు) ప్రత్యేక హాస్టలు వసతికలదు.

విద్యార్హతలు :- ఎస్సి., ఎస్.టి. బి.సి., ఇంటర్ పాస్.

ఎస్. సి. 45 శాతం మార్కులుంపొంది వుండవలెను.

జి. ఆశీర్వాదం, కరస్పాండెంటు.

మార్కాపురం మునిసిపాలిటీ

ప్రకటన

ఆర్. సి. నెం. 3089/84-ఇ1. తేది : 12-9-1984.

మార్కాపురం పురపాలక సంఘములోని సివిల్ శానిటరి, సీటిసరఫరా, వర్క్‌షాప్ మరియు ఎలక్ట్రికల్ పనులుచేయుటకు ఈ క్రిందనూపబడిన నాలుగు తరగతుల కాంట్రాక్టర్లుగా 1984-85 సంవత్సరమునకు పేర్లనమోదు చేసుకొనుటకై తేది. 30-9-84 లోపల మున్సిపాలిటీవారు నిర్ణయించిన పారమములలో దరఖాస్తులు మున్సిపల్ కమీషనరుచే కోరబడు చున్నవి. నిర్ణీతకాలము తరువాత వచ్చిన దరఖాస్తులు నిరాకరించబడును.

వ.నెం.	పనిపేరు	క్లాసు 1 రూ.	క్లాసు 2 రూ.	క్లాసు 3 రూ	క్లాసు 4 రూ
1.	సివిల్ పనులు	200000	100000	50000	10000
2.	శానిటరి మరియు సీటిసరఫరా	10000	10000	5000	సాల్వెన్సీ సర్టిఫికేట్ అవసరములేదు
3.	వర్క్షాపరు	10000	10000		డిటో
4.	ఎలక్ట్రికల్	10000	10000		డిటో

మున్సిపల్ శాఖవారు ఈ క్రింద చూపబడిన రిజిస్ట్రేషన్ ఫీజులు కట్టి 1984-85 సంవత్సరములో క్రొత్తగా సాల్వెన్సీ సర్టిఫికెట్‌లో పైన తెలుపబడిన మొత్తముతో దరఖాస్తులను కమీషనరగారికి దాఖలు చేయవలయును.

క్లాసు 1	రూ.	100
క్లాసు 2	రూ.	50
క్లాసు 3	రూ.	25
క్లాసు 4	రూ.	10

మరింత వివరములకు దరఖాస్తు ఫారములను మునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకోవచ్చును.

మున్సిపల్ ఆఫీసు, మార్కాపురం, తే. 12-9-84

(సం) ఎం. సుబ్బారావు, కమీషనరు.

నిడదవోలు మునిసిపాలిటి

ప్రకటన

ఆర్ ఒ. సి. నెం. 4441/84 ఇ 1 తేది 21.9.84

నిడదవోలు మునిసిపాలిటీయందు 1984-85 సంవత్సరమునకు రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లుగా పేర్లను నమోదు చేసుకొనుటకుగాను 1978 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ కాంట్రాక్టర్ల రిజిస్ట్రేషన్ రూల్సుమేరకు దరఖాస్తులు కమీషనరు వారికోరి వారి అనుమతిపొందినవారిచేగాని 29-9-84 తేది శనివారం సాయంత్రము 4-00 గంటలవరకు స్వీకరించబడును.

రిజిస్ట్రేషన్ పొందుటకు ఈ క్రిందితెలిపిన సాల్వెన్సీ అర్హతకలిగియుండవలెను.

వ.నెం.	పనిపేరు	సాల్వెన్సీ మొత్తము క్లాస్ 1	క్లాస్ 2	క్లాస్ 3	క్లాస్ 4
		రు.	రు.	రు.	రు.
1.	సివిల్ పనులు	200000	100000	50000	10000
2	పారిశుద్ధ్య మరియు నీటి సరఫరా	10000	10000	10000	సాల్వెన్సీసర్టిఫికెట్ అవసరము లేదు
3.	వర్క్షాపరు	10000	10000	10000	డిటో
4.	విద్యుత్‌పరికరములు	10000	10000	10000	డిటో

రిజిస్ట్రేషన్ పొందుటకు వారి వారి సాల్వెన్సీ మొత్తమునకు సరియగు రిజిస్ట్రేషన్ ఫీజు ఈ క్రింద సూచించిన మేరకు మున్సిపల్ ఖజానాయందు చెల్లించవలయును. అట్లు చెల్లించిన రశీదు జతపరచవలయును.

క్లాస్ 1	రు. 100
క్లాస్ 2	రు. 50
క్లాస్ 3	రు. 25
క్లాస్ 4	రు. 10

దరఖాస్తు ఫారమునకు రు. 5-00 చొప్పున పురపాలక సంఘ ఖజానాయందు చెల్లించి పొందవలయును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలో ఆఫీసువుండి తెలుసుకొనవచ్చును.

మున్సిపల్ ఆఫీసు, నిడదవోలు, తేది: 21.9.84. } (సం) పా. నారాయణమూర్తి, కమీషనరు.

ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

పులివెందుల, సెప్టెంబరు 23:

కర్నూలు జనరల్ ఆస్పత్రి మొబైల్ ఆప్తాల్మిక్ యూనిట్‌వారు ఈ నెల 26 27 తేదీలలో ఉచిత నేత్ర చికిత్సాశిబిరాన్ని నిర్వహిస్తారు. స్థానిక రోటరీ, క్లబ్, లయన్స్ క్లబ్ వారు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :

ఎదురులేని మొనగాళ్ళు - సుదర్శన్ 70 రామచంద్రా, శ్రీకాంత్, శ్రీరంజన్, షామ్, శివమహాల్, షా థియేటర్
జస్టిస్ చక్రవర్తి - సుదర్శన్ 35 మీనా, శోభన, మంజు, కోణార్క్, శ్రీదేవి, రాధిక, సత్యం
ఇంటిగుట్టు - సుభాష్, చిత్రాణి.
భారతంలో శంఖారావం - సంధ్య-70 రాజేశ్వర్.
అభిమన్యుడు - సంధ్య-35, అంజలి.
ఉద్దండుడు - రాజ్యలక్ష్మి
ఇల్లాలు ప్రియురాలు - వెంకటేశ్
భాలెంజ్ - దేవి
మంగమ్మగారిమనవడు - కామా మనోహర్.
రామాయణంలో భాగవతం, - శాంతి రామ్
రోషగాడు - సంగం

హిందీ:

మజిలీలో - అశోక్
ఏజెంట్ వినోద్ - పాత
బ్లేక్ ఆగ్ - తిరుమల
గుడ్‌వజ్రాన్ - డ్రీంలాండ్
శ్రీడిక్ సాయి బాబా - యశోదర
తేరేమేరే బీచ్‌మే - వెంకటరమణ
హైసియత్ - విశ్రాంతి, సర్తాజ్
కాంయాబ్ - రామకృష్ణ-10, ధరం అవుర్ భానూన్ - పరమేశ్వరి
అట్కి ఆవాజ్ - రామకృష్ణ-35, అజంతా, గోకుల్
హీరో - సన్ను
ఇంతేహా - మహబూబ్
మాబీ - మహేశ్వరి
దిల్‌ఏక్ మందిర్ - రాయల్
కానూన్‌కాబాకిరేగా - సంతోష్
నవరంగ్, ప్రభాత్ 35 నటరాజ్70
దీవార్ - దిల్దాద్
మేరీ అదాలత్ - దత
బోపర్ - తమల్
అందర్.బాహర్ - సూర్య,రాజా. అమరావతి, లండా. విమల్, మిలన్, సూరజ్
విధాత - దీపక్

ఇంగ్లీషు:

సీక్రెట్ ఏజెంట్ ది టైగర్ - కోహోర్
ఎంపైర్ స్ట్రైక్స్‌బాక్ - ఆనంద్
అకొస్టిక్ - పద్మావతి
గోయింగ్ స్టార్ - స్టెర్లింగ్
కోమా - ఆనంద్
(6.30, 9.30)
పూలింగ్ ఎ రౌండ్ - శ్రీనివాస
పాక్కిన్ బాడికాక్ - లిబర్టీ
మాడ్ మాక్స్ 2 - టివోలి
బోల్‌టర్‌గీస్ట్ - ప్రభాత్ 70, సంగీత్
బర్ ఆఫ్‌బీటిల్స్ - శ్రీనివాస
డక్ యూసకరి - ప్రభాత్ 70
స్నేక్ ఇన్ ది మంకీపాడో - స్టెర్లింగ్
పాసర్స్ - సంగీత్
ఎక్ దుజె కె లియే - ఆనంద్
బాంబే 405 మైల్స్ - కోహోర్
అర్థసత్య - స్వప్న
ఎక్ దిన్ కా బాహుకా - దిల్‌షాద్
ఎక్‌జాన్ హైహామ్ - ప్రభాత్-70
బేతాబ్ - మహేశ్వరి,
డిస్కో డ్యాన్సర్ - పరమేశ్వరి,
ఫుర్ ఏక్ మందిర్ - రామకృష్ణ-35
కన్వారీ బహూ - జమీరూద్

ఇంగ్లీషు:

డక్ యూ సక్కర్ - ఆనంద్
ది గాడ్స్ మస్ట్ బి క్రేజీ - సంగీత్,

ఉదయం సినిమాలు

తెలుగు:

ఈనాడు - గోకుల్
నిండుమనిషి - మీరా డీలక్స్
మిస్టర్ విజయ్ - దేవి
ఉద్దండుడు - వెంకటరమణ
ఇల్లాలు ప్రియురాలు - అంజలి
మంగమ్మగారి మనవడు - సుజాత్.
ఆనందభైరవి - పద్మావతి
రాజా - ప్రభాత్
బొబ్బిలి బ్రహ్మన్న - సంధ్య 70
రాకాసినాగు - దీపక్, మంజు
యుమగోల - సుదర్శన్ 70
నేటి భారతం - వెంకటేశ
అడిదాని సవాల్ - సంధ్య 25,
సంతోషిమాత వ్రతమహాత్మ్యం - సంగం రాజేశ్వర్ (11గం)
ఎదురులేనిమొనగాడు - లత.
భలేజాణుడు - అజంతా 70

హిందీ:

లవర్స్ - లలిత

గుత్తి తాలూకాలో రోడ్ల దుస్థితి

గుత్తి, సెప్టెంబరు 23:

గుత్తి తాలూకాలో రోడ్ల దుస్థితిపట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాలూకాలోని అన్ని ప్రాంతాల రోడ్లు అధ్వాన్నస్థితిలో వున్నాయని గుంతలతల్లుగుత్తి, మిడి కూడు-పామూరాయి రోడ్ గుత్తి నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్ళు రోడ్ గుంటలుపడి వాహనములు నడిచే స్థితిలో లేవు. ముఖ్యంగా తాలూకాలోని గ్రామీణ ప్రాంతాల రోడ్లు కంకర తేలి ప్రయాణానికి ఇబ్బందిగా వరిణమించాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గుత్తి నుండి ఉడుకల్లు వరకు కొత్తగా నిర్మించిన 10 కి.మీ. రోడు గరుసు కొట్టుపోయి, కంకరరాళ్ళు తేలి ప్రయాణికి ప్రతిబంధకముగా వున్నదని పెంటనే ఆ రోడ్డుపై గరుసు వేయించే ఏర్పాట్లు చేయాలని పూటకల్లు, దేశాపల్లి, యుగన్న పల్లె గ్రామాల సర్పంచులు కోరుతున్నారు. రహదార్లు భవనాలశాఖ అధికారులు రోడ్ల దుస్థితిని పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

(కం)

Tirumala Tirupati Devasthanams Tirupati

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

(1984 సెప్టెంబరు 26 నుంచి అక్టోబరు 4 వరకు)

తిరుమల క్షేత్రం నిత్య కల్యాణ నిలయం. అందులోనూ తొమ్మిది రోజులపాటు జరిగేవి ముఖ్యమైనవి అత్యంత శోభాయమానమైనవి. సృష్టికర్త బ్రహ్మదేవుడే ఈ ఉత్సవాలు ప్రారంభించారని. కలియుగంలో మానవులను కాపాడవలసిందని శ్రీ స్వామిని ప్రార్థించారని వరాహ భవిష్యోత్తర పురాణాలు చాటుతున్నాయి.

వేద శాస్త్ర పురాణవిదులు వేలాదిగా ఈ సమయంలో విచ్చేసి శ్రీ స్వామిని సేవించుకుంటారు. వైదిక కార్యక్రమాలు, పురాణ సంగీత భజన గోష్ఠులతో కనుల పండువైన ఈ వేడుకలు సందర్శించడానికి దేవతలే దిగి వస్తారని ప్రతీతి.

ఈ కార్యక్రమాలకు ఆరంభ సూచకమైన అంకురార్పణ సెప్టెంబరు 25న జరుగుతుంది. తరువాత తొమ్మిది రోజులపాటు, వైదిక శాస్త్రీయ కార్యక్రమాలు తిరుమలలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తాయి. ప్రతి రోజూ ఉదయం, రాత్రి విశేషాభరణాలంకారాలతో, శ్రీ స్వామివారి అపారమైన శక్తిని, అనుగ్రహాన్ని నిరూపిస్తూ వాహనాల ఊరేగింపులు ఉంటాయి.

ఉత్సవాలలో అతి ముఖ్యమైనవి :-

సెప్టెంబరు 30 ..... ఆదివారము ..... గరుడసేవ
అక్టోబరు 3 ..... బుధవారము ..... రథోత్సవం
అక్టోబరు 4 ..... గురువారము ..... చక్రస్నానము

ఈ శుభసమయంలో తిరుమలేశుని దర్శనం, ఒక మరపు రానిమధురానుభూతి.

G. KUMARASWAMY REDDY, I.A.S.
Executive Officer

పిల్మ్ ధరపెరుగుదల: ఫొటోగ్రాఫర్స్ ఆందోళన

అనకాపల్లి, సెప్టెంబరు 23: స్టిల్ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల శ్రీ రామానాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఫోటో గ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి చర్చించడం జరిగింది. ఫిల్ము ధరలు అకస్మాత్తుగా పెంచడం, బ్లాక్ మార్కెట్లో కొన్న ఫిల్ము గ్యారంటీ లేకుండా పోవడం, రసాయనిక ద్రవ్యాలకూడా దొరకకపోవడం వల్ల ఆందోళన వ్యక్తం చేశారు.

శ్రీ వి.వి.జె. నాగేశ్వరరావు అధ్యక్షులుగా ఏనుబాబు కార్యదర్శిగా శ్రీ రామం, రమణ కోశాధికారిగా శ్రీ రామానాయుడు గౌరవ అధ్యక్షులుగా ఎన్నికలైనారు. శ్రీ వాసుదేవ్, శ్రీమాణిక్ శ్రీ పద్మారావు మున్నగువారు కార్యవర్గసభ్యులుగా ఎన్నికైనారు. (స)

బియ్యం కొటాతగ్గునా? సినిమారేట్లుపెరుగునా?

(ఆంధ్రపత్రిక విలేకరి)

ఏలూరు, సెప్టెంబరు 23: మళ్లీ రామారావు ముఖ్య మంత్రి అయినందుకు ఏలూరులో సంతోషం వ్యక్తం చేస్తుండగా కార్మిక స్త్రీలు, మధ్యతరగతి స్త్రీలు, కొన్ని అనుమానాలను వ్యక్తంచేశారు. కార్డుకు నెలకు 25 కేజీల ఇచ్చే కొకరియస్టులను రామారావు 5 కేజీలకు తగ్గించారా, భాస్కరరావు పుణ్యమా అని 25 కేజీలకు పెంచి గత నెలలో ఇవ్వటం జరిగింది. రామారావు ముఖ్యమంత్రి అయ్యారు గనుక తిరిగి 5 కేజీల బియ్యమే ఇస్తారని అందోళన చెందుతున్నారు.

అదేవిధంగా రామారావు ముఖ్యమంత్రి కాగానే సినిమా టిక్కెట్ల ధరలు మళ్లీ పెరుగుతాయని కూడా అనుమానిస్తున్నారు.

కాబట్టి మీద అరకేజీ పంచమానే ఇచ్చేవారు, భాస్కరరావు ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక కేజీ మానేస్తున్నారు. ఇప్పుడు మళ్లీ అరకేజీ మానే మార్గాలే ఇస్తారని అనుకుంటున్నారు.

ఇకపోతే ఉద్యోగస్తులు తిరిగి 55 సంవత్సరాలకే రిటైర్మెంటు పొందుతారు రామారావు నిర్ణయిస్తారని అనుకుంటున్నారు.

'ఎన్. ఎం. ఆర్. లందరికీ సమానవేతనాలుండాలి'

విజయనగరం, సెప్టెంబరు 23: విజయనగరం జిల్లా అంతటికీ ఎన్. ఎం. ఆర్. పోస్టులలో పనిచేసే వారికి సమానంగా వుండేలా కనిష్ఠ వేతనాలను నిర్ణయించాలిన అవసరాన్ని గూర్చి జిల్లాకలెక్టరు శ్రీ వి. శర్మారావు తెలియజేశారు. ఇటీవల ఎన్. ఎం. ఆర్. వర్కర్లు రోజువారీ వేతనాలకు నిర్ణయించే జిల్లాసంఘ సమావేశంలో కలెక్టరు పై విధంగా పేర్కొన్నారు.

విద్యుచ్ఛక్తి శాఖ, ఇంజినీర్లతోను, ఇరిగేషన్ శాఖవారితోను, రోడ్లు భవనాల కార్మిక శాఖతోను, గిడ్డంగుల శాఖతోనూ, ఇతర అధికారులతోనూ సమావేశంలో చర్చించిన అనంతరం 84 పైన్ 1 నుండి 85 జూన్ 30 వరకు ఎన్.ఎం.ఆర్. వర్కర్లకు రోజువారీ వేతనాలను నిర్ణయించారు.

మొదటి తరగతి ఎంట్రీ పీజులకు రోజువారీ వేతనం రు.20గా నిర్ణయించారు. మొదటి తరగతి కమ్మరికి రు.7 14లు, మొదటి తరగతి తాపీ పని వారికి రూ. 20లు, మొదటితరగతి వడ్రంగికి రూ. 20లుగా నిర్ణయించారు. రెండు తరగతి ఎంట్రీ పీజులకు రూ. 13లు, రెండు తరగతి తాపీపనివారికి రు.14లు, రెండు తరగతి వడ్రంగికి రు.14లుగా రోజువారీవేతనం నిర్ణయించారు, ట్రాక్టరు డ్రయివరులకు రూ.18లు జీప్ డ్రయివరులకు రూ. 16లుగా నిర్ణయించారు వర్జార్ హాడ్కు రు 11—50లు చిన్నవర్జార్కు రూ.9లు ఎద్దుబండి డ్రయివరులకు రు 11—50లు రెండెడ్ల బండి నడిపే వారికి రు. 28లు, ఒంటెడు బండి నడిపేవారికి రు. 24లు రోజువారీ వేతనంగా నిర్ణయించారు.

క్యూలర్‌తో మీర్దా చర్చలు

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 21: భారత విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ కామనివాస్ మిర్దా బుధవారంనాడు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ జావియర్ పెరెజ్‌డి క్యూలర్‌తో 40 నిమిషాల పేపు సమావేశం జరిపారు

అంతర్జాతీయ పరిస్థితి సమీక్షించడంతో పాటు దక్షిణఆసియా ప్రాంతంలో పరిణామాలపై కూడా వీరు చర్చలు జరిపారు

పాకిస్తాన్‌లో చర్చలు కొనసాగించడానికి భారత్ చిత్త శుద్ధితో కృషి చేస్తున్నారని శ్రీ మీర్దా సమితి ప్రధాన కార్యదర్శికి చెప్పి పట్టు తెలుపుతున్నారు

శ్రీలంకలో తమిళ మైనారిటీల శ్రేయస్సుకు దెబ్బతగిలిస్తున్న అక్కడి పరిణామాలను మరించి కూడా శ్రీ మీర్దా వివరించారు

భారత రాయబారి శ్రీ ఎస్ కృష్ణన్, విదేశాంగ శాఖలో అదనపు కార్యదర్శి డాక్టర్ శ్రీ ఎస్ జేకా ఈ చర్చలలో పాల్గొనారు.

39వ సమితి సర్వప్రతినిధి సభలో పాల్గొనే భారత్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ మీర్దా నిన్న సర్వ ప్రతినిధిసభ అధ్యక్షుడు శ్రీ పాలసోకాను కూడా కలుసుకున్నారు

నిరాయుధీకరణం అధ్యక్షురాలిగా ప్రపంచ వ్యవహారాలలో భారత నిర్వహిస్తున్న పాత్రను శ్రీ లుసాకా ప్రశంసించారు. నిరాయుధీకరణ సమితికి భారతచేస్తున్న కృషిని అభినందించారు.

ఐక్యరాజ్యసమితికి భారత్, ఇతర నిరాయుధీకరణ దేశాలు చక్కటి బడివున్నాయని శ్రీ మీర్దా వివరించారు

ఐక్యరాజ్యసమితి కృషికి భారత దేశ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇస్తున్న మద్దతును శ్రీ క్యూలర్ ప్రశంసించారు.

కళ్యాణపత్రిక

ప్రకటనదారులకు మంచి అవకాశం

రోజు రోజుకు సాధారణ వ్యవస్థ, వివాహ తీరు తెన్నులు మారుతున్నవి. మారుతున్న భావనలకు అనుగుణంగా వివాహ సంబంధాల గురించి తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, త్రిప్పట, వ్యయం అధికమవుతున్నవి. వధూవరుల సమాచారము పత్రిక ద్వారా అందజేయడం వల్ల కాంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. ఈ దృష్టితోనే ఆంధ్ర పత్రిక (దిన పత్రిక) లో వధూవరులను గూర్చిన ఒక ప్రకటనల వేదికను ప్రచురిస్తున్నాము... మామూలుగా తయ్యారీ ధర్లపై 50% రాయితీతో అంటే మామూలు సంగ్రహ ప్రకటనలకు లైనుకు రు 6/- ల ఛార్జికి బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున ఛార్జి వుంటుంది (లైనులో సుమారు 15-16 అక్షరములు ఇమడగలవు)

నాలుగు లైన్లకు తక్కువ లేకుండా ప్రకటన వుండాలి.

వివి ప్రకటన విషయము + చిరునామాను మనీ ఆర్డరు/డ్రాఫ్ట్ ద్వారా ఆంధ్రపత్రిక (బాక్స్ నంబరు కోరు కొరకు అదనంగా రు 5/- ల చెల్లించాలి.)



శ్రీ శ్రీ స్మారక నిధి సమర్పణ సభలో పేదలకు వస్త్రాలు బహూకరిస్తున్న శ్రీ కృష్ణంరాజు

కృష్ణంరాజుచే శ్రీశ్రీ స్మారక నిధికి రు. 50 వేలు విరాళం

విశాఖపట్నం, సెప్టెంబరు 23: అరుణ కోట్ల ఆంధ్రప్రజల ప్రాభవ వైభవాలను విశ్వజనీయం చేయడమే గాక, మహిళిపట్టిన ముసికివాదంలో నివసించే నిర్భాగ్య జీవుల అభ్యున్నతికి విప్లవ గీతికలను పల్లవిస్తూ జీవితాన్ని గడిపిన మహాకవి శ్రీ శ్రీ ని ప్రస్తుతించని ఆంధ్రుడు అరుదు. కాని ఆ విప్లవ కవి శాశ్వత చిహ్నాలు నిర్మాణానికి మాత్రం ప్రయత్నించినవారు అరుదు. విశాఖసముద్ర తీరంలోని తూరాడ కొండ నీడలో కవితా వీణను సాధన చేసి విశ్వ లోదశికిలో విప్లవ గీతాలను వినిపించిన మహాకవి శ్రీ శ్రీ సంస్మరణార్థం వాలుగు మాసాల క్రితం విశాఖలో జరిగిన శ్రీ శ్రీ గోల్డ్ మెడల్స్ ఎవార్డ్ మహాసభలో లోకాయుక్త శ్రీ ఆవుల సాంబశివరావు నుమక్షంలో సమన్వయకర్త శ్రీ బసవపున్నయ్య ప్రకటించిన విధంగా గత వారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన ఒక సభలో శ్రీ శ్రీ స్మారక నిధి సమర్పణ జరిగింది. ఈ నిధి సమర్పణలో పునీతుడైన వ్యక్తి విప్లవతార శ్రీ కృష్ణంరాజు.

గతంలో ఇక్కడ తమ పుట్టిన రోజు సందర్భంలో అల్లూరి సీతారామరాజు స్మారక నిధి సేకరణకు విశాఖకు తరలివచ్చిన సందర్భంలో శ్రీ శ్రీ పేరిట ఆంధ్ర విశ్వవిద్యాలయానికి తెలుగు సినీ కళాకారుల సంఘం తరపున యూభయులేం నిధి సమర్పిస్తానని ప్రకటించిన శ్రీ కృష్ణంరాజు జీవితం ధన్యం. శ్రీ కృష్ణంరాజు మాటను అమలు చేయడానికి శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారక సాంస్కృతిక సంఘం సేవ అపారం.

గత వారం ఇక్కడ ఆంధ్రా యూనివర్శిటీ అసెంబ్లీ హాలులో ఆల్ ఇండియా కృష్ణంరాజు ఫాన్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. వి. ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో హీరో కృష్ణంరాజు హల్లధ్వానాలమధ్య యూనివర్శిటీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె.రామకృష్ణారావుకు చందనపు పెట్టెలో యూభయులేం రూపాయల చెక్కును శ్రీ శ్రీ స్మారక నిధి నిర్వాహకులకు అందజేశారు.

ఈ సందర్భంలో శ్రీ కృష్ణంరాజు మాట్లాడుతూ, అల్లూరు విప్లవ భావాలకు అద్దంగా గీతికలను రచించడమే కాక తెలుగు కళా రంగానికి అపారసేవను చేసిన మహాకవి శ్రీశ్రీ ఋణాన్ని కొంతమేరకు తీర్చుకోడానికి తెలుగు సినీ కళాకారుల సంఘం తరపున ఈ నిధి సమర్పించానని, ఆయన అన్నారు. ప్రజా హిత కార్యాలకు కళాకారులు చేయూత నెల్లవేళల ఉంటుందని ఆయన హామీనిస్తూ తాదాభిప్రాయలతోపాటు ఈ సభను నిర్వాహకుడైన శ్రీ బసవపున్నయ్యను అభినందించారు.

నిధి సమర్పణకు తమ కృతజ్ఞతలు తెలియచ్చుతూ తమ విప్లవ కవితా జ్వాలల వ్యాప్తిలో ఆంధ్ర సాంస్కృతి వైభవాన్ని ప్రపంచ గగన వీధులలో వ్యాప్తి చెందించిన మహాకవి శ్రీ శ్రీ అని ఉపాధ్యక్షులు కీర్తించారు. జాబిల్లి బ్రహ్మాన్న పాత్రలో జీవించిన శ్రీ కృష్ణంరాజు మహానటుడని, కళా ప్రవర్తుల అని ఆయన అన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్. వి. ప్రసాద్ తమ అధ్యక్షోపన్యాసంలో అల్లూరి, శ్రీ శ్రీల వారి రంగాలలో ఎవరేవి మహాపురుషులని అట్టి చారిత్రాత్మక పురుషుల చిత్రాలు ఏర్పాటుకు మద్రాసునుంచి వచ్చిన శ్రీ కృష్ణంరాజు, తదితర కళాకారులను ఆయన అభినందించారు. కృష్ణంరాజు ప్రభృతులకు ఆయన మెమెంటోలను అందజేశారు. శ్రీ కృష్ణంరాజుకు విశ్వనాథ సంఘం తరపున సన్మానం చేస్తూ, పాటలను చేతలు చేసే నిజమైన మహాపురుషుడు శ్రీ కృష్ణంరాజు అని సంఘం ఉపాధ్యక్షులు శ్రీ టి. సుబ్బరామిరెడ్డి అభివర్ణించారు. తారాభిమానులతో విశిష్టమయిన సేవలను క్యాసెట్ల ద్వారా అందజేసిన ఆంధ్రా యూనివర్శిటీ వారిని ప్రొ. . ఆర్. కె రాజుకు మార్టల్ ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సీతారామరాజుకు కలెక్టర్ మెమెంటోలను అందజేశారు. సభలో స్టేట్ బ్యాంక్ లీడ్ పర్సనల్ మానేజర్ శ్రీ ఆర్. నాగరాజన్, సైన్సు కాలేజి ప్రిన్సిపాల్ ప్రొ. ఎ. శ్రీరాందాస్ ప్రభృతులు పాల్గొన్నారు. తుదకు వృద్ధులయిన స్త్రీపురుషులకు కృష్ణంరాజు స్వయాన వస్త్రాలను బహూకరించారు. తొలుత పిసి నటులు శ్రీ రంగనాథ్, శ్రీ శ్రీ కవితా మాలికలను వినిపించారు. శ్రీ వెలువోలు బసవపున్నయ్య సదస్యులకు స్వాగతం చెప్పారు.

శ్రీ ఎన్. రాధాకృష్ణకు ఐ. ఇ. ఎస్. ఎస్. కార్యవర్గ సభ్యత్వం

బెంగుళూరు, సెప్టెంబరు 23: ఇండియన్ అండ్ ఈస్టర్న్ మ్యూస్ సేవర్ సొసైటి (ఐ. ఇ. ఎస్. ఎస్) అధ్యక్షురాలుగా శ్రీమతి సరోజా గోయంకా విన్న ఇక్కడ జరిగిన ఈ సంఘం 45వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ ఎన్. సి. రావు కార్యదర్శిగాను, శ్రీ బసు దేవ్ రే డివ్యూటీ అధ్యక్షుడిగాను శ్రీ ఆర్. ఎస్.గుప్తా ఉపాధ్యక్షులుగాను ఎన్నికయ్యారు. శ్రీ శివలెంక రాధాకృష్ణ (ఆంధ్రపత్రిక) కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

పబ్లిక్ రంగం పనితీరుపై పరిశీలక సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: పబ్లిక్ రంగ సంస్థల పని తీరును గురించి పరిశీలించి, అడ్డంకులను గురించి, మెరుగుదలకు చర్యలను సూచించేందుకుగాను, ప్రధాని ప్రత్యేక కార్యదర్శి డా. అర్జున్ సేన్‌గుప్తా అధ్యక్షతన 8మంది సభ్యులతో ఒక ఉన్నతాధికార సంఘాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

దేశ ఆర్థిక వ్యవస్థ ప్రణాళికలు మున్నగునాని బ్రష్టిస్తున్న పబ్లిక్‌రంగ సంస్థలు పనిచేస్తున్న పద్ధతిని ఈ సంఘం సమీక్షిస్తుంది.

ఈ సంఘం ఈ సంవత్సరాంతానికి ఈ సంస్థల అభివృద్ధికి చర్యలు, భారత నిర్మాణం, ఉత్పత్తి పెరుగుదల, కార్మిక సంబంధాలు, నేతన వ్యవస్థ గట్టుబాటుగాని సంస్థల మూసివేత మున్నగు పెక్కు అంశాలపై తన నివేదికను సమర్పిస్తుంది.

ఈ సంస్థల యూజమాన్యం ప్రభుత్వానికి పార్లమెంటుకు జవాబుదారీకి సంబంధించిన విషయాలను కూడా ఈ సంఘం సమీక్షిస్తుంది.

అవసరమయితే ఈ సంఘం ఇతర సంబంధిత అంశాలనుకూడా పరిశీలించవచ్చు నని అధికార వర్గాలన్నాయి.

పబ్లిక్‌రంగ సంస్థల మధ్యకాలిక, దీర్ఘకాలిక విధాన నిర్ణయాలకు ఈ సంఘం ప్రత్యేక ప్రాతిపదికగా ఉపయోగిస్తుంది.

సంఘంలో ఉన్న ఇతర సభ్యులలో శ్రీయుతులు న్యాయశాఖ కార్యదర్శి ఆర్. గణపతి, భారీ పరిశ్రమల శాఖ కార్యదర్శి డి. పి. కపూర్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి డా. వినల్ జలాన్, పబ్లిక్‌రంగ బ్యూరో డైరెక్టరు జనరల్ ఎస్. డి. శ్రీవాస్తవ, పారిశ్రామిక ధరల బ్యూరో అధ్యక్షులు డా. కె. కె. అలాన్, ప్రణాళిక సంఘం సలహాదారు సీఎస్ జేసింగ్ ఉన్నారు.

పబ్లిక్‌రంగ బ్యూరో ఆర్థిక సలహాదారు శ్రీ బి. స్వామినాథన్ ఈ సంఘంలో సభ్య కార్యదర్శిగా ఉంటారు.

కళారాధన వారి సంగీతారాధన

హిందూపురం, సెప్టెంబరు 22: హిందూపురంలో శాస్త్రీయ సంగీతం నేర్చుకొంటున్న దాదాపు నలభై మంది మహిళలు శ్రీమతి దుక్కిణమ్మ కన్వీనర్‌గా కళారాధన అనే సంస్థను ఏర్పాటు చేసుకుని, తమకు శాస్త్రీయ సంగీత బోధన చేస్తున్న శ్రీమతి పి.ఆర్. సర్వదమ్మ గారిని 15వ తేదీ శ్రీ త్రిపురాంతక బసవస్వామి కళ్యాణ మండపంలో ఘనంగా సత్కరించారు ఈ సన్మాన సభకు విజయ కళారాధకి అధ్యక్షురాలు శ్రీ గాజుల లక్ష్మీనారాయణగారు అధ్యక్షత వహించగా స్థానిక యస్. కె. జి.సి. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సుబ్రహ్మణ్యం గారు ప్రధాన అతిథిగా విచ్చేశారు. కళారాధన సంస్థ తరపున శ్రీ పాణ్యం చంద్రమౌళి స్వాగతం పలికారు. కుమారి రాధ కుమారి లక్ష్మి ప్రార్థన గీతంతో సభ ప్రారంభమైనది. శాస్త్రీయ సంగీతం నేర్చుకోవడంలో అభిరుచి మాపడమేగాక, అందులకు మూలకారకులైన గురువుల్ని సన్మానించుకోవడంలో కళారాధనలో గల సభ్యుల సభ్యతా సంస్కారాలు ప్రస్తుత మౌతాయని శ్రీ లక్ష్మీనారాయణ తెలియ జేశారు.

శ్రీమతి దుక్కిణమ్మ శ్రీమతి సర్వదమ్మకు పూలమాల వేశారు—శ్రీమతి దీపమ్మ పట్టుచీర సమర్పించారు. బాబీ మహిళా మండలి తరపున శ్రీమతి పరమేశ్వమ్మ, విజయలక్ష్మి మహిళా మండలి తరపున శ్రీమతి గంగమ్మ సన్మాన పత్రాలు సమర్పించారు. తరువాత సన్మానం అందుకున్న శ్రీమతి సర్వదమ్మ సముచిత రీతిని సమాధానం చెప్పారు. పిమ్మట ఉస్మరాంధ్రు శ్రీమతి గీతమ్మ, కుమారి తులసి, కుమారి విమల, కుమారి లక్ష్మి, కుమారి రాధ, మొదలగువారు సంగీత సుధ కార్యక్రమం నిర్వహించగా కుమారి కృష్ణవేణి వందన సమర్పణతో సంగీత సుధ కార్యక్రమం ముగిసింది. (కం)

విజయకృష్ణ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్

హిందూపురం, సెప్టెంబరు 23: హిందూపురంలో నటుడు కృష్ణ అభిమానులైన యువ లు కలసి విజయ కృష్ణమైన అ సోసియేషన్ పేరుతో శ్రీ ఎ.వి.సుబ్బారావు నాయకత్వంలో ఒ సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నారు. (కం)

విదేశాలలో భారత్ 'టీ' మార్కెట్ అభివృద్ధికి కృషి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: విదేశాలలో భారత టీ బ్రాండ్లకు గిరాకీ పెంచడానికి తేయాకుబోర్డు ఒక కార్యక్రమాన్ని రూపొందించింది.

భారత టీ బ్రాండ్లకు మంచి మార్కెట్ లభించే జేయడానికై 85—86 బడ్జెట్ ఖర్చు 6 కోట్ల 54 లక్షల రూపాయలు వుండాలని బోర్డు ప్రతిపాదించింది. ప్రస్తుత సంవత్సరంలో ఈ ఖర్చు 3 కోట్ల 77లక్షల రూపాయలు మాత్రమే వుంది.

తేయాకు ఎగుమతి చేసే దేశాలలో భారత్ గట్టి పోటీని ఎదుర్కొంటున్నది. అయినప్పటికీ తేయాకు ఎగుమతిలో భారత దేశం అగ్రస్థానంలో వుంది. గతపదేళ్లలోనూ భారతదేశం ఎగుమతులు కొంతపడిపోయాయి. అయినా ప్రపంచ తేయాకు మార్కెట్‌లో తన స్థానాన్ని భారత్ కోల్పోలేదు.

అంతర్జాతీయ స్థాయిలో భారతదేశపు టీ బ్రాండ్లకు మంచి మార్కెట్ లభించ జేసే పథకం రూపొందించాలసిందిగా ఆపా ముంబాదాద్‌లోని భారత మేనేజిమెంటు సంస్థను తేయాకు బోర్డు కోరింది

టీ మార్కెట్‌ను పెంచడానికి కొన్ని ప్రాంతాలను గుర్తించి, అక్కడ భారీఎత్తున ప్రచారం జరిపే పద్ధతి బోర్డు ఆలోచిస్తోంది. తేయాకు ఎగుమతి చేసే సంస్థలు ఈ కార్యక్రమానికి తోడ్పడుతాయి.

విదేశీయులకు ఈ పథకాన్ని పర్యవేక్షించే బాధ్యత కూడా అహ్మదాబాద్ సంస్థకు అప్పగించారు.

దేశంలో టీ మియోగాన్ని లక్ష్యంలో వుంచుకొని, విదేశాలకు టీ ఎగుమతుల్యూహాన్ని రూపొందించవలసి వుంది

1984 లో తేయాకు ఎగుమతి ద్వారా 750 కోట్ల రూపాయల విదేశీమారకద్రవ్యం లభిస్తుందని తేయాకు బోర్డు వర్గాలద్వారా తెలిసింది. ఒకే పద్ధతి మీద ఇంతమొత్తాన్ని విదేశీ మారక ద్రవ్యం మరో ఇతరపద్ధతి మీద కూడా లభించడం కష్టం.

గుంటూరులో జరిగిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అంతర్ మండలాల (19 సం. లోపు) క్రికెట్ పోటీలలో గెలుపొందిన మధ్యమండలం జట్టు కెప్టెన్ అప్పారాజు కాంబారాంకు జిల్లా కలెక్టర్ (శ్రీ ఎ. చెంగప్ప) పి. నరసింహరాజు స్మారక ట్రోఫీని బహూకరిస్తున్న చిత్రం. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి (శ్రీ ఎన్. వెంకట్రావు, మధ్యమండలం కార్యదర్శి శ్రీ వి. రాజగోపాలాచారి ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు.

క్రికెట్:

మధ్యమండలం జట్టుకు నరసింహరాజు ట్రోఫి

గుంటూరు, సెప్టెంబరు 23: గుంటూరులో శుక్రవారంతో ముగిసిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అంతర్ మండలాల 19 సం వత్సరాల లోపు క్రికెట్ పోటీలలో పిలంటి విజేతలు మధ్య మండలం జట్టు 9 వికెట్ల తేడాతో ఉత్తర మండలం జట్టుపై చివరి లీగ్ పోటీలో గెలుపొంది బి. నరసింహరాజు స్మారక ట్రాఫీని తిరిగి కైవసం చేసుకున్నది.

ఉత్తర మండలం జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 60ఓవర్లపైన వోవర్లలో 8వికెట్ల నష్టానికి 144 పరుగులు చేయగా మధ్య మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 56 వోవర్లలో 212 పరుగులు చేసి ఆల్‌ఔట్ అయ్యారు.

ఉత్తర మండలం రెండవ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లో వైఫల్యం చెంది 40 పరిమిత వోవర్లలో 6 వికెట్ల నష్టానికి 85 పరుగులు చేశారు. మధ్య మండలం జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో విజయానికి కావలసిన 18 పరుగులు రెండు వికెట్ల నష్టానికే చేసి ట్రాఫీని గెలుపొందారు.

స్కోరు వివరాలు :—

ఉత్తర మండలం మొదటి ఇన్నింగ్స్— 8 వికెట్ల నష్టానికి 144 పరుగులు.

ఆర్. శ్రీధర్ 39 పరుగులు, నవీద్ యూసుఫ్ 26 పరుగులు, గాంధి 53పరుగులకు 3 వికెట్లు, మధ్యమండలం (మొదటి ఇనింగ్స్) 212 పరుగులకు ఆల్‌ఔట్.

రామ్‌సింగ్‌నాయక్ 61 పరుగులు, విజయకుమార్ 32 పరుగులు, విన్సెంట్ 30 పరుగులు.

మమ్మద్ 48 పరుగులకు 5 వికెట్లు, రావ్ 24 పరుగులకు 4 వికెట్లు.

ఉత్తరమండలం (రెండవ ఇన్నింగ్స్) 6 వికెట్ల నష్టానికి 85 పరుగులు,నాయుడు 24 పరుగులు నాట్‌ఔట్. నిజాముద్దీన్ 27 పరుగులకు 3 వికెట్లు. మధ్యమండలం (రెండవ ఇన్నింగ్స్) రెండు వికెట్ల నష్టానికి 18 పరుగులు. జె. ఎస్. ఆర్. మూర్తి 14 పరుగులు నాట్‌ఔట్.

తదనంతరం జరిగిన బహుమతి ప్రదాన సభకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మధ్య మండల కార్యదర్శి శ్రీ వి. రాజగోపాలాచారి అధ్యక్షత వహించారు.

గుంటూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ.ఎస్. నరసింహం స్వాగతం పలికారు.

ప్రముఖ వెటరన్ క్రీడాకారులు జిల్లాకలెక్టరు శ్రీ ఎ. చెంగప్ప బహుమతి ప్రదానం చేశారు.

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎన్. వెంకట్రావు ప్రసంగించారు.

శ్రీ పిఎ బాబురావు వందన సమర్పణ చేశారు. (కం)

భారతి

సెప్టెంబర్ 1984

రంగుల ముఖచిత్రం!

కథలు

అటు ఆకలీ ఇటు చీకటీ — శ్రీ సోమసుందర్

అసుర సంధ్య — శ్రీ లల్లాదేవి

కవిత్వం

భిక్షాపాత్ర — శ్రీ శనగన నరసింహస్వామి

చిత్తకార్తెలో చినుకులు — శ్రీ పులికంటి కృష్ణారెడ్డి

వ్యాసాలు

ఆధునిక కవితలో రాయప్రోలు — శ్రీ శివలెంక ప్రకాశరావు

తరిగొండ వెంగమాంబ — శ్రీ గోపీకృష్ణ

నాటకం

యశోదర — డా. మాస్తి వెంకటేశ అయ్యంగార్

(అనువాదం: శ్రీ శంకరంగంటి రంగాచార్యులు)

ఇవి కాకుండా కలగూరగంప, గ్రంథసమీక్ష మొదలయిన శీర్షికలు.....